సూర్య 18 వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

సోమవారం | 2 డిసెంబర్ 2024 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 41
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, మార్గశిర మాసం పాడ్యమి ఉ.11.59 వరకు జ్యేష్ఠ మ.3.52 వర్జ్యం రా.12.10 నుంచి 1.50 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.17 నుంచి 1.01 వరకు తిరిగి మ.2.28 నుంచి 3.12 వరకు

# జపాన్‌కు కార్మికులు కావలెను

- తగ్గుతున్న జనాభా కారణంగా కార్మికుల కొరత
- ప్రతి ఏటా 2.88 లక్షల మంది విదేశీ కార్మికులు అవసరం
- భారతీయులు వెళ్లేందుకు వీసా నిబంధనలు సులభతరం


6 లో

ప్రపంచంలోని ఐదు ఆర్థిక అగ్రరాజ్యాల్లో నాలుగో అగ్రరాజ్యమైన జర్మనీకి సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త వెలుగులోకి వచ్చింది. జర్మనీ నైపుణ్యం కలిగిన కార్మికుల కొరతను ఎదుర్కొంటోంది. దీని కారణంగా, ఇమ్మిగ్రేషన్ విషయంలో చాలా దూకుడు విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉంది.

# సీఎం పదవిపై వీడని ఉత్కంఠ



6 లో

- సీఎంగా ఎవరు ఉండాలనేది భాజపాదే నిర్ణయం
- ప్రభుత్వ ఏర్పాటుపై మహాయుతి కూటమి చర్చలు
- ఏకాభిప్రాయానికి రానున్న భాజపా, శివసేన, ఎన్సీపీ
- మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరైనా సహకరిస్తా
- ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ శిందే

# ప్రతి పథకంపై ప్రజాభిప్రాయం

- ప్రభుత్వంలో కీలకం కానున్న ఐవీఆర్ఎస్
- దీంతో విస్తృతంలో నిరంతర ఫీడ్ బ్యాక్
- మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వీలు
- ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలని ప్రజలకు చంద్రబాబు పిలుపు

ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, పౌరసేవలపై ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఇందులో భాగంగా మెరుగైన సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ జరపాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు ఐవీఆర్ఎస్ విధానాన్ని విస్తృ్రాఎతంగా ఉపయోగించాలని చెప్పారు. ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ అని స్పష్టం చేశారు.



2 లో

## కాంగ్రెస్‌తో పొత్తు లేదు


6 లో

- ఢిల్లీలో ఆప్ ఒంటరి పోరు
- ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పష్టీకరణ
- ఇది పెద్ద ఎదురుదెబ్బ గా భావిస్తున్న విశ్లేషకులు

# బంగ్లాదేశ్‌లో టెన్షన్ టెన్షన్!

- మరో ఇద్దరు సాధువులు అరెస్ట్
- జైలులో చిన్మయ్ కృష్ణదాస్‌ను కలిసేందుకు వెళ్లిన సాధువులు
- ఆహారం ఇచ్చేందుకు వారు వెళ్లారన్న ఇస్కాన్
- ఇస్కాన్ కార్యలయంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసారని వెల్లడి


6 లో

# కేసీఆర్ హయాంలో తెలంగాణ అప్పులకుప్ప

- ప్రతిపక్షాల మాటలను నమ్మొద్దు
- ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- కేసీఆర్‌పై సీఎం రేవంత్ ధ్వజం

కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పులమయంగా చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంపై రూ. 7లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. ప్రతినెలా రూ. 6500 కోటర్లు వడ్డీకే కట్టాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్ర ఆ ర్థిక పరిస్థితి ఎలాదిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదని చెప్పారు. ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొదని అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అధైర్యపడకుండా అమలు చేస్తామని అన్నారు. రైతులను రాజు చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.


2 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# యువత దేశాభివృద్ధిలో భాగం కావాలి

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా రాజేంద్రనగర్‌లోని కో ఆపరేటివ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(సీటీఐ)లో జరిగిన కశ్మీరీ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం శనివారం ముగిసింది.


3 లో

# ఏడాది గడువు ఇచ్చాం



3 లో

- 6 అబద్ధాలు, 66 మోసాలు
- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బీజేపీ చార్జిషీట్ విడుదల
- ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలు ప్రచారం చేసిన కాంగ్రెస్
- ఈ ఏడాదిలో ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదన్న కిషన్ రెడ్డి

## అంతా ఇంతే!




ఈ కార్యక్రమం తెలంగాణలోనూ ఉంటే బాగుండు సార్

## పుదుచ్చేరిలో భారీ వర్షం



- 47 సెంటీమీటర్ల వర్షం కురిసిందన్న అధికారులు
- ఇళ్లలోకి చేరిన నీళ్లు ఇబ్బందుల్లో జనాలు
- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో కరెంట్ కోతలు

వివరాలు-6లో


# బియ్యం స్మగ్లింగ్‌కు డెన్‌గా కాకినాడ పోర్ట్


2 లో

- బియ్యం దందాకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద నెట్ వర్క్ పని చేస్తోంది
- కాకినాడ సీ పోర్టులో 41.12 శాతం వాటా ఎలా దక్కించుకున్నారో తెలియాలి
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

## తీవ్ర వాయుగుండంగా మారనున్న తుపాను

- పలు ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్లకు అవకాశం
- తీరం దాటినా భూభాగంపైనే తుపాను కొనసాగుతుంది
- రానున్న 24 గంటల్లో కొన్ని చోట్ల భారీ వర్ష సూచన
- విశాఖ తుపాను కేంద్రం హెచ్చరికలు


2 లో

# ఏటూరునాగారంలో భారీ ఎన్‌కౌంటర్

- ఎన్ కౌంటర్‌పై ములుగు జిల్లా ఎస్పీ శబరీశ్ ప్రకటన
- ఏటూరునాగారం అటవీప్రాంతంలో కాల్పుల మోత
- ఈ ఉదయం పోలీసులు, మావోయిస్టుల మధ్య కాల్పులు
- ఏడుగురు నక్సల్స్ మృతి
- ఏజెన్సీలో ఉద్రిక్తత


2 లో




# మండిపోతున్న కూరగాయల ధరలు

అమరావతిః గత కొన్ని నెలలుగా కూరగాయలు ధరలు మండిపోతున్న విషయం తెలిసిందే. కిలో టమాటా ధర రూ.35-40గా కొనసాగుతోంది. మిగతా కూరగాయలు రూ.30-50గా ఉన్నాయి. ఇది చాలదన్నట్టు మరోవైపు కోడిగుడ్డు రేటూ రోజురోజుకూ పెరిగిపోతోంది. హోల్ సేల్ మార్కెట్‌లో ఒక్కో కోడిగుడ్డు ధర రూ.5.90గా ఉండగా.. రిటైల్ మార్కెట్‌లో దాదాపుగా రూ.7గా పలుకుతోంది. ప్రస్తుతం డజను గుడ్ల ధర రూ.80గా ఉంది. దాంతో కోడిగుడ్డు కొనాలన్నా సామాన్య ప్రజలు ఆలోచించాల్సి వస్తోంది. గత జనవరిలో ఒక్కో కోడిగుడ్డు ధర రూ.7లు పలికింది. అయితే ఏప్రిల్ నెలలో రూ.3 తగ్గి.. రూ.4 నుంచి రూ.4.50కి చేరింది. మే నెలలోకాస్త పెరిగి రూ.5 నుంచి రూ.5.50 పలికింది. జూన్, జులై నెలల్లో పెరుగుతూ.. ఆగస్టు వచ్చే సరికి రూ.6 నుంచి రూ.6.50కు చేరుకుంది. ఇటీవలి రోజుల్లో కాస్త తగ్గిన గుడ్డు ధర మళ్లీ పెరిగింది. ఇప్పుడు ఒక్కో కోడిగుడ్డు రూ.7లకు చేరి.. సామాన్యులకు చుక్కలు చూపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ డజన్ కోడిగుడ్లు రూ.80-84గా పలుకుతోంది.రానున్న రోజుల్లో కోడిగుడ్డు ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు అంటున్నాయి. సాధరణంగా చలికాలంలో గుడ్డు వినియోగం పెరుగుతుంది. అదే సమయంలో క్రిస్మస్, న్యూ ఇయర్ సందర్భంగా కేకుల తయారీకి పెద్దఎత్తున గుడ్లను వినియోగిస్తుంటారు.దాంతో రేట్లు మరింత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు కోళ్ల దాణా రేట్లు, రవాణా ఖర్చులు కూడా గుడ్ల ధరలపై ప్రభావం చూపిస్తాయి.

# ప్రతి పథకంపై ప్రజాభిప్రాయం

**● ప్రభుత్వంలో కీలకం కానున్న ఐవీఆర్ఎస్ ● దీంతో విస్తృతంలో నిరంతర ఫీడ్ బ్యాక్ ● మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వీలు ● ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలని ప్రజలకు చంద్రబాబు పిలుపు**



అమరావతి : ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, పౌరసేవలపై ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఇందులో భాగంగా మెరుగైన సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ జరపాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు ఐవీఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలని చెప్పారు. ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ అని స్పష్టం చేశారు. నాణ్యమైన సేవల కోసం ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలని ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ముందుకు వెళ్లాలని సర్కార్ నిర్ణయించింది. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వారి అభిప్రాయాల మేరకు నడుచుకోనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకనుగుణంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఐవీఆర్ఎస్ ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకోనున్నారు. లబ్ధిదారుల నుంచి అభిప్రాయాల సేకరణ : ఈ క్రమంలో లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ఫీడ్ బ్యాక్ను ప్రభుత్వం సేకరించనుంది. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా సర్కార్ మార్పులు చేర్పులు చేసుకొని పనిచేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాలకు సంబంధించి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకోనున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా? లేదా? దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలతో పాటు ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయాన్ని ఐవీఆర్ఎస్ ద్వారా సర్కార్ తెలుసుకోనుంది. ఉచిత ఇసుక విధానం అమలు, నూతన మద్యం పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలు, కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా ఐవీఆర్ఎస్ ద్వారా సమాచారం సేకరించనున్నారు. ఈ సమాచారంలో ప్రజలు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగుపరుస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యత పెంచి మంచి సేవలు ప్రజలకు అందేలా చేయాలని సర్కార్ భావిస్తోంది. ప్రజలు చెప్పిందే ఫైనల్ అనే విషయం ప్రాతిపదికన పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఫోన్కాల్స్కి ప్రజలు ఓపిగ్గా తమ అభిప్రాయాలు చెప్పాలని కోరారు. ఈ ఫోన్ కాల్స్కి ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిమిషాల సమయంతో సర్కార్ నుంచి ఉత్తమ సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. దీనికి ప్రజలు తమ వంతుగా సహకరించాలని చెప్పారు. మంచి పాలనకు, నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించే కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ఐవీఆర్ఎస్ విధానం ద్వారా వచ్చే ఖచ్చితమైన అభిప్రాయాలను తెలుసుకోవడంపై గతంలోనూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రయోగం చేసింది. అయితే ముఖ్యమంత్రి మెప్పు కోసం కొందరు అధికారులు ప్రజల వాస్తవ అభిప్రాయాలను తెలియనివ్వకుండా జాగ్రత్త పడ్డారు. అంతా బాగుంది అనే రీతిలో తప్పుడు సమాచారం ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. అలాంటివి పునరావృతం కాకుండా పటిష్ట వ్యవస్థ ద్వారా దీనిని జరిపితే మంచి ఫలితాలు వస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల ఖరారు విషయంలో చంద్రబాబు ఇదే విధానాన్ని పాటించారు. విజయవాడ వరదల సమయంలో ప్రజలకు ప్రభుత్వం నుంచి అందే సాయంపైనా కాల్స్ ద్వారా సమాచారం తీసుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో దీన్ని విరివిగా వాడేందుకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ఖచ్చితమైన సమాచారం ఇచ్చే అధికారులనే ఈ టీమ్ లో నియమిస్తే ఫలితాలు బాగుంటాయన్నది విశ్లేషకుల మాట.

# కేసీఆర్ హయాంలో తెలంగాణ అప్పులకుప్ప

**● ప్రతిపక్షాల మాటలను నమ్మొద్దు ● ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ● కేసీఆర్‌పై సీఎం రేవంత్ ధ్వజం**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పులమయంగా చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంపై రూ. 7లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. ప్రతినెలా రూ. 6500 కోటర్లు వడ్డీకే కట్టాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్ర ఆ ర్థిక పరిస్థితి ఎలాదిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదని చెప్పారు. ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొదని అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అధైర్యపడకుండా అమలు చేస్తామని అన్నారు. రైతులను రాజు చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.2023 వానాకాలంలో రైతె బంధును కేసీఆర్ ప్రభుత్వం ఎగ్గొటిందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే రూ. రూ. 7625 కోట్లు రైతుబంధు నిధులు ఇచ్చామని గుర్తుచేశారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాలను ఎప్పుడూ బయటపెట్టలేదు. అధికారంలోకి రాగానే అన్ని అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. నెలకు రూ.6,500కోట్లు వడ్డీ కడుతున్నామంటే.. పరిస్థితి ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలి. అయినా అధైర్యపడకుండా పాలన సాగిస్తున్నాం. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నది కాంగ్రెస్ ఒక్కటే. నెహ్రూ నుంచి వైఎస్సార్ దాకా రైతులే మా ఎజెండా. కేసీఆర్ బకాయి పెట్టిన రైతుబంధును మేం చెల్లించాం. అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించాం. ఆగస్టు 15నాటికి 22.22లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం. ఆగస్టు 15నాటికి రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమచేశాం. నిన్న 3.14లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ2,747కోట్లు వేశాం. ఇప్పటివరకు 25.35లక్షల మంది రైతుల ఖాతాల్లో.. రూ.21వేల కోట్లు జమ చేశాం. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ రైతులను మోసం చేసింది. రైతు భరోసాను కొనసాగిస్తాం. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు వేస్తాం. మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దు అని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు

# కాకినాడ పోర్టును బియ్యం స్మగ్లింగ్‌కు డెన్‌గా మార్చారు

**● బియ్యం దందాకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద నెట్ వర్క్ పని చేస్తోంది ● కాకినాడ సీ పోర్టులో 41.12 శాతం వాటా ఎలా దక్కించుకున్నారో తెలియాలి ● శ్రీ కె.వి.రావు కుటుంబాన్ని బెదిరించి వాటా రాయించుకున్నారు ● జి.ఎం.ఆర్. నుంచి కాకినాడ ఎస్.ఈ.జడ్ లాక్కున్నారు ● గత ప్రభుత్వ పాలనలో కాకినాడ పోర్టులోకి ఎవర్నీ అడుగుపెట్టనీయలేదు ● మానస సంస్థకు కాకినాడ పోర్టులో 7 ఎకరాలు ఎలా కేటాయించారు? ● గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో రూ.48,537 కోట్ల విలువ చేసే బియ్యం ఎగుమతులు ● బియ్యం స్మగ్లింగ్ కోసం దేశ భద్రతనూ రిస్క్‌లో పెట్టారు ● రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లపాటు బియ్యం మాఫియా రెచ్చిపోయిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ తెలిపారు.. విజయవాడ నోవాటెల్ హోటల్ లో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తమ స్వలాభం కోసం దేశ భద్రతను పణంగా పెట్టిందన్నారు. కాకినాడ పోర్టుకు చెడ్డపేరు తీసుకురావడంతోపాటు దానిని స్మగ్లింగ్ డెన్ గా మార్చేసిందన్నారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఒక పెద్ద నెట్ వర్క్ ఏర్పాటు చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టిందన్నారు. కాకినాడ సీపోర్టు యాజమాన్యాన్ని అరబిందో కోసం 41.12 శాతం వాటాను రాయించుకున్నారు. గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో ఒక్క కాకినాడ పోర్టు నుంచే రూ. 48,537 కోట్లు విలువ చేసే బియ్యం ఎగుమతి అయ్యిందంటే బియ్యం మాఫియా ఏ విధంగా చెలరేగిపోయిందో ప్రజలు అర్థం చేసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పేర్కొన్నారు. అరబిందోను భయపెట్టి పార్టనర్ షిప్ ఎలా కట్టపెట్టారో ప్రజలకు తెలపాలన్నారు. ఈ రేషన్ మాఫియాను అరికట్టే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు సముద్రం లోపలకి వెళ్లారంటే అది ప్రజల కోసమేననీ, పేదల బియ్యం కాపాడాలనే తపనతో మేము పని చేస్తున్నామని వివరించారు. దళారుల వ్యవస్థను కూడా పూర్తిగా అరికడతామని తెలిపారు. ఈ ప్రక్షాళనలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ సహకారం అందిస్తున్నారు. రాష్ట్రంలో రేషన్ అక్రమాలు అరి కట్టేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. బియ్యం మాఫియా వెనుక ఎంత పెద్ద శక్తులు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. మాఫియాను పూర్తిగా అరికడతామని తెలియ చేశారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత, నేను మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తొలి రోజు నుంచే దాడులు మొదలుపెట్టానన్నారు. మొదట నా సొంత నియోజకవర్గం తెనాలిలోని పౌరసరఫరాల శాఖ గోదాంలో తనిఖీలు చేశానన్నారు. అనంతరం విజయవాడలోని గొల్లపూడి గోదాములో తనిఖీలు నిర్వహించానన్నారు. రెండు చోట్ల చాలా అవకతకవలు గుర్తించామన్నారు. సమస్యను లోతుగా అధ్యయనం చేయాలని చాలా కసరత్తు చేశామన్నారు. ఈ ఏడాది జూన్ 28న కాకినాడలోని 13 గోదాముల్లో తనిఖీలు చేసి... 51,427 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశాం. అందులో పరీక్షల తరువాత 25,386 మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యంగా నిర్ధారణ అయ్యిందన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ నియమించి రేషన్ మాఫియాతో సంబంధం ఉన్నా 13 కంపెనీలపై క్రిమినల్ కేసులు నమోదు చేశామన్నారు. కేసులు నమోదైన 13 కంపెనీలు హైకోర్టును ఆశ్రయించి బియ్యం రిలీజ్ చేయాలని కోరాయి. కోర్టు ఆదేశాల మేరకు నాన్ పీడీఎస్ రైస్ ను ముందుగా రిలీజ్ చేశామన్నారు. అనంతరం రూ.84 కోట్ల బ్యాంకు గ్యారెంటీలతో పీడీఎస్ రైస్ ను రిలీజ్ చేశామన్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా పెద్ద నెట్వర్క్ ఏర్పాటు చేశారు**

రాష్ట్రంలో 29 వేల రేషన్ డిపోలు ఉన్నాయి. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు వినియోగదారులకు సరుకును సక్రమంగా అందించేవి. స్వలాభం కోసం రాష్ట్ర ఖజానా నుంచి రూ.1600 కోట్లు ఖర్చు చేసి రేషన్ డోర్ డెలివరీ పేరిట 9,360 వ్యాన్లు కొనుగోలు చేశారన్నారు. ఈ వ్యాన్ల ద్వారా ఒక పెద్ద నెట్ వర్క్ ఏర్పాటు చేసి రేషన్ బియ్యం స్మగ్లింగ్ మొదలుపెట్టారన్నారు. రాష్ట్రంలో 1.48 కోట్ల మందికి ప్రతి నెల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ అందిస్తున్నాయన్నారు. ఇందుకోసం రూ.12,800 కోట్లు ఖర్చు చేస్తోంది. కిలో బియ్యానికి ప్రభుత్వానికి రూ.43.40 ఖర్చు అవుతుంటే... వాటిని రూ.10 చొప్పున కార్డుదారుల నుంచి ఈ మాఫియా కొనుగోలు చేసి కాకినాడ పోర్టుకు తరలిస్తున్నారు. ఒక గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి ఇటు చిత్తూరు నుంచి అటు శ్రీకాకుళం నుంచి కాకినాడ పోర్టుకు రేషన్ బియ్యం తరలించి కోట్ల ప్రజాధనం కొల్లగొట్టిందన్నారు.


**ఒక్క కాకినాడ పోర్టు నుంచే 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం**

కాకినాడ పోర్టు మీదే కూటమి ప్రభుత్వం ఎందుకు దృష్టిపెట్టింది అని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. దానికి కారణం ఉంది. గత ఐదేళ్లలో కాకినాడ పోర్టులోకి ఎవరినీ అనుమతించలేదు. సామాన్యుల సంగతి పక్కనపెడితే జర్నలిస్టులనూ లోపలికి అనుమతించలేదన్నారు. అక్కడ ఏం జరుగుతుందో బాహ్య ప్రపంచానికి తెలియకుండా జాగ్రత్తపడ్డారు. పకడ్బందీగా వ్యూహం రచించి ఆఫ్రికా దేశాలకు బియ్యం ఎగుమతులు చేసి కోట్లు కూడబెట్టారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఏ పోర్టులో జరగని విధంగా కాకినాడ పోర్టులో బియ్యం ఎగుమతి జరిగిందన్నారు. మన రాష్ట్రంలో గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో గంగవరం పోర్టు నుంచి 2,20,289 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం పోర్టు నుంచి 23,51,218 మెట్రిక్ టన్నులు, విశాఖపట్నం పోర్టు నుంచి 38,02,000 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు జరిగితే... ఒక్క కాకినాడ పోర్టు నుంచే 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు జరిగాయన్నారు. ఒక్క కాకినాడ పోర్టు నుంచి ఎగుమతి జరిగిన బియ్యం విలువే రూ. 48,537 కోట్లు అంటే బియ్యం మాఫియా ఏ విధంగా రెచ్చిపోయిందో అర్థం చేసుకొవచ్చున్నారు.

**అరబిందో కంపెనీకి అసలు బాస్ ఎవరూ..?**

గత పాలకులు బియ్యం దందా కోసం దేశ భద్రతను సైతం పణంగా పెట్టారన్నారు. కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ కంపెనీ నుంచి అరబిందో రియాల్టికి 41.12 శాతం వాటా ట్రాన్స్ ఫర్ అయ్యింది. అది ఎలా జరిగిందో ప్రజలకు తెలియాలి..? కార్పొరేట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా శ్రీ కె.వి.రావు, కుటుంబం నుంచి 41.12 శాతం వాటా రాయించుకున్నారన్నారు. జీఎంఆర్ నుంచి ఎస్ఈజెడ్ లాక్కున్నారు. అరబిందో రియాల్టి కంపెనీకి అసలైన బాస్ ఎవరో ప్రజలకు తెలియాలన్నారు. గతంలో కూడా బియ్యం ఎగుమతులు ఈ పోర్టు నుంచి జరిగాయన్నారు.

# తీవ్ర వాయుగుండంగా మారనున్న తుపాను



**● పలు ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్లకు అవకాశం ● తీరం దాటినా భూభాగంపైనే తుపాను కొనసాగుతుంది ● రానున్న 24 గంటల్లో కొన్ని చోట్ల భారీ వర్ష సూచన ● విశాఖ తుపాను కేంద్రం హెచ్చరికలు**

విశాఖపట్నం: పుదుచ్చేరి సమీపంలో ఫెయింజల్ తుపాను తీరం దాటింది. తీరం దాటినా కూడా ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి వద్ద భూభాగం మీదే కొనసాగుతోంది. ఇది పశ్చిమ దిశగా నెమ్మదిగా కదులుతూ రానున్న 6 గంటలలో బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారుతుందని అధికారులు వెల్లడించారు. దీని ప్రభావం వల్ల ఆదివారం, సోమవారం దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలో వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. రానున్న 24 గంటల్లో ఉత్తర కోస్తా జిల్లాలతో పాటు కాకినాడ, కోనసీమ జిల్లాలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల్లో కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా తీరం వెంబడి 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. పోర్టులకు ఇచ్చిన ప్రమాద హెచ్చరికలను అధికారులు ఉపసంహరించుకున్నారు. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలో ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అత్యధికంగా సూళ్లూరు పేటలో 17 సెంటీమీటర్లు, అమలాపురంలో 6 సెంటీమీటర్లు వర్షపాతం నమోదైంది.

తుపాను తాకిడికి నిండా మునిగిన పుదుచ్చేరి: ఫెయింజల్ తుపాను తమిళనాడు రాష్ట్రంలోని పుదుచ్చేరి కరేకల్ మధ్య శనివారం రాత్ర తీరం దాటడంతో, పుదుచ్చేరిలో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. భారీ వర్షాలకు లోతట్టి ప్రాంతాలతో పాటు ప్రధాన పట్టణంలోనూ వరద నీరు ప్రవహిస్తోంది. తుపాను ప్రభావంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఎన్డీఆర్ఎఫ్ ( ్రా ) బృఎందాలు రంగంలోకి దిగాయి.

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వరద: తుపాను ప్రభావంతో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అర్ధరాత్రి నుంచి భారీ వర్షాలు కురిశాయి. కేవీబీ పురం మండలంలోని కాళింగ్ రిజర్వాయర్, రేణిగుంట మండలంలోని మల్లెమడుగు రిజర్వాయర్కు భారీగా వరద నీరు చేరడంతో గేట్లు ఎత్తి నీరు బయట ప్రాంతాలకు వదిలారు. స్వర్ణముఖి నదికి భారీగా వరద నీరు చేరడంతో పలు ప్రాంతాల్లోని కాజ్ వేలపై నీరు ప్రవహించడంతో రాకపోకలను అధికారులు నియంత్రించారు. ముందస్తు జాగ్రత్తగా ప్రమాదాలను తెలియజేస్తూ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. అల్లకల్లోలంగా సముద్రతీరం: ఫెయింజల్ తుపాన్ ప్రభావంతో ప్రకాశం జిల్లా కొత్తపట్నం సముద్రం అల్లకల్లోలంగా మారింది. సముద్రం 20 మీటర్ల పైగా ముందుకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. తుపాన్ నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. కార్తిక మాసం కావడంతో మొక్కులు తీర్చుకునే భక్తులు సముద్ర స్నానాలకు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. ఒడ్డునే స్నానాలు చేసేందుకు ఏర్పాట్లు చేశామని మెరైన్ పోలీసులు తెలిపారు.

## ఏపీ వక్ఫ్ బోర్డు నియామక జీవో వెనక్కి



అమరావతి: మాజీ సీఎం జగన్ హయాంలో ఏపీ వక్ఫ్ బోర్డు సభ్యులను నియమించింది. ఈ మేరకు జీవో 47ను తీసుకొచ్చింది. అయితే బోర్డు సభ్యుల నియామకంలో అవకతవకలు జరిగినట్లు ప్రస్తుత కూటమి ప్రభుత్వం గుర్తించింది. వక్ఫ్ బోర్డులో మాజీ ఎంపీలకు అవకాశం కల్పించకపోవడం, పాదర్శకత లేకుండా జూ లాయర్లను నియమించడంతోపాటు సభ్యుల అర్హతపై ప్రశ్నలు తలెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ జారీ చేసిన 47 జీవోను వెనక్కి తీసుకుంది. ఈ మేరకు ఫ్యాక్ట్ చెక్ ద్వారా వివరణ ఇచ్చింది. మార్చి 2023 నుంచి వక్ఫ్ బోర్డు సభ్యులు పని చేయకపోవడంతో పరిపాలన స్తబ్ధతకు గురైందని, అందువల్ల తప్పనిసరిగా జీవో 47 ఉపసంహరణ చేయాల్సి వచ్చిందని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం వక్ఫ్ బోర్డులో వివాదాలు తలెత్తాయని, ఈ కారణంతో చైర్మన్ నియామకం సమస్యగా మారిందని వెల్లడించింది. లోపాలను సరిదిద్ది త్వరలోనే కొత్త వక్ఫ్ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం పేర్కొంది.

## కేసులకు భయపడి పారిపోయిన వర్మ




అమరావతిః డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మ కేసులకు భయపడి పారిపోయాడు అని టీడీపీ నేత బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లను కించపరిచేలా సినిమాలు తీశాడని.. ఇప్పుడు కేసులకు భయపడి అడ్రెస్ లేకుండా దాక్కున్నాడన్నారు. ఇప్పుడు దాక్కున్న కొడాలి నాని, వల్లభనేని వంశీ, వై.ఎస్.అవినాష్ రెడ్డిల గురించి సినిమా తీయరా? అని ఆర్జీవీని బుద్దా వెంకన్న ప్రశ్నించారు. తల్లి, కూతుళ్లను వదిలేసిన వర్మను వెనుకేసుకొచ్చి మాట్లాడతావా అంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. వైసీపీ పూర్తిగా ఖాళీ అయిపోవడం ఖాయమని, కూటమి పార్టీల వైపు కీలక నేతలు చూస్తున్నారని బుద్దా వెంకన్న పేర్కొన్నారు.విజయవాడ టీడీపీ నేత బుద్దా వెంకన్న మాట్లాడుతూ రామ్‌గోపాల్ వర్మ భయపడి పారిపోయాడు. గత ప్రభుత్వం సహకారంతో వర్మ ఇష్టం వచ్చినట్లు వాగాడు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేశ్‌లను కించపరిచేలా సినిమాలు తీశాడు. తన ట్విట్టర్లో మార్ఫింగ్ ఫోటోలు పెట్టి పైశాచిక ఆనందం పొందాడు. ఇప్పుడు కేసులకు భయపడి అడ్రెస్ లేకుండా దాక్కున్నాడు. నువ్వు దమ్ముగా ఉంటే.. నిలబడు, నేను చేసింది కరెక్టు అని చెప్పు. నీకు నిజంగా సిగ్గుంటే.. ఆనాడు రెచ్చిపోయి, ఇప్పుడు దాక్కున్న నాని, వంశీ, అవినాష్ రెడ్డిల గురించి సినిమా తీయి. వర్మ సినిమాలకు సెన్సార్ సర్టిఫికేట్ ఇచ్చింది, ఇప్పుడు కేసులు పెట్టడం ఏమిటని వైఎస్ జగన్ అంటున్నాడు. సీఎంగా చేసిన నువ్వు.. తల్లి, కూతుళ్లను వదిలేసిన వర్మను వెనుకేసుకొచ్చి మాట్లాడతావా?. నువ్వు కూడా నీ తల్లి, చెల్లిని బయటకు పంపేశావు. వివేకం సినిమా గురించి ఎందుకు గగ్గోలు పెడుతున్నారు. మరి ఆ సినిమా నిర్మాత, దర్శకుడిని ఎందుకు సన్మానించలేదు. వ్యూహం సినిమా తీసిన నిర్మాతను టీటీడీ బోర్డు సభ్యుడిని చేస్తావా?. చంద్రబాబును కించపరిచేందుకే ఇటువంటి చెత్త సినిమాలను వర్మతో జగనే తీయించాడు. అందుకే ఇప్పుడు వర్మను కాపాడాలని జగన్ మాట్లాడు తున్నాడు అని జగన్ ఆదేశాలతోనే వారి సోషల్ మీడియాలో నీచమైన పోస్టులు పెట్టారు. చంద్రబాబుతో పాటు ఆయన కుటుంబ సభ్యులను కూడా వదలకుండా పోస్టులు పెట్టారు. వర్మ పెట్టిన పోస్టులు కూడా తాడేపల్లి ప్యాలెస్ నుంచే వచ్చాయి. ఇది నిజమని మేము అంటున్నాం.. నీకు దమ్ముంటే నేనే సొంతంగా పోస్టులు పెట్టానని చెప్పు వర్మ, నీకు సవాల్ విసురుతున్నా. జగన్ వంత పాడుతున్నాడు. ఇప్పుడు కేసులు పెట్టగానే.. తలో దిక్కు పారిపోయి దాక్కుంటున్నారు. మేము చంద్రబాబు కోసం ప్రాణాలు ఇచ్చేందుకు సిద్దంగా ఉంటాం. మీకు దమ్ముంటే ఇప్పుడు రండి. అధికారంలో ఉన్నప్పుడు వాగిన వారు.. ఇప్పుడు ఎక్కడ?. ఇదే కంటెంట్ తో సినిమా తీసే ధైర్యం వర్మకు ఉందా?. ఒకప్పుడు గ్రేట్ డైరెక్టర్‌గా ఉన్న వర్మ.. జగన్ పంచన చేరగానే చీఫ్ డైరెక్టర్‌గా మారాడు. ఎవరైనా చంద్రబాబు జోలికి అన్యాయంగా వస్తే.. వారు నాశనం అవడం ఖాయం అని బుద్దా వెంకన్న ఫైర్ అయ్యారు.

## దిద్దలేని పెద్ద తప్పు చేశావు తమ్ముడు



అమరావతిః టీడీపీ కార్యకర్త శ్రీను ఆత్మహత్యపై మంత్రి నారా లోకేశ్ భావోద్వేగ పోస్టు చేశారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేయాలని మెసేజ్ చేసే శ్రీను.. తనకు ఆపద వస్తే ఈ అన్నకి ఒక్క మెసేజ్ చేయాలనిపించలేదా? అని ఆవేదన వ్యక్తం చేశారు. దిద్దలేని చాలా పెద్ద తప్పు చేశావు తమ్ముడు, ఐ మిస్ యూ అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నువ్వు లేవు కానీ నీ కుటుంబానికి నేనున్నానని, మీ అన్నగా కుటుంబానికి అండగా ఉంటూ నీ బాధ్యతల్ని నెరవేరుస్తానని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. బతికే ఉందాం.. మరో నలుగురిని బతికిద్దాం అంటూ మంత్రి పిలుపునిచ్చారు. అన్నా.. అన్నా.. అని పిలిచేవాడివి. ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేయాలని మెసేజ్ చేసేవాడివి. నా పుట్టినరోజు, పెళ్లి రోజులను ఓ పండగలా జరిపేవాడివి. నీకు ఆపద వస్తే.. ఈ అన్నకి ఒక్క మెసేజ్ చేయాలనిపించలేదా?. దిద్దలేని చాలా పెద్ద తప్పు చేశావు తమ్ముడు, ఐ మిస్ యూ. ఆత్మాభిమానం ఉండొచ్చు. ఆత్మహత్య చేసుకునేంతగా కాదు. నువ్వు బలవన్మరణానికి పాల్పడిన విచారకర సంఘటన సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న వెంటనే.. నిన్ను బతికించుకునేందుకు చేయని ప్రయత్నం లేదు. సారీ శీను.. నీకున్న కష్టమేంటో నాకు ఎప్పుడూ చెప్పలేదు. నీకు కలిగిన నష్టమేంటో ఏ రోజూ నాకు తెలియనివ్వలేదు. నువ్వు లేవు కానీ నీ కుటుంబానికి నేనున్నాను. మీ అన్నగా ఆ కుటుంబానికి అండగా ఉంటూ నీ బాధ్యతల్ని నేను నెరవేరుస్తాను అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నా అభిమానులు, సోషల్ మీడియా యాక్టివిస్టులకు నా విన్నపం. అప్పులో, అనారోగ్యమో, ఆత్మాభిమానమో, కుటుంబ సమస్యలో ఏమైనా కానివ్వండి.. కుటుంబం, స్నేహితులు, బంధువులు, పార్టీలో హితులు.. ఎవరితోనైనా మీ సమస్యను షేర్ చేసుకోండి. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుంది. బతికి ఉందాం.. మరికొందరిని బతికించుకుందాం. దయచేసి ఇటువంటి తప్పుడు నిర్ణయాలు ఎవ్వరూ తీసుకోవద్దు అని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

## ఏటూరునాగారంలో భారీ ఎన్‌కౌంటర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగి ంది. భద్రతా దళాలు, మావో యిస్టులకు మధ్య కాల్పులు చోటుచేసుకు న్నా యి. ఈ ఘటనలో ఏడుగురు మావో యిస్టులు మృతి చెందారు. తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఎన్‌కౌంటర్‌పై పోలీసులు అధికారికంగా ధ్రువీకరించలేదు. మృతుల్లో మావోయిస్టు కీలక నేతలున్నట్లు తెలుస్తోంది. ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి భద్రు అలియాస్ పాపన్నతో పాటు అతడి దళ సభ్యులు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల్లో కురుసం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35), ఎగోలపు మల్లయ్య అలియాస్ మధు(43), ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్(22), ముస్సకి జమున (23), జైసింగ్ (25), కిశోర్ (22), కామేశ్( 23) ఉన్నట్లు సమాచారం. మావోయిస్టుల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఏటూరునాగారం ఏజెన్సీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు నక్సల్స్ మృతి చెందగా.. మరో 8 మంది తప్పించుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. వీరి కోసం ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతంతో పాటు తాడ్వాయి, గోవిందరావుపేట, ఏటూరునాగారం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో గాలింపు చర్యలు ఉద్ధృతం చేశారు. ప్రధాన రహదారుల మీదుగా వచ్చి పోయే వాహనాలను నిలిపి సోదాలు నిర్వహిస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మావోయిస్టుల నుంచి ప్రతికార చర్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున అన్ని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ఏజెన్సీలో ఏం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
2 డిసెంబర్ 2024


# ఏడాది గడువు ఇచ్చాం..

● అయినా ఇలా చేస్తే ఎలా.. సీఎం రేవంత్‌పై కిషన్‌రెడ్డి ధ్వజం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. విజయోత్సవాల కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసు కోవడమేంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ ఇవాళ(ఆదివారం) చార్జ్‌షీట్ విడుదల చేసింది. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ 6 అబద్ధాలు.. 66 మోసాల పేరుతో చార్జ్‌షీట్‌లో వివరించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మాట తప్పారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఏడాది కాలంలో నెరవేర్చలేదని ఆక్షేపించారు. కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదన్నారు. కాంగ్రెస్ విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని చెప్పారు. విజయోత్సవాల కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అలవికానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని ఆక్షేపించారు. హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్‌కు ఏడాది గడువు ఇచ్చామని అన్నారు. ఏడాది గడిచినా రుణమాఫీ అందరికీ పూర్తి కాలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అహంకారిపూరిత వైఖరినే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాలో అవుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ రాలేదని చెప్పారు.




# ప్రతి ఎకరానికి సాగు నీరు

● పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం ● రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ● కరీంనగర్ జిల్లాలో సజావుగా ధాన్యం సేకరణ: మంత్రి పొన్నం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ హెలిపాడ్ వద్దకు చేరుకున్న మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్ప గుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ధాన్యం కొనుగోలు పై అధికారుల తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందని అన్నారు. డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులు/ ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని, వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100% ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలని అన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్‌లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని అన్నారు. సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. తక్కువ ఖర్చుతో రైతులకు సాగు నీరు అందించే పనులు ప్రాధాన్యతతో చేపట్టాలని మంత్రి ఉత్తమ్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. సమృద్ధిగా నీరు అందుబాటులో ఉంటూ, కాస్ట్ బెనిఫిట్ నిష్పత్తి సానుకూలంగా ఉన్న పనులను సంబంధిత ఎమ్మెల్యే లతో కలిసి సమన్వయం చేసుకుంటూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు సంబంధించి అటవీ భూముల సేకరణ ప్రక్రియ నీటి పారుదల శాఖ భూ సేకరణ, ఆర్ ఆర్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన అధికారితో సమన్వయం చేస్తూ పూర్తి చేయాలని అన్నారు. రోళ్ళ వాగు పై క్షేత్రస్థాయి నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు.

మన రాష్ట్రంలో ప్రస్తుత ప్రాజెక్టులలో సాగు నీరు ఎంత ఉంది, యాసంగి పంటకు ఎంత విడుదల చేస్తాం అనే అంశంపై సమగ్ర ప్రణాళిక తయారు చేసి రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించి భూ సేకరణ కోసం అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తామని, గౌరవెల్లి కాల్వ పనులు త్వరగా చేపట్టేలా స్థానిక రైతులతో మాట్లాడి కోర్టు కేసు విత్ డ్రా చేయించాలని మంత్రి ప్రజాప్రతినిధులను కోరారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లు 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు కాల్వల ఆపరేషన్, నిర్వహణ కు నిధులు కేటాయించలేదని, ప్రస్తుతం కాల్వల మరమ్మత్తు పనులు అవసరమైన చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని మంత్రి సూచించారు. పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న చెరువుల మరమ్మత్తు పనులు ప్రతిపాదనలు తయారు చేయాలని, వచ్చే వానకాలం నాటికి ఆ చెరువులను బాగు చేయాలని మంత్రి ఉత్తమ ఆదేశించారు. లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని అన్నారు. వరదల సమయంలో మరమ్మత్తుకు గురైన చెరువులను బాగు చేయాలని, జిల్లాలో ఉన్న చిన్న లిఫ్టుల నిర్వహణ నిధులు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. పోతారం ఎత్తిపోతలకు పథకం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలని అన్నారు.





లిలిమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,లి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్, ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. మెస్ చార్జీల బిల్లులను గ్రీన్ చానెళ్ల ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. గౌరవెల్లి గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి బండ్ నిర్మాణం చివరి దశలో ఉందని, కాలువల పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలని, భూ సేకరణ పై ఎటువంటి కోర్టు నిబంధనల లేనందున ముందుగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులు, మలక్ పేట రిజర్వాయర్ కాలువ, అప్పర్ మానేరు పనులు ప్రాధాన్యత అందించాలని కోరారు. అనంతరం మంత్రుల బృందం సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పాల్గొనే యువ శక్తి సభా స్థలిని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి ముఖ్య మంత్రి సభ నిర్వహణ, సాగునీటి ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు, సన్న రకం వడ్లకు బోనస్ వంటి అంశాల పై తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసాను కొనసాగిస్తాం

● సంక్రాంతి తర్వాత రైతు భరోసా ● రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు ● రైతులకు 500 బోనస్ కొనసాగుతుంది ● ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యమే వండాలని ఆదేశించాం ● బిఆర్ఎస్, బిజెపి మారీచు మాటలు నమ్మొద్దు : సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రతిపక్షాల మాటలను నమ్మొదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం బకాయి పెట్టిన రైతుబంధును తమ ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రైతులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభవార్త తెలిపారు. రైతు భరోసాను కొనసాగిస్తామని అన్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తామని తెలిపారు. ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని చెప్పారు. అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దని చెప్పారు. వరికి రూ.500 బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పులమయంగా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఈ ఏడాది కాలంలోనే 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు అని చెప్పారు. అసెంబ్లీలో విధి విధానాల పై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు. సన్నాలకు రూ. 500బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ రూపంలో వచ్చే మారీచులను రైతులు నమ్మొద్దని అన్నారు. బీపీటీ, హెచ్ఎంటీ, తెలంగాణ సోనా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తుందన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గుజరాత్ గులామని విమర్శించారు. ఆయనకు తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలపై చర్చిద్దాం రావాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

# యువత దేశాభివృద్ధిలో భాగం కావాలి

● గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా రాజేంద్రనగర్‌లోని కో ఆపరేటివ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(సీటీఐ)లో జరిగిన 'కశ్మీరీ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం' శనివారం ముగిసింది. ఈ సమావేశంలో గవర్నర్ పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ దేశాల్లో భారత్‌ను గొప్పగా నిలబెట్టడానికి యువనైపుణ్యం అవసరమన్నారు. ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రం గా కశ్మీర్‌ను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. కశ్మీర్ యువతలో అనేక శక్తి సామర్థ్యాలు దాగి ఉన్నాయని, వాటిని దేశం కోసం ఉపయోగించాలని సూచించారు. ఆ దిశగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్న నెహ్రూ యువ కేంద్రాన్ని గవర్నర్ అభినందించారు. దేశంలో 15 రాష్ట్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్రం రాష్ట్ర కో ఆర్డినేటర్ విజయరావు తెలిపారు.

# బీసీసీఐ వార్షిక వ్యవస్థాపక అవార్డులు - 2024

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ లకోసం ఇండస్ట్రీయల్ పార్కు, ఇంకుబేషన్ సెంటర్ ఏర్పాటు –మంత్రి శ్రీధర్ బాబు ప్రదానోత్సవం హాజరయిన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఐఏఎస్ పరికిపండ్ల నరహరి. టీ హబ్ హైదరాబాద్ వేదికగా బీసీసీఐ ఆధ్వర్యంలో బిక్కి సెక్రటరీ డాక్టర్దా దాసరి కిరణ్ అధ్యక్షతన 2024 సంవత్సరంలో అద్భుతమైన అత్యుత్తమ విజయాలను సాధించిన బిసి కమ్యూనిటీలకు చెందిన పారిశ్రామికవేత్తలు వ్యాపారవేత్తలు 35 మందికి బీసీసీఐ వార్షిక వ్యవస్థాపకత అవార్డులు - 2024" అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... చాలా గొప్పగా బీసీసీఐని ముందుకు తీసుకువెళుతున్నందుకు టీం సభ్యులను అభినందిస్తూ బీసీ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని , బీసీ పారిశ్రామికవేత్తలు ఇంకా ఎదగాలని ఎలాంటి చేయూతనయిన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలపడం జరిగింది.వాటికి సంబంధించిన ప్రణాళిక రూపకల్పన లో బికి క్రియాశీలకంగా ప్రభుత్వంతో కల్సి పని చేయాలని సూచించారు. మరో ముఖ్య అతిథి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ఒక బీసీ బిడ్డగా బీసీల అభ్యున్నతికి నా గొంతుక వినిపిస్తాను తప్పకుండా బీసీలు ఎదగాలి నా శాయశక్తులా బీసీసీఐ కి తోడ్పాటు ఉంటుందని తెలిపారు. మరో అతిథి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తాను, బీసీసీఐ ఆలోచన గొప్పది ఆశయం గొప్పది అంటూ కొనియాడారు. మండలి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనా చారి మాట్లాడుతూ... బీసీలు అంటే తక్కువగా అంచనా వేసే వాళ్ళకి చెంపపెట్టుగా పారిశ్రామికవేత్తలు బీసీల నుండి ఎదగాలి అని మండలిలో బీసీసీఐ ఆశయాల సాధనకు గొంతు విప్పుతానని అవార్డులు గెలుచుకున్న వారికి అభినందనలు తెలిపారు. మరో అతిథి రిటర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ ప్రోత్సహం అందించే వారు లేక బీసీల్లో నైపుణ్యం ఉండి కూడా వెనకబడిపోతున్నారని బీసీసీఐ లాంటి సంస్థలు ముందుకు రావడం ఇలా ప్రోత్సహం అందించడం గొప్ప సందర్భంగా చెప్తూ ముందు ముందు ఇంకా బీసీ పారిశ్రామికవేత్తలు పుట్టుకరావాలి అన్నారు. అవార్డులు గెలుచుకున్న వారికి మేమేంటోతో పాటుగా అతిధులు ఘన సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్, బసవ లక్ష్మి నర్సయ్య,వీరేందర్ గౌడ్,వి. ప్రకాష్,డా.రమేష్ ,బిక్కి కోర్ సభ్యులు, పారిశ్రామికవేత్తలు, ఎన్ జి ఓ ప్రతినిధులు, అధికారులు,సీ.యస్.స్సి యస్.పి.వి. ప్రతినిధులు, పాల్గొన్నారు. అవార్డులు తీసుకున్న వారిలో 70% మహిళ పరిశ్రానికవేత్తలు ఉండటం గొప్ప విషయంగా అధికారి నరహరి అన్నారు.




# 10న రాష్ట్రవ్యాప్తంగా ఛలో కలెక్టరేట్లు

● 16లక్షల75వేలమంది విద్యార్థుల ఫీజులు బకాయిలు చెల్లించాలి
● గందగోళంగా విద్యా వ్యవస్థ అయోమయం స్థితిలో విద్యార్థులు



తెలంగాణ బ్యూరోప్రతినిది: బి.సి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో 16లక్షల75వేలమంది విద్యార్థుల ఫీజులు చెల్లించాలని, "కాంట్రాక్టర్ల బిల్లులు వేలకోట్లు చెల్లిస్తు న్నారు - విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు వందల కోట్లు కూడా చెల్లించడం లేదని ఈ నెల 10న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లు, ఆర్డీఓ, ఎమ్మార్వో కార్యాలయాలు ముట్టడికి జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ రోజు జరిగిన బి.సి విద్యా ర్థుల కోర్ కమిటీ సమావేశానికీ బి.సి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో వహించారు. మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి స్కాలర్ షిప్ లకు కూడా బిల్లులు ఇవ్వడం లేదన్నారు. ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ గత నాలుగు నెలలుగా విద్యార్థులు రోడ్లమీద వచ్చి ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది. కానీ విద్యార్థులు అంటే పట్టించుకోవడం లేదు. తన వైఖరి మార్చుకోకపోతే తీవ్రంగా తిరుగుబాటు జరుగుతుందని హెచ్చరించారు. గతంలో స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ బంద్ చేస్తే విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని కాలేజీ యాజమాన్యాలకు నచ్చజెప్పి పునః ప్రారంభ చేసాము. కానీ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు. ఇప్పుడు అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలిపి నిరవదికంగా బంద్ చేస్తామని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11నెలలు నడుస్తున్న ఇంతవరకు బకాయిలు చెల్లించడానికి ముందుకు రావడంలేదని విమర్శించారు. ఈ 11 నెలల కాలంలో ప్రభుత్వం తెచ్చిన అప్పులు 80వేల కోట్లతే ఆదాయం ఏంటంటే ఒక లక్ష కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు? ఇతర బిల్లులు ఎన్ని చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిందే

● జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి ● కోర్టు తీర్పు సాకుతో కాలయాపన చేయొద్దు ● రాష్ట్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి ● విజయవంతంగా జర్నలిస్టుల సమావేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై రాష్ట్ర ప్రభుత్వం కోర్టు తీర్పులను సాకుగా చూపి గత ప్రభుత్వం లాగా అన్యాయం చేయొద్దని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సికింద్రాబాద్ నామాలగుండు సమీపంలోని బీఎన్ ఆర్ గార్డెన్స్ లో సికింద్రాబాద్ నియోజకవర్గం జర్నలిస్టుల సమావేశం, హైదరాబాద్ జర్నలిస్టుల యూనియన్(హెచ్ యూజే) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, జీహెచ్ ఎంసీ పరిధిలో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు స్థలం కేటాయింపులు చేయొద్దని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం అత్యంత బాధాకరమని, జర్నలిస్టులను ఉన్నత వర్గాలతో పోల్చడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల్లో ఇళ్ల స్థలాల సమస్య ప్రధానమైందని, గత ప్రభుత్వం కోర్టు కేసు సాకుతో పదేండ్లు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకుండా కాలయాపన చేసిందని ధ్వజమెత్తారు. జీహెచ్ ఎంసీ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ త్వరలో కార్యాచరణ చేపడుతుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, జర్నలిస్టుల ఈ సంఘంలో సభ్యత్వ తీసుకుని సమస్యల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మాత్రమే జర్నలిస్టుల పక్షాన పోరాడుతుందని, కుల మతాలకు అతీతంగా కలం కార్మికులంతా ఒక్కటే అన్న నినాదంతో హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. జర్నలిస్టులంతా సమిష్టిగా సంఘంలో సభ్యులుగా చేరి సమస్యలపై జరగబోయే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. హెచ్ యూజే నాయకుడు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఈ.చంద్రశేఖర్, రాజశేఖర్, హెచ్ యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు చైతన్యం కావాలి

● రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టీ చిరంజీవులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీల చైతన్యంతోనే రాజ్యాధికారం సిద్ధిస్తుందని దానికి ఓయూ అనే వజ్రాయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ మేధావుల ఫోరమ్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టీ చిరంజీవులు అన్నారు. ఆదివారం బీసీలు–రాజ్యాధికారం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. బీసీ సంఘం నాయకుడు డా. దాసరి కిరణ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిదిగా చిరంజీవులు హాజరై మాట్లాడారు. బీసీ మేధావుల ఫోరమ్ ఉద్దేశ్యం బీసీలను గ్రామస్థాయిలో చైతన్య పరచడమేనని స్పష్టం చేశారు. బీసీలలో 134 కులాలను జాగృతం చేసి ఐక్యంగా ఉండేలా ప్రణాళికబద్ధంగా ముందుకు వెళతామని అన్నారు. అలాగే బీసీ సమస్య లను మాట్లాడడానికి చట్టసభల్లో ఎక్కువ మంది ఉండాలని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 119 అసెంబ్లీ సీట్లలో కేవలం 19 మంది మాత్రమే ఉన్నారని, కేంద్రంలో 65 మంది ఐఏఎస్ లు ప్రధానమంత్రి కార్యాలయంలో ఉండగా ముగ్గురే బీసీలు ఉండడం దారుణమని అన్నారు. అందుకే దేశంలో రాష్ట్రంలో కులగణన చేయాలని డిమాండ్ చేశామన్నారు. ఇది విజయవంతమైతే బీసీలకు 42 శాతం సీట్లు పెరుగుతాయని, జనాభాలో 4 శాతమున్న అగ్ర వర్ణాలు 10శాతం రిజర్వేషన్లు పొందితే, 42 శాతమున్న బీసీ లకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. చైతన్యం కావడమే కాకుండా ఐక్యంగా ఉండేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పైడిపల్లి రమేష్, జోగ బుచ్చన్న, సుజాత, మరియు పలువురు తాజా మరియు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లు, వివిధ కుల సంఘాల జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుగుబాటు లేకనే రాజకీయంగా అవకాశాలు కోల్పోతున్న బీసీలు

● అగ్రవర్ణాల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్న ప్రభుత్వాలు
● ప్రభుత్వాల విధానాలతో బీసీ ఎస్సీ ఎస్టీలకు తీరని నష్టం
● దేశ జన గణనలో బీసీలను లెక్కించకపోవడం దేశద్రోహమే..
● బీసీలను సంఘటితం చేస్తాం..రానున్నది బీసీల రాజ్యమే..
● దాసు సురేశ్, వ్యవస్థాపక అధ్యక్షులు - బీసీ రాజ్యాధికార సమితి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలో బీసీలు లేకపోతే దేవుళ్ళకు కూడా పండుగలు కరువయ్యే పరిస్థితి తలెత్తుతుందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ఉద్ఘాటించారు.. దేశ గణనలో ఎస్సీ ఎస్టీల గణనతో పాటు బీసీలను కూడా లెక్కించకపోవడం దేశద్రోహమే అవుతుందని తెలిపారు.. దేశవ్యాప్తంగా బీసీలు ఒక్కటవుతున్నారన్న నెపంతోనే జాతీయస్థాయిలో బీసీల గణనను చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం వెనుకాడుతుందని మండిపడ్డారు. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్, రాష్ట్ర కోఆర్డినేటర్ మాచర్ల శ్రీనివాస్ నేతృత్వంలో మంచిర్యాల లోని నస్పూర్ ప్రెస్ క్లబ్ నందు జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమానికి హాజరైన నాయకులను ఉద్దేశించి దాసు సురేశ్ మాట్లాడుతూ బీసీలు న్యాయంగా తమకు దక్కాల్సిన 50% అవకాశాలను దక్కించుకోవడమే నిజమైన ధర్మమని అందుకోసం ఎన్ని ఆటంకాలు ఎదురైనా తమ హక్కుల సాధన కోసం విశ్రమించేది లేదని తేల్చి చెప్పారు..ఊరికి ఒకరు కలిసి వస్తే రాష్ట్రంలో, దేశంలో రాజకీయ పార్టీలకు బీసీల పట్ల అనివార్యత సృష్టిస్తామని., ఇంటికొకరు కలిసి వస్తే రాజ్యాధికారాన్ని అట్టడుగు వర్గాల చేతిలో బహుమతిగా అందిస్తామని దాసు సురేష్ పిలుపునిచ్చారు. ఎటువంటి ప్రాతిపదిక లేకుండా అశాస్త్రీయంగా, అన్యాయంగా పార్లమెంటులో అగ్రవర్ణ ఆధిపత్య పార్టీల ఆమోదంతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు దొడ్డిదారిన పార్లమెంటులో ప్రవేశించాయని బీసీ రాజాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ పేర్కొన్నారు.103వ రాజ్యాంగ సవరణ ద్వారా 2019లో ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా నేడు అట్టడుగు వర్గాలకు విద్య ఉద్యోగ అవకాశాలు అందక యువత నైరాశంలోకి నెట్టబడి పరిస్థితులు దయనీయంగా మారాయని దాసు సురేశ్ పేర్కొన్నారు.



ఈడబ్ల్యూఎస్ వలన బీసీ ఎస్సీ ఎస్టీ లకు కొనసాగుతున్న తీవ్రమైన నష్టాన్ని పూడ్చడానికి త్వరలోనే హై కోర్ట్ లో రిట్ పిటిషన్ దాఖలు చేయనున్నామని దాసు సురేష్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఉపకరించే విధంగా తమిళనాడు తరహాలో రాష్ట్రంలో రిజర్వేషన్ల అమలును రద్దు చేయాలని కోరారు.. 8 లక్షల పైబడిన సంపాదన ఉన్న బీసీ వర్గాలను క్రిమి లేయర్ గా అభివర్ణిస్తు వారిని రిజర్వేషన్లకు దూరం చేస్తూ 8 లక్షల సంపాదన ఉన్న అగ్రవర్ణ విద్యార్థులను మాత్రం పేదవారుగా పరిగణించడం ఏ మేరకు సమంజసం అని దాసు సురేశ్ పేర్కొన్నారు. దేశ జనాభా గణనలో బీసీల గణన ,మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా, దేశవ్యాప్తంగా ఎటువంటి ప్రాతిపదిగా లేకుండా హడావుడిగా తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దు, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు తదితర అంశాలపై దేశంలోని రాజకీయ పార్టీలను ఏకంచేసి బలమైన ఉద్యమాన్ని నిర్మించనున్నట్టు దాసు సురేష్ తెలిపారు.

ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ అన్ని జిల్లాలలో నాయకత్వ నిర్మాణాన్ని చేపట్టామని,యువ నాయకులను, మహిళలను ఢిల్లీకి తీసుకెళ్లి వ్యూహాత్మకంగా బీసీల సత్తాను ఢిల్లీకోటకు చాటుతామని తెలిపారు. అట్టడుగు వర్గాలు బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడకపోవడం వల్లనే అగ్రవర్ణాల అజమాయిషి కొనసాగుతుందని., అధికారం కోసం బీసీలు తిరగబడితే అనివార్యంగా అగ్రవర్ణాలు వారి కుర్చీలు ఖాళీ చేసే రోజు ఎంతో దూరంలో లేదని దాసు సురేష్ పేర్కొన్నారు.. తదనంతరం మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ గా పిట్టెం లక్ష్మణ్ , కన్వీనర్ గా వడ్డేపల్లి మనోహర్ లను నియమించారు.. త్వరలో నిర్వహించనున్న ఢిల్లీ యాత్రకు బీసీ నాయకులు పెద్ద ఎత్తున దిల్లీకి తరలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి మహిళా ఉపాధ్యక్షురాలు ఏరుగొండ పద్మావతి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి, ప్రధాన కార్యదర్శి గోషిక స్వప్న ,పారసాని దుర్గేష్ ప్రసన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగోని స్వరూప, బుర్రా కుమార్ గౌడ్ , జూలూరి రమేష్ గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వీరేందర్ గౌడ్ , ప్రముఖ సామాజిక వేత్త కోడూరి చంద్రయ్య , సింగరేణి ఓబీసీ కార్మిక యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, బీసీ ఐక్యవేదిక ముఖ్య నాయకులు రంగు రాజేశం , గుమ్ముల శ్రీనివాస్ , వడ్డేపల్లి మనోహర్ , స్థానిక బీసీ నాయకులు కోట వెంకన్న, ఆడెపు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4 సోమవారం 2 డిశంబర్ 2024
suryaeditpage@gmail.com

## నేర్చుకో



ఎదలో ప్రళయమున్న సరే ప్రశాంతత నేర్చుకో
ఎద్దులో భాధయున్న సరే నవ్వడం నేర్చుకో
ఎగిరే హింసయేప్పటికీ గెల్వగా లేదులే
ఎదురుగా ఓటమున్న సరే పోరాడడం నేర్చుకో
ఎల్లరు మనసులు గేల్వడం సాధ్యం కాదులే
ఎక్కడ శత్రువులున్న సరే స్థిమితం నేర్చుకో
ఎదిగిన మొక్క నరికినా చిగురురించులే
ఎల్లప్పుడు చస్తున్న సరే జీవించడం నేర్చుకో
ఏదీ అనుకునంత సులువుగా అందదులే
ఎంత దూరమయినా సరే సాగడం నేర్చుకో
ఎవ్వరో ఏదో అంటారనీ దిగులెందుకు
ఆనంద్
ఎక్కడ నీ తప్పులేదు సరే నిలబడడం నేర్చుకో

**ఐ.చిదానందం , 8801444335**

## ఆమె నవ్వు సూర్యకాంతం పువ్వు



వెండితెరపై అత్త పాత్ర వెలుగు
వెలిగించిన సూర్యకాంతం
గయ్యాళి గడసరి కపట పాత్రలకు
ప్రాణం పోసింది ఆమె నటన
గాంబీర్యం పశ్చాత్తాపం లోను
ఆమెకు ఆమె సాటి!
నిజజీవితంలో
మంచి మనసున్న అత్త
ఎడమ చేయి వాటం
ఆమెకు కలిసి వచ్చిన అదృష్టం
సహజ సంభాషణ చతురత
హాస్య రస శిరోమణి బిరుదాంకిత
అత్త పాత్రకు తిట్టిపోశారంటే
ఆ పాత్రలు సజీవ శిల్పాలు!
తెరపై గయ్యాళితనం
నిజజీవితంలో మనసు నవనీతం
కష్టాలు పంచుకోవాలి అని
ఎందరికో సహాయం చేసిన దాత
గుండమ్మ కథ ప్రేక్షకుల గుండెలపై
చెదరని ముద్ర వేసింది
ఆమె నవ్వు సూర్య కాంతం పువ్వే!
అత్త పాత్ర హడలెత్తించే చంద్రహాసం!
తెలుగింటి అత్త అంటే సూర్యకాంతం

**పి.బక్కారెడ్డీ**
**9705315250**

## నల్ల గంతలు విడిచి



తెల్లదొరలు కట్టిన నల్ల గంతలు విడిచి
న్యాయ దేవత కళ్లు తెరిచెను
కరవాలము పారవైచి
రాజ్యాంగం చేబూనెను
కళ్ల ముందున్న కఠిన సత్యం
తనకిక తేటతెల్లమై కానవచ్చునా?
పౌరులెల్లరకూ సమన్యాయం అందివచ్చునా?
చట్టాలు, చట్టాల్లో లొసుగులూ
బలవంతులకు రక్షణ నొసగెను
బరితెగింప ధైర్యము నిచ్చెను
తేలని వ్యాజ్యాలూ,
తెగని వాయిదాలూ
బలహీనులకు భారమాయెను
సత్వర న్యాయం దూరమాయెను
కనులారా సత్యం గ్రహించి
దేవత ఆగ్రహించునా?
బాధితులకు అభయమిచ్చి
అనుగ్రహించునా?

(భారతీయ న్యాయదేవత శిల్పం రూపు మారింది. కళ్ళకు గంతలు లేవు.చేతిలో కత్తి స్థానంలో రాజ్యాంగం)

**-డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**

## నానమ్మ పెంచిన ప్రాణాలే



నేనొ సీతాకోకచిలుక నై..
నా బాల్యపు స్మృతులను..
నా బ్రెయిన్ మెమోరీ కార్డు లో వెతకగా..
అసూయ,కోపం, స్వార్థం లేని
పసిప్రాయం ఎంత బాగుందో..!
ఆకాశంలో నక్షత్రాలను చూపిస్తూ
మా తాత చెప్పిన నేతాజీ కథ ఎంత బాగుందో..!
మా నాన్న నేర్పిన ధైర్యపు ఆదర్శం ఎంత బాగుందో..!
మాకు అన్నం పెట్టి,ఆకలితో నిద్రించిన
మా అమ్మ ప్రేమ ఎంత బాగుందో..!
గోటిలాట,క్రికెట్ ఆటలో గొడవపడిన
మా తమ్ముళ్ల చిలిపితనం ఎంతబాగుందో..!
నా నాన్నమ్మ పెంచిన ప్రాణాలే
నాలోని అక్షరాలై..నా బాహ్య బలమై..
భారతీయ తాత్వికుడుగా
భౌతిక శాస్త్ర ప్రేమికుడిగా
మారిన విధానం ఎంత బాగుందో..!
బాల్యమే బాగుంది.
మళ్ళీ మళ్ళీ రానంది..!
నా మనసేమో మళ్ళీ ఓసారి రమ్మంటోంది..!

**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

## కలిసిన చూపులు



చూపులు కలిసిన
అర క్షణం చాలు
ప్రేమ చుట్టుముట్టడానికి..
రెప్ప వెయ్యని పారవశ్యం
కలగడానికి..
చిరునవ్వుల ఊటలు
ఊరడానికి..
చిలిపి వలపు వానల్లో
తడవడానికి..
ఊపిరైన తీయలేని
అనుబంధం
పెనవేయడానికి..
ఉన్నచోటునుంచే
విశ్వమంతా
చుట్టిరావడానికి..
నూరేళ్ల ప్రయాణం
నీతోనే అని ఖచ్చితంగా
చెప్పడానికి..
జన్మంతా పులకించి
మురవడానికి..
చూపులు కలిసిన
ఆ అరక్షణం చాలు..

**– గిరిపట్ల**
**9985926292**

## 5న 'కొమ్ము' దళిత కథ 2023 ఆవిష్కరణ

జంబూ సాహితీ ప్రతి ఏటా వెలువరించే కథా వార్షిక సిరీస్ లో భాగంగా 2023లో వెలువడిన అత్యుత్తమ 4వ దళిత కథల సంకలనమే "కొమ్ము". కొమ్ము దళిత కథ 2023ను తేది : 5 – 12 – 2024 రోజున పీజీ సెమినార్ హాల్ కోఠి ఉమెన్స్ కాలేజ్ (వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం) హైదరాబాదులో ఆవిష్కరణ కలదు. "కొమ్ము" దళిత కథ పుస్తకం మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సూర్యా ధనంజయ ఆవిష్కరించనున్నారు. ముఖ్య అతిథి డా. తిప్పర్తి యాదయ్య, గౌరవ అతిథి ప్రధానవక్త, ప్రముఖ సంపాదకులు, వ్యంగ్య రచయిత సతీష్ చందర్, కవి విమర్శకులు వక్త ఆచార్య కాశీం గారు ప్రధానాచార్యులు ఆర్ట్స్ కళాశాల ఓయూ, తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వాధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్, కవి రచయిత కోయి కోటేశ్వర రావు, నవలా రచయిత గడ్డం మోహన్ రావులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి డా . సిద్దెంకి యాదగిరి సభాధ్యక్షత వహిస్తారు. గుడిపల్లి నిరంజన్ స్వాగతం పలుకుతారు. తప్పెట ఓదయ్య గారు సమన్వయం చేస్తారు. కథా సాహితి అభిమానులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

# కర్దమ, దక్ష ప్రజాపతుల సంతతి



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

స్వాయంభవ మనువు తన మూడవ కూతురైన ప్రసూతిని దక్ష ప్రజాపతికి ఇచ్చి వివాహం చేశాడు. వీరి సంతానంతో ముల్లోకాలు నిండిపోయాయి. (మనువు రెండవ కూతురు) దేవహూతి, కర్దమ దంపతుల పుత్రికలందరూ బ్రహ్మర్షుల భార్యలు. అందులో మరీచుడి, కర్దమ కూతురైన కళ అనే భార్య వల్ల, కశ్యపుడు అనే కొడుకు, పూర్ణిమ అనే కూతురు పుట్టారు. వారి సంతానంతో భువనాలన్నీ నిండిపోయాయి. అత్రి మహామునికి సతి అనసూయాదేవి వల్ల బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల అంశతో ముగ్గురు కొడుకులు పుట్టారు. ఆ దంపతులకు బ్రహ్మ అంశతో చంద్రుడు, విష్ణుమూర్తి అంశతో దత్తాత్రేయుడు, ఈశ్వరుడి అంశతో దుర్వాసుడు జన్మించారు. అంగిరసుడనే మునికి తన భార్యైన శ్రద్ధ యందు నలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు జన్మించారు. పులస్త్య ప్రజాపతికి, ఆయన భార్య హవిర్భుక్కు అనే ఆవిడకు అగస్త్యుడు పుట్టాడు. పులస్త్యుడికి విశ్రవసుడు అనే మరొక కొడుకు కూడా కలిగాడు. అతడికి, ఇలబిలకి కలిగిన సంతానమే కుబేరుడు. అలాగే అతడికి, కైకసికి జన్మించారు రావణ, కుంభకర్ణ, విభీషణులు.

కర్దమ ప్రజాపతి కూతురు గతికి, పులహుడికి ముగ్గురు కొడుకులు పుట్టారు. మరొక కుమార్తె క్రియకు వాలఖిల్యులు అనే పేరుగల అరవై వేలమంది మహర్షులు పుట్టారు. వశిష్టుడికి తన భార్య ఊర్జ యందు ఒక సప్తర్షి బృందం పుట్టింది. మరొక భార్యకు శక్తి మొదలైన సంతానం కలిగారు. అథర్వుడికి, చిత్తికి దధ్యంచుడు పుట్టాడు. భృగు మహర్షికి, ఖ్యాతికి దాత, విధాత అనే ఇద్దరు కొడుకులు, శ్రీ అనే కూతురు పుట్టారు. భృగు పరంపరలోనే మార్కండేయుడు పుట్టాడు. ఇలా కర్దముడి కుమార్తెల వల్ల కలిగిన సంతాన పరంపరతో అన్ని లోకాలు నిండిపోయాయి.

దక్ష ప్రజాపతికి, స్వాయంభవ మనువు కూతురైన ప్రసూతికి పదహారు మంది కూతుళ్లు పుట్టారు. వారిలో పదమూడు మందిని ధర్ముడు అనే రాజుకిచ్చి వివాహం చేశాడు దక్షుడు. అలాగే అగ్నిదేవుడికి ఒక కుమార్తెను, పితృదేవతలకు ఒక కుమార్తెను, ఈశ్వరుడికి ఒక కుమార్తెను ఇచ్చి వివాహం చేశాడు, ధర్ముడి భార్యలలో ఆయనకు మూర్తి అనే ఆమె వల్ల "నరనారాయణులు" అనే ఇద్దరు ఋషులు జన్మించారు. వారు పుట్టిన సమయంలో విశ్వమంతా ప్రకాశించింది. బ్రహ్మాది దేవతలు నరనారాయణుల దగ్గరికి వచ్చి స్తుతించారు. ఆ తరువాత వారందరిని దీవించి, నర నారాయణులు గంధమాదన పర్వతానికి వెళ్లిపోయారు. భూమాత భారాన్ని తొలగించడం కోసం నరనారాయణులే అర్జునుడు, కృష్ణుడు అనే పేర్లతో జన్మించారు.

ఇదిలా ఉండగా, పూర్వం బ్రహ్మజ్ఞాన సంపన్నులైన బ్రహ్మలు చేసే సత్ర యాగాన్ని చూడడానికి బ్రహ్మ, యోగులు, సర్వ దేవతలు, మునీంద్రులు, అగ్నిహోత్రుడు, ఋషులు, ప్రజాపతులు వచ్చారు. అక్కడికి దక్షుడు కూడా వచ్చాడు. ఆయన రాకను గమనించిన సభాసదులందరూ వెంటనే మర్యాద పూర్వకంగా లేచి నిల్చున్నారు. బ్రహ్మ, మహేశ్వరులు మాత్రం లేవలేదు. వచ్చిన దక్షుడు తనకు తండ్రైన బ్రహ్మకు నమస్కరించాడు. తనకు కేటాయించిన ఉచితాసనం మీద కూర్చున్నాడు. తనను చూసి సభ్యులంతా లేచి నిల్చున్నప్పటికీ, ఆసనం మీద నుండి దిగని శివుడి వైపు కోపంగా చూస్తూ, అక్కడున్న దేవతలను, ఇతరులను ఉద్దేశించి ఇలా అన్నాడు.

'ఈ శివుడు దిక్పాలకుల కీర్తికి హాని కలిగించేవాడు. ఇతడి వల్ల సజ్జనులు నడిచే మార్గం చెడిపోతుంది. సిగ్గులేని ఈ శివుడు నా కుమార్తెను పెళ్లి చేసుకున్నాడు. అందువల్ల గొప్పవాడయ్యాడు. ఇతడు నాకు ఎదురుగా వచ్చి నమస్కారం చేసి గౌరవించ వద్దా? నన్ను చూసి కనీసం నోటితో పలకరిస్తే ఆయన గౌరవానికి ఏం లోపం వస్తుంది?' అని అంటూ శివుడిని పరిపరి విధాల దూషించాడు. అభిమానహీనుడనీ, మర్యాదలేనివాడనీ, మత్తెక్కి తిరుగుతాడనీ, దిగంబరుడనీ, భూతప్రేత గణాలతో ఉంటాడనీ,



### శ్రీ మహాభాగవత కథ-13

బూడిద పూసుకుంటాడనీ, శుచిలేని వాడనీ, దుష్ట హృదయుడనీ, శ్మశానంలో కాపురం ఉంటాడనీ అని శివుడికి వ్యతిరేకంగా మాట్లాడుతూ, అతడిని శపిస్తానని జలాన్ని స్వీకరించాడు. "ఈ శివుడు ఇంద్రుడు, విష్ణువు మొదలైన దేవతలతో పాటు యజ్ఞ సమయంలో హవిర్భాగాన్ని పొంద కుండు గాక" అని శపించాడు.

రుద్రుడికి శాపం ఇచ్చినందుకు సభలోని వాళ్లు అతడిని తప్పు చేశావని నిందించారు. అప్పుడు, కోపం పెరిగి దక్షుడు తన నివాసానికి వెళ్ళిపోయాడు. ఇదంతా గమనిస్తున్న నందికేశ్వరుడు, దక్షుడిని విమర్శించి, త్వరలోనే అతడు "గొర్రె తలవాడు" అవుతాడు అని శపించాడు. దక్షుడి మార్గాన్ని అనుసరించే బ్రాహ్మణుల మనస్సు క్షోభపడుతుంది అని అక్కడి బ్రాహ్మణులను శపించాడు. ఈ శాప వాక్కులను విన్న భృగు మహాముని మళ్లీ ఇలా శపించాడు. "ఎవరైతే శివ దీక్ష వహించి శివ దీక్షా పరాయణులవుతారో, వారిని ఎవరైతే అనుసరిస్తారో, వాళ్లు వేదశాస్త్ర విరోధులై పాషండులైపోదురు గాక!".

ఈ విధంగా నందీశ్వరుడు, భృగుమహర్షి పరస్పరం శపించుకున్నారు. ఇవన్నీ చూస్తున్న శివుడు దేనిమీదా మనస్సు పెట్టకుండా అనుచరులతో కలసి వెళ్ళిపోయాడు. అలా దక్షుడికి, ఆయన అల్లుడైన ఈశ్వరుడికీ పరస్పర విరోధం పెరుగుతుండగా చాలాకాలం గడిచింది.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,**
**రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# 'గాయక సార్వభౌముడు' పారుపల్లి రామకృష్ణయ్య పంతులు

**(డిసెంబర్ 5వ తేదీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి జయంతి సందర్భంగా)**

'గాయక సార్వభౌముడు' పారుపల్లి రామకృష్ణయ్య పంతులుసార్ధక బిరుదాంకితులెందరినో కన్నదేశము మన తెలుగు గడ్డ – ఆంధ్ర రాష్ట్రము. 'ఆంధ్ర రత్న' దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, 'దేశోద్ధారక' కాశీనాధుని నాగేశ్వరరావు, 'హరికథా పితామహ' శ్రీమద్దజాడ ఆదిభట్ల నారాయణదాసు మున్నగు వారెందరో వారి వారి జీవిత కాలంలో తెలుగు దేశాన్నేగాక, యావద్భారతావనినీ ఆకర్షించి తెలుగు వెలుగును నలుదిక్కుల వెదచల్లారు. అటువంటి శ్రేణికి చెందిన మణిహారంలో ఒక మణిపూస వంటివారు మన 'గాయక సార్వభౌమ' కీర్తి శేషులు పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారు. 1882 డిసెంబర్ 5వ తేదీనాడు ఆంధ్ర సామ్రాజ్య ముఖ్యనగరమై విలసిల్లిన కృష్ణా జిల్లా శ్రీకాకుళమున శేషాచలం, మంగమాంబ దంపతులకు జన్మించిన పుణ్యమూర్తి రామకృష్ణయ్యపంతులు. త్యాగరాజస్వామి వారి శిష్యపరంపరలో మూడవ తరానికి చెందినవారు పంతులుగారు. సాక్షాత్తు త్యాగ రాజస్వామి ష్యుడు, తంజావూరులోని మానాంబుచావడి గ్రామ నివాసి, ఆంధ్రుడైన ఆకుమడుల వెంకట సుబ్బయ్యకు శిషుడైన సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రిగారి శిష్యులే పంతులుగారు. దక్షిణామూర్తిశాస్త్రి గారి వద్ద తన సంగీత శిక్షణ కొనసాగించి గాయకుడిగా, వాయులీన విద్వాంసునిగా అసమాన ప్రతిభను గడించి, అపార స్వర సంపదను అపోసనము పట్టిన పంతులుగారు తాను గడించిన విద్యను జీవితాంతం భక్తిభావంతో అభివృద్ధి చేసుకుంటూ, దానితో పాటు అభివృద్ధి చెంది ఆదర్శప్రాయులయ్యారు. ఆంధ్ర రాష్ట్రంలో శాస్త్రీయ సంగీత పునరుజ్జీవనానికి మూలపురుషులైనవారు పంతులుగారు. పంతులుగారు జంత్ర గాత్రాలలో బహుముఖ ప్రజ్ఞావంతులైన సంగీత విద్వాంసులు. 'ఒకానొకని విద్య తనయందే ఘనంగా రాణిస్తుంది. మరొకని విద్య తన శిష్యునియందే రక్తికీ, రంగానికీ వస్తుంది. ఎవని విద్య ఉభయత్రా ఘనతకెక్కుతుందో అట్టివాడే గురువులలో అగ్రగణ్యుడుగా ప్రతిష్ట పొందగలవాడు' అంటాడు కాళిదాస మహాకవి. ఆ స్థాయిలో సంగీత సంప్రదాయాన్ని తన ఆసీస్వరాలతో మనసా, వాచా, కర్మణా, జాతి, కుల, మత వర్గ విభేదాల కతీతంగా శిష్యకోటికి ప్రసాదిం చిన వారు రామకృష్ణయ్యపంతులు. విజయవాడను కేంద్రబిందవుగా చేసుకొని ఆంధ్ర దేశమున శాస్త్రీయ సంగీత ప్రాచుర్యానికి పునాదులు వేశారు పంతులు గారు. పంతులుగారి గురుకులం "సద్యోజాతాది పంచ వక్త్రజ .. సరిగమపదని వర సప్త స్వర విద్యాలోలత"కు ఆలవాలం, క్రమశిక్షణకు పెట్టింది పేరు. శిష్యుల సంగీత అధ్యయనం మరియు సాధనలతో నిత్యమూ గురుకులం కళకళలాడు తుండేది. అన్ని వర్గములవారు ఈ గురుకులంలో ఉచిత వసతి, భోజన సదుపాయములు అందుకొని శ్రద్ధగా గురువుగారి వద్ద సంగీతము నేర్చుకొని వృద్ధిలోకి వచ్చారనటంలో సందేహములేదు. ఆ రోజులలో విజయవాడ పరిసర ప్రాం తా లలో సంగీత కళాశాలలు లేని కారణముగా పంతులుగారి గురుకులమే ఒక విశ్వవిద్యాలయముగా ఉండెడిది. శాస్త్రములో చెప్పబడిన గాయక లక్షణాలన్నీ మూర్తీభవించేటట్లు ఉండేది పంతులుగారి నిగ్రహం, స్ఫురద్రూపం, మంచి శారీరం, ఠీవి ఉట్టిపడే వేష భాషలు, తోటి వారియెడల సమాహితత్వంతో ప్రకాశించే ప్రవర్తన – వీటికి ఆయన పుట్టినిల్లు. పంతులుగారు మరియు వారి సతీమణి విద్యార్థులను కన్న బిడ్డలవలె చూసుకొనెడివారు. ఒకసారి పంతులుగారి శిష్యులలో ఒకరికి తేలు కుడితే, గురువుగారు శిష్యుడిని ఎత్తుకుని డాక్టరు వద్దకు తీసుకొనిపోయి, వైద్యం చేయించి ఇంటికి తీసుకువచ్చి పడుకోబెడితె పంతులుగారి సతీమణి రాత్రంతా మేలుకొని విద్యార్థికి సేవ చేశారట. వారు పొరుగూరు సంగీత కచేరీలకు రైలులో ఫస్ట్ క్లాసులో వెళితే, కూడా వచ్చే శిష్యులకు కూడా అదే క్లాస్ టికెట్ తీసుకొనేవారు.



కచేరి నిర్వాహకులచేత తమతో పాటు శిష్యులకు కూడా అన్ని సదుపాయములు అమర్చేటట్లు చేసేవారు. ఇది వారి శిష్య వాత్సల్యానికి తార్కాణం.ఇల్లే ఒక రాజాస్థానం – పంతులుగారి ఇల్లే ఒక రాజాస్థానంలాగా ఉండేది. శిష్యులు, అంతేవాసులు ఎల్లప్పుడు హడావిడిగా ఎవరి సాధనలో, పనుల్లో వారుంటే – అయ్యవారు క్షణక్షణం పర్యవేక్షణ చేస్తూ చెప్పవలసినవి చెప్పి, పాడించి, ప్రతి శిష్యునకు తన బోధనా భాగ్యాన్ని కలుగచేసేవారు. పంతులుగారు శిష్యులకు నిత్య జీవితంలో అవసరమైన పొదుపుతనం, జాగ్రత్త, ఇంగితజ్ఞానం మొదలైన అన్ని విషయాలను బోధిస్తూ సొంత కుటుంబ సభ్యులవలె చూసుకొనెడివారు.

**– యనమండ్ర వెంకట కృష్ణయ్య 9849986679.**
**(మిగతా వచ్చేవారం)**

# జ్ఞాపకాల పొరల్లో కదలాడిన కవిత్వం


మానవాళికి ఆదర్శంగా నిలిచిన ఎందరో మహనీయుల జీవన విధానంను నెమరువేసుకుంటూ తన స్మృతిలో కదలాడిన భావాలకు అందమైన అక్షరరూపం కల్పిస్తూ "జ్ఞాపకాల పొరల్లో" అనే చక్కని కవితా సంపుటితో మనముందు కొచ్చారు ఆకుల రఘురామయ్య. మనుషుల మధ్య ఆత్మీయతను, గౌరవాన్ని, అనుబంధాలను గుర్తుకు తెచ్చేలా భావానికి ప్రాధాన్యమిస్తూ, స్ఫూర్తిప్రదాతలైన మహనీయులకు తన అక్షర నివాళులు ఘటించారు రచయిత. ఆయా వ్యక్తుల జీవితానుభవాన్ని ప్రత్యక్షంగా, సజీవంగా పాఠకులు అనుభూతి చెందేలా ఈ కవితలు ఉన్నాయి. అనవసర పదాలు, పదాడంబరాల జోలికి వెళ్లకుండా సగటు పాఠకుడికి కూడా అర్థమయ్యే సరళ సుందర రీతిలో "జ్ఞాపకాల పొరల్లో" కవితా సంపుటిని ఆకుల ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

ఈ పుస్తకంలో మొత్తం 53 కవితలు ఉన్నాయి. చరిత్ర పుటల్లో మహోన్నత వ్యక్తులుగా నిలిచిన పలువురు సంఘసంస్కర్తలు, సాహితీవేత్తలు, అగ్ర దర్శకులు, వాగ్గేయకారులు, అపురూప కళాకారులు, శాస్త్రవేత్తలు, మానవతా వాదు లు, యోగులు, సేవా బాంధవులు, రాజనీతిజ్ఞులు మొదలైన వారి యొక్క వ్యక్తిత్వం ఇందులో అడుగడునా గోచరిస్తుంది. ఆయా వ్యక్తుల గురించి మనకు ఇంతకుముందే తెలిసినప్పటికీ ఆకుల రఘురామయ్య రాసిన ఈ కవిత్వం సరికొత్తగా శోభిస్తూ చక్కని పద సౌదర్యంతో, భావ గాంభీర్యంతో ఆకట్టుకునేల ఉంది. ప్రతి కవిత చదువుతున్నప్పుడు నాటి మహనీయుల ఆదర్శ జీవనశైలి మన కళ్ల ముందు ఆవిష్కృతమవుతుంది.

**"తెలుగు జాతి కీర్తిని/ తెలుగు భాష ఖ్యాతిని/ అఖండ జ్యోతిగా వెలిగించి/ దేశభాషలందు తెలుగు లెస్సని/ చాటిన ఆంధ్రభోజుడతడు"** అంటూ తెలుగు భాషకు పట్టాభిషేకం చేసిన సాహితీ కళాపోషకుడు, అలనాటి విజయ నగర సామ్రాజ్యాధీశుడైన శ్రీకృష్ణ దేవరాయలకు తన అక్షర నీరాజనాలు సమర్పించారు ఆకుల రఘు రామయ్య. రాయల చక్రవర్తి పాలనదక్షతను, సాహితీవైభవాన్ని, కళాపోషణను, వ్యాపార దక్షతను గురించి కొనియాడారు. కత్తిని పట్టిన చేతిలోనే కలాన్ని పట్టి కావ్యాలు రాసిన 'సాహితీ సమరాంగణ సార్వభౌముడు' శ్రీ కృష్ణదేవరాయలు అంటూ కీర్తించారు.

అచ్చ తెలుగు పదాలతో, అందమైన నుడికారం తో, అలతి అలతి పదాలతో, అందరూ పాడుకునే విధంగా అద్భుత సంకీర్తనలను రాసి తిరుమలేశుని భజియించిన 'తెలుగు పద కవితా పితామహుడు' తాళ్ళపాక అన్నమాచార్యులు గురించి వర్ణించడానికి పదాలు చాలవంటారు.

**"సమసమాజ స్థాపనకు/ నాంది పలికిన సంఘ సంస్కర్త/ సంకీర్తనా మధురిమల వైతాళిక సార్వభౌముడు/ మాటలు చాలవు/ రాతలు చాలవు/ అన్నమయ్యను ప్రస్తుతించడానికి"...** అంటూ అన్నమయ్య సంకీర్తనా ప్రతిభను మన కళ్ళముందు నిలిపారు. తరతరాలు గడిచిన ప్రతి తెలుగింటి తల్లి నోట అన్నమయ్య పాట వినిపిస్తుందని అంటారు.



భారతీయ యువతకు ఆరాధ్యులు, ఆదర్శప్రాయులైన స్వామి వివేకానంద గురించి 'విశ్వమత ప్రవక్త' శీర్షికన రఘురామయ్య రాసిన కవిత పాఠకుల హృదయాల్లో నిత్య చైతన్యాన్ని రగిలిస్తుంది.

**"భారతదేశ ప్రశస్తినీ/ భారతీయ ప్రకాశాన్ని/ విశ్వాకాశంలో / యుగయుగాలు నిలిచిపోయే/ శాశ్వత సత్యాలను/ ప్రసాదించిన ప్రణవ నాదం"** అభినవ జగద్గురు వు, నవీన యుగాచార్యులు, విశ్వమత ప్రవక్త, యోగీశ్వరులు అంటూ స్వామి వివేకానందుడిని సంబోధిస్తూ రాసిన కవిత భారతీయ హైందవ సంస్కృతి ఔన్నత్యాన్ని తెలిపేలా ఉంది. మౌన ముద్రధారియై కవితలో అగ్రవర్ణ దురహం కారాన్ని ఎదిరించిన చిన్న కదిరయ్య స్వామి రాయగా, కవిశేఖరుడు కవితలో కులమతాలకు అతీతంగా ఆరాధించ బడిన మహాయోగి, బ్రహ్మర్షి ఉమర్ అలీషా గురించి కూడా నేటితరం వారికి గొప్పగా తెలియజేశారు. సనాతన వారధి పుట్టపర్తి సాయి బాబా గురించి రాసిన కవిత ఆధ్యాత్మిక పరమార్థాన్ని తెలియజేయగా, సత్యాన్వేషి కవిత తన అహింసా సిద్ధాంతంతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మాగాంధీ గురించి తెలియజేసింది.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా.బి.ఆర్. అంబేద్కర్ గురించి 'చూపుడు వేలు' కవితలో, స్వాతంత్ర్య ఉద్యమ పోరాట యోధుడు భగత్ సింగ్ గురించి 'ఇంక్విలాబ్ జిందాబాద్'లో, ఆద్యుడై... ఆరాధ్యుడై అంటూ తెలంగాణలో విరబూసిన సాహితీ కుసుమాలను ప్రపంచానికి తెలియజేసిన సురవరం ప్రతాపరెడ్డి గురించి, తెలుగు ఠీవి అంటూ రాజకీయ అపర చాణక్యుడు, బహుభాష కోవిదుడు పి.వి. నరసింహ రావు గురించి, ప్రజాస్వామిక వీచిక అనే శీర్షికలో అజాత శత్రువుగా పేరుగాంచిన అటల్ బిహారీ వాజ్ పేయి గురించి రాసిన కవితలు ఆయా మహనీయుల గొప్పతనమును తెలియజేసేలా ఉన్నాయి.

జన హృదయ నేత అంటూ వంగవీటి మోహన రంగా గురించి, వెండి తెరపై రారాజుగా వెలిగి తెలుగు జాతి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన నందమూరి తారక రామారావు గురించి, మహాభినిష్క్రమణం కవితలో వైయస్ఆర్ గురించి, కలాం.. సలాం అంటూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా పనిచేసిన ఎపిజె. అబ్దుల్ కలాం గురించి, పురచ్చితలైవి జయలలిత గురించి, కలైంజ్ఞర్ కరుణానిధి గురించి రాసిన కవితలు ఆయా నాయకుల వ్యక్తిత్వమును తెలిపేల ఉన్నాయి.

విద్వాన్ విశ్వం, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్, కోరాడ మహాదేవి శాస్త్రి, ఆశావాది ప్రకాశరావు, చిలుకూరి దేవపుత్ర, సింగమనేని నారాయణ, బళ్లారి రాఘవ, కట్టా శోభానాయుడు, డొక్కా సీతమ్మ, యం. యస్, సుబ్బలక్ష్మి, మంగళం పల్లి బాల మురళీ కృష్ణ, యస్వీఆర్ లాంటి విభిన్న రంగాలకు చెందిన వ్యక్తుల అనేక అంశాలను గుర్తుచేశారు. రాత ఙగీతంతీత = బాపు జీవన విధానం గురించి, రారు మరోసారి దాసరి అంటూ దాసరి నారాయణ రావు గురించి, గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గురించి, సూపర్ స్టార్ కృష్ణ గురించిన జీవిత విశేషాలను ఈ కవితల్లో చక్కగా పొందుపరిచారు రచయిత.

సాంకేతిక విప్లవకారుడు స్టీవ్ జాబ్స్, విశ్వాన్వేషకుడు స్టీఫెన్ హాకింగ్ చేసిన పనుల గురించి చక్కని కవితల ద్వారా తెలిపారు. వట్టికోట ఆళ్వారు స్వామి, మహా కవి శ్రీ శ్రీ, గురజాడ వెంకట అప్పారావు, కందుకూరి వీరేశలింగం, గుర్రం జాషువా, కాళోజీ, దాశరథి కృష్ణమాచార్య, సినారె, గూడ అంజయ్య, వంగ పండు, దాశరథి రంగాచార్య, యద్దనపూడి సులోచనా రాణి, వేటూరి సుందర రామమూర్తి, అవత్స సోమసుందర్, అద్దేపల్లి రామ మోహన్ రావు వంటి మహోన్నత రచయితల, కవుల జీవిత ఘట్టాలను గురించి ఈ పుస్తకం ద్వారా నెమరువేసుకున్నారు ఆకుల రఘురామయ్య.

**నోటి మాటకు/ చేతి రాతకు/ పొంతన కుదర్చడానికి/ చిత్త శుద్దితో కృషి చేసిన/ అచ్చ తెలుగు చిచ్చర పిడుగు...** అంటూ వ్యవహారిక భాషోద్యమానికి నాంది పలికిన గిడుగు వెంకటరామమూర్తికి, **సాహిత్యానికీ/ సమాజానికి మధ్య/ అభ్యున్నతి కోసం/** వారధైన విప్లవ రచయితతడు... అంటూ కామ్రేడ్ చలసాని ప్రసాద్ కు తన కవితలతో అక్షరనీరాజనాలు పలికారు. ఇలా ఈ పుస్తకంలో ఆకుల రఘురామయ్య తన జ్ఞాపకాల పందిరిలో కదిలే, మెదిలే భావాలను, స్మృతులను అక్షర రూపంలో ఆవిష్కరించారు.

విషయానికి అనుగుణంగా రాసిన ఈ కవితలన్నీ సరళ సుందరంగా, చైతన్య పూరితంగా కనిపిస్తున్నాయి. ఇందులో చాలా కవితలు వివిధ సంకలనాల్లో, పత్రికల్లో రావడం జరిగినది. సమాజంను మంచివైపు నడిపించి స్ఫూర్తిదాతలుగా నిలిచిన మహానుభావులకు తన యొక్క కవితా సుమాలతో నివాళులర్పించారు ఆకుల రఘురామయ్య. ప్రతి కవిత చదువుతున్నప్పుడు నాటి మహనీయుల ఆదర్శ జీవనశైలి మన కళ్ళముందు కదలాడుతుంటుంది. వారి చరితను కవితారుపంలో చెప్పి, మనిషి ఆదర్శంగా ఎలా జీవించాలో నేటితరం వారికి అర్థమయ్యేలా చెప్పారు.

ప్రముఖుల జనన, మరణాలను ఆయా కవితల కింద పేర్కొనడం ద్వారా వారి జయంతులను, వర్ధంతులను గుర్తుపెట్టుకొని, వారిని స్మరించుకునే అవకాశం కలుగజేశారు. జ్ఞాపకాల పొరల్లో' అనే ఈ కవితా ఖండిక ప్రారంభంలో ఆకుల రఘురామయ్య, తనకు చిన్నప్పటినుండే నైతిక విలువలను నేర్పించిన నాయనమ్మ, తాతయ్యల నిస్వార్థత, నిరాడంబరత మొదలైన సద్గుణాలను త్యాగాలను స్మరించుకున్నారు. ఈ లోకాన్ని వీడి శాశ్వతంగా వెళ్లిపోయిన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు కవి ఆకుల రఘురామయ్య అర్పించిన నివాళుల సారాంశ రూపమే 'జ్ఞాపకాల పొరల్లో' అనే అపురూప స్మృతి కవిత్వం.

**పుస్తక ప్రతులకు..ఆకుల రఘురామయ్య, 8639348188..**
**సమీక్షకులు...కందుకూరి భాస్కర్, 9703487088**

# పుస్తకాల తోటలో..17

**డా:అమ్మిన@77298 83223**

సాహిత్య సృజనలో అనుభవం, సామర్థ్యం, గల వ్యక్తులు ఏ ప్రక్రియ వ్రాసిన పటిష్టంగా ప్రామాణికంగా ఉంటుంది అన్నది అక్షర సత్యం, అటువంటి వారిలో ప్రముఖ కథారచయిత తిరుపతికి చెందిన ఆర్. సి .కృష్ణస్వామి రాజు ఒకరు, ఇలాంటి ప్రామాణిక రచయిత బాల సాహిత్యం కోసం రచనలు చేయడం బాల సాహితీ వేత్త లంతా అభినందించే విషయం.

ఆయన మాట ఎంత సరళమో వారి బాలల కథలు కూడా అంతే సరళమైన మృధు మధురంగా ఉండి ఆబాల గోపాలాన్ని అలరిస్తాయి, ఆయన వ్రాసిన నాలుగో బాలల కథా సంపుటి "నాన్నారం కథలు" ప్రముఖ చిత్రకారుడు వ్యగ్య చిత్రాల సవ్యసాచి అయిన గోపాలకృష్ణ గారి ముఖచిత్రం, కథాచిత్రాలు ఈ కథాసంపుటికి అదనపు ఆకర్షణలు,

ఈ బాల కథా సంపుటిలో మొత్తం 30 కథలు భిన్నమైన రుచులతో ఆలోచింపజేసే కథనాలతో నిజమే కదా!? అనే నీతి సందేశాలతో సాగాయి, కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వరుని కళ్యాణం జరిగిన నారాయణవనం అనే గ్రామాన్ని స్థానికులంతా ముచ్చటగా పిలుచుకునే "నాన్నారం" అనే పేరు ఈ పుస్తకానికి పెట్టుకుని రచయిత తన జన్మభూమి రుణం కొంత తీర్చుకున్నారు అనిపిస్తుంది.

"మతిమరుపు నాన్న" కథ నుంచి "బంగారు కోడిపెట్ట" కథ దాకా సాగిన ఈ పిల్లల కథల ప్రయాణం, దారి పొడవునా మధురానుభూతుల మయం.

పొరుగు సేవ గురించి, సంతృప్తి చెందే తీరు ,గురించి నూతన పంథాలో చెప్పిన కథ "మతిమరుపు నాన్న" పేదరికంతో కనీసం చెప్పులు కూడా కొనుక్కోలేని పిల్లలు నేటికీ మన ఆధునిక సమాజంలో మనలో ఉన్నారు అన్న విషయం అక్షర సత్యం, అలాంటి వారికి చేయూతగా గ్రహీత్ అనే విద్యార్థి తండ్రి ఎలాంటి త్యాగం చేశాడో... తెలిసి గ్రహీత్ కూడా తండ్రి ప్రేరణతో ఎలాంటి నిర్ణయం తీసుకున్నాడో ఈ కథలో రచయిత చక్కగా చెప్పారు, మొదటి నుంచి చివరి దాకా కథను ఆసక్తిగా చదివించేటట్టు రాయడంలో రచయిత ఆరితేరిన వారు రావడం ఇందులో స్పష్టంగా కనిపిస్తుంది.

మనం చేసే కఠినమైన పని ద్వారా ఎదుటివారి మనసు బాధపడిన ఆ పని ద్వారా వారికి శాశ్వత ఆనందం, ఉపయోగం, కలిగితే అంతకన్నా కావాల్సింది ఏముంది??

ఆది నిష్టూరం అయినా అంతం మొత్తం ఆనందమయం అయినప్పుడు మన స్థానం సదా ఉన్నతమే..కదా?

ఈ చక్కని సందేశాన్ని రచయిత "తేనెటీగ ఏల కుట్టెనో!?" కథలో ఎంతో చక్కగా చెప్పారు.

ఏ నిర్ణయం అయినా తీసుకునే ముందు ఎదుటివారు చెప్పిన మాటలు ద్వారా మాత్రమే కాక అవసరం బట్టి ప్రత్యక్షంగా కూడా తెలుసుకునే పూర్తి నిర్ణయం తీసుకోవాలి, అప్పుడే మన నిర్ణయాల విలువ పెరిగి రావలసిన సత్ఫలితాలు వస్తాయి, అనే మంచి నీతిని అందించిన చక్కని కథ "అన్నదానం",

వయసు, సాధన, ద్వారా అందే అనుభవం వల్ల ఎలాంటి ప్రయోజనాలు



వస్తాయో కళ్ళకు కట్టినట్టు చెప్పబడ్డ యుక్తికథ "బంగారు కోడిపెట్ట"

ఆదేశ రాజు పెట్టిన పరీక్షలో పాల్గొన్న యువకులంతా తమ తమ మిడిమిడి జ్ఞానంతో ఎలా విఫలమయ్యారో చెబుతూనే రాజ్యంలోని సరస్వతక్క అనే ముసలమ్మ రాజు పెట్టిన పోటీలో పాల్గొని తనదైన యుక్తి మార్గపు ఆలోచనతో ఎలా విజయం సాధించిందో దీనిలో ఎంతో చక్కగా చదువుకోవచ్చు.!!

మనలో ప్రతిభ మనకన్నా ఎదుటి వాళ్ళకి బాగా తెలుస్తుంది అని పెద్దలన్న మాటలు నిజం చేస్తూ వ్రాసిన మంచి కథ "గ్రామం మారింది కష్టం తీరింది", పాడుబడి ఎందుకు పనికిరాదు అనుకున్న ఒక చిన్న గ్రామాన్ని సందర్శించిన "ప్రహల్లాద" అనే వైద్యుడు తన సలహాతో ఆ చిన్న గ్రామాన్ని గొప్ప పర్యాటక ప్రాంతంగా ఎలా తీర్చిదిద్దాడో తెలుసుకోవాలి అంటే ఈ కథ విడవకుండా చదవాలి. ప్రగతి కోసం పల్లెలు విడిచి పట్టణాల దారి పడుతున్న యువతకు చక్కని సందేశం అందించే కథ "చెరకుతీపి" ఇలా ప్రతి కథ విలువైన నీతి సమాచారం నిండివుంది ,

ఆసక్తిగా చదివించే శైలితో పాటు.. కుండ మీద కుండ, మే..మే మేక, అక్షరాలతో తోవ, వడ విసిరితే, వంటి కథల పేర్లు కూడా పాఠకులకు ఆసక్తి కలిగిస్తాయి,

సంతృప్తిని కలిగించే ఈ చక్కని కథా సంపుటి చదివితే అందరికీ అక్షరాల విందే!!

**పుస్తకం పేరు: నాన్నారం కథలు, రచయిత: ఆర్.సి.కృష్ణ స్వామి రాజు, పేజీలు 102, ధర 140 /- రు, ప్రతులకు: రచయిత సెల్ :9393662821**

# టిప్పు సుల్తాన్ సంక్లిష్టమైన వ్యక్తి..




ఢిల్లీ: భారత చరిత్రకారుడు విక్రమ్ సంపత్ రచించిన టిప్పు సుల్తాన్: ది సాగా ఆఫ్ ది మైసూర్ ఇంటర్రెగ్నమ్ పుస్తకావిష్కరణకు విదేశాంగ మంత్రి (ఈఏఎం) ఎస్ జైశంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఢిల్లీలో జరిగిన ఇండియన్ హాబిటాట్ సెంటర్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడిన జైశంకర్ టిప్పు సుల్తాన్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. చరిత్రలో చాలా సంక్లిష్టమైన వ్యక్తిగా అభివర్ణించారు. బ్రిటీష్ వలస పాలనపై అతడి పోరాటం, పాలనలోని వివాదాస్పద అంశాలను జైశంకర్ చర్చించారు.
టిప్పు సుల్తాన్ నిజానికి చరిత్రలో సంక్లిష్టమైన వ్యక్తి, ఒక వైపు భారతదేశంపై బ్రిటీష్ వలస నియంత్రణను ప్రతిఘటించిన కీలక వ్యక్తిగా అతడికి పేరుంది. ఇది వాస్తవం. ద్వీపకల్ప భారతదేశం విషయానికి వస్తే అతడి ఓటమి, మరణం ఒక మలుపు. ఆయన అన్నారు. అయినప్పటికీ మైసూర్ ప్రాంతంలో టిప్పు సుల్తాన్ పాలన ప్రతికూల ప్రభావాలు గురించి జైశంకర్ మాట్లాడారు. టిప్పు సుల్తాన్ పాలించిన చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా మైసూర్లో ఈనాటికి బలమైన ప్రతికూల భావాలు రేకెత్తించాడు అని ఆయన చెప్పారు. భారతీయ చరిత్ర బ్రిటీష్ వారితో టిప్పు చేసిన పోరాటంపైనే ఎక్కువ దృష్టి పెట్టిందని, అతడి పాలనలోని కీలక అంశాలను నిర్లక్ష్యం చేసిందని జైశంకర్ అన్నారు. గత చరిత్రను విస్మరించడం ప్రమాదవశాత్తుగా జరిగినది కాదని చెప్పారు. టిప్పు సుల్తాన్ విషయంలో అవసరమైనవే ఎంచుకుని ఒక రాజకీయ కథనాన్ని నిర్మించారని చెప్పారు. టిప్పు చరిత్రలో సంక్లిష్టమైన వాస్తవాలను మినహాయించి, ఒక నిర్దిష్ట కథనాన్ని మాత్రమే చెప్పారని అన్నారు.

# సీఎం పదవిపై వీడని ఉత్కంఠ



- సీఎంగా ఎవరు ఉండాలనేది భాజపాదే నిర్ణయం
- ప్రభుత్వ ఏర్పాటుపై మహాయుతి కూటమి చర్చలు
- ఏకాభిప్రాయానికి రానున్న భాజపా, శివసేన, ఎన్సీపీ
- మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరైనా సహకరిస్తా
- ఆపధర్మ సీఎం ఏక్నాథ్ శిందే

ముంబయి: మరికొన్ని రోజుల్లో మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం కొలువుతీరనుంది. ముఖ్యమంత్రి పీఠంపై ఎవరు కూర్చోనున్నారనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఆపధర్మ సీఎం ఏక్నాథ్ శిందే స్పందించారు.
ప్రజలు ఆశించిన విధంగా మా ప్రభుత్వం పాలన అందించేందుకు మరోసారి సిద్ధంగా ఉంది. ప్రజా నిర్ణయంతో మాకు మరింత బాధ్యత పెరిగింది. అయితే.. మహారాష్ట్ర సీఎంగా ఎవరు ఉండాలనేది భాజపా నిర్ణయం తీసుకుంటుంది. అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటాను. నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. ప్రభుత్వ ఏర్పాటుపై మహాయుతి కూటమి చర్చలు జరువుతోంది. ఈ విషయంలో మా కూటమిలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. భాజపా, శివసేన, ఎన్సీపీ కలిసి ఏకాభిప్రాయానికి రానున్నాయి అని విలేకరుల సమావేశంలో శిందే పేర్కొన్నారు.

**అందుకే సొంతూరికి**

సీఎం ఎంపికపై ఏర్పాటు చేసిన కీలక సమావేశం రద్దు అనంతరం ఏక్నాథ్ శిందే తన స్వగ్రామానికి వెళ్లారు. దీనిపై ఎదురైన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. తరచూ తన గ్రామానికి వస్తుంటానని తెలిపారు. స్వల్ప అనారోగ్యం కారణంగా సొంతూరికి వచ్చారని.. త్వరలో ముంబయికి వెళ్తారని ఆయన సన్నిహితుడు మీడియాకు వెల్లడించారు.

**ఇది రాష్ట్రానికి అవమానం**

డిసెంబరు 5న సీఎం ప్రమాణ స్వీకారం ఉంటుంది. అయితే.. ఇప్పటివరకు ముఖ్యమంత్రి ఎవరనేది వెల్లడించలేదు. కానీ, భాజపా నుంచి డిప్యూటీ సీఎం ఫడణవీస్ పేరు వినిపిస్తుండగా.. కొత్తగా మురళీధర్ మోహోల్ పేరు తెరపైకి వచ్చింది. ఈ క్రమంలోనే స్పందించిన ఏక్నాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు.. సీఎంను ప్రకటించకపోవడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ముఖ్యమంత్రి పేరు ప్రకటించడంలో జాప్యం చేయడం రాష్ట్రానికి అవమానం అంటూ శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే విమర్శించారు.

# పుదుచ్చేరిలో భారీ వర్షం

- 47 సెంటీమీటర్ల వర్షం కురిసిందన్న అధికారులు
- ఇళ్లలోకి చేరిన నీళ్లు ఇబ్బందుల్లో జనాలు
- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో కరెంట్ కోతలు
- పుదుచ్చేరి, తమిళనాడులోని 6 జిల్లాలకు రెడ్ అలర్ట్

విల్లుపురంః : ఫెంగాల్ తుఫాను కారణంగా పుదుచ్చేరి తీవ్రంగా ప్రభావితమైంది. పుదుచ్చేరిలో పలుచోట్ల ఇళ్లలోకి వరదలు వచ్చాయి. ఫెంగాల్ తుఫాను పుదుచ్చేరిని సమీపించిన తర్వాత పుదుచ్చేరిలో 47 సెం.మీ వర్షపాతం నమోదైంది. విల్లుపురం జిల్లాలో 50 సెం.మీ, కడలూరులో 18 సెంటీమీటర్లు, మరకానాలో 23.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఫెంగాల్ తుఫాను గత రాత్రి తీరం దాటినప్పటికీ, మారకానాలో ఇంకా బలమైన గాలులు వీస్తున్నాయి. గాలి వేగం తగ్గలేదని సమాచారం. పుదుచ్చేరిలో మరోసారి భారీ వర్షాల కారణంగా జనజీవనం అతలాకుతలమై పుదుచ్చేరి రోడ్లన్నీ వర్షపు నీటితో జలమయమయ్యాయి. మామల్లపురం పరిసర ప్రాంతాల్లో వర్షం కురుస్తున్నప్పటికీ గాలి వేగం ఎక్కువగా ఉండడంతో విద్యుత్ సరఫరా కాలేదు. పుదుచ్చేరిలో సహాయక చర్యల కోసం ఆర్మీని పిలిచినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అన్నానగర్ పూర్తిగా నీటిలో మునిగిపోయింది. రెయిన్ బో కాలనీ ప్రాంతంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా సహాయక చర్యలు కష్టతరంగా మారాయి. బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఫెంగాల్ తుఫాను తీరం దాటిన తర్వాత, 9 ఓడరేవుల్లో తుపాను హెచ్చరికల బోనులను తగ్గించాలని సూచించింది.



నిన్న రాత్రి పుదుచ్చేరి సమీపంలో ఫెంగల్ తీరం దాటింది. గంటకు 60 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయడంతో కొన్ని చోట్ల చెట్లు నేలకూలాయి. ఈ నేపథ్యంలో పుదుచ్చేరి, తమిళనాడులోని 6 జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. బెంగాల్ తుపాను కారణంగా కడలూరులో భారీ వర్షం కారణంగా రోడ్లపై వర్షం నీరు చేరింది. ఈదురు గాలుల కారణంగా చెట్లు నేలకూలాయి, రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా భద్రతా వలయాలు కూలిపోయాయి. పుదుచ్చేరి అన్నానగర్ ప్రాంతంలో వర్షం నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**పుదుచ్చేరి, తమిళనాడులోని 6 జిల్లాలకు రెడ్ అలర్ట్**

ఫెంగాల్ తుఫాను తీరం దాటిన తర్వాత కూడా అంతర్గత జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.
చెన్నై, తిరువళ్లూరు, కారైకాల్ సహా 22 జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. బెంగాల్ తుఫాను కారణంగా ఏర్పడిన మేఘాల కారణంగా తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయి. చెన్నై, కాంచీపురం, తిరువళ్లూరు, చెంగల్పట్టు, తంజావూరు, తిరువారూర్, నాగపట్నం, మైలాడుతురై, పుదుకోట్టై జిల్లాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# కాంగ్రెస్‌తో పొత్తు లేదు



- ఢిల్లీలో ఆప్ ఒంటరి పోరు
- ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పష్టీకరన
- ఇండియా కూటమి నుంచి ఆప్ దూరం?
- ఇది పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్న విశ్లేషకులు

న్యూఢిల్లీ : రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్తో పొత్తు ఉండదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. తాము ఒంటరిగానే బరిలోకి దిగుతామని ఆదివారం వెల్లడించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్ ఇలాంటి ప్రకటన చేయడం వల్ల ఇండియా కూటమికి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లు అయ్యింది.

**ఒంటరి పోరుకు సిద్ధం! :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పొత్తులకు దూరంగా ఉంటుంది. ఒంటరి పోరుకు మేము సిద్ధం అవుతున్నాం అని విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేజ్రీవాల్ స్పష్టం చేశారు. వాస్తవానికి ఇంతకు ముందే, ఢిల్లీ ఎన్నికల్లో పొత్తు లేకుండా చేస్తామని కాంగ్రెస్ కూడా ప్రకటించింది.

**కలిసి పోటీ చేసినా నో యూజ్! :** వాస్తవానికి ఈ ఏడాది ప్రారంభంలో ఢిల్లీలో జరిగిన లోక్సభ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ రెండూ కలిసి పోటీ చేశాయి. కానీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయాయి. మొత్తం లోక్ సభ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. అలాగే ఈ ఏడాది పంజాబ్లో జరిగిన లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్తో పొత్తుపెట్టుకోవడానికి ఆప్ నిరాకరించి, 13 స్థానాల్లో ఒంటరిగా బరిలోకి దిగింది. ఇక హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇరుపార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కుదరలేదు.

**లిక్విడ్ ఎటాక్ :** శనివారం దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్లో పాదయాత్ర నిర్వహిస్తున్న కేజ్రీవాల్పై ఓ వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన సంచలనం రేపింది. మెరుపు వేగంతో స్పందించిన భద్రతా సిబ్బంది అతడిని అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ దాడిపై తాజాగా కేజ్రీవాల్ స్పందించారు. అసలు నేను చేసిన తప్పు ఏమిటి? ఢిల్లీ శాంతిభద్రతల అంశాన్ని లేవనెత్తాను. కేంద్రమంత్రి అమిత్ షా ఈ విషయంలో చర్యలు తీసుకుంటారని ఆశించాను. కానీ దానికి బదులు పాదయాత్రలో నాపైనే దాడి జరిగింది. ఓ వ్యక్తి నాపై ద్రావకం చల్లాడు. అది హానికరమైనది కావొచ్చు. అయినా మేము భయపడం. మేము ప్రజా సమస్యలను లేవనెత్తాం. మీకు వీలైతే గ్యాంగ్స్టర్లను అరెస్టు చేయించండి. అంతే కానీ, మమ్మల్ని ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారు అని మోదీ సర్కార్ను ప్రశ్నించారు.

# బంగ్లాదేశ్‌లో టెన్షన్ టెన్షన్!




- మరో ఇద్దరు సాధువులు అరెస్ట్
- పోలీసుల అదుపులో జైలులో చిన్మయ్ కృష్ణదాస్‌ను కలిసేందుకు వెళ్లిన సాధువులు
- ఆహారం ఇచ్చేందుకు వారు వెళ్లారన్న ఇస్కాన్
- ఇస్కాన్ కార్యలయంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసారని వెల్లడి

ఢాకా : బంగ్లాదేశ్లో హిందువులుసహా మైనార్టీల భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ తాత్కాలిక ప్రభుత్వం మరో ఇద్దరు సాధువులను అరెస్ట్ చేసింది. జైల్లో ఉన్న చిన్మయ్ కృష్ణదాస్కు ఆహారం ఇచ్చి వస్తుండగా సాధువులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఇస్కాన్ కోల్కతా ఉపాధ్యక్షుడు రాధారమణ్ దాస్ తెలిపారు. అంతేకాకుండా బంగ్లాదేశ్లోని ఇస్కాన్ కార్యలయంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. 'నవంబర్ 29న చత్తోగ్రామ్ జైలులో ఉన్న చిన్మయ్ కృష్ణదాస్కు ఆహారం ఇచ్చేందుకు ఆదివురు శ్యామ్ దాస్, రంగనాథ్ దాస్ వెళ్లారు. తిరిగి వస్తుండగా వాళ్లని పోలీసులు అదువులోకి తీసుకున్నారు. కృష్ణదాస్ను కలిసేందుకు వెళ్లిన పూజారి శ్యామ్దాస్ ప్రభును శుక్రవారం అక్రమంగా అరెస్టు చేశారు. అంతేకాకుండా ఇస్కాన్ కార్యాలయంను గుర్తు తెలియని దుండుగలు ధ్వంసం చేశారు. బంగ్లాదేశ్లో ఇటువంటి సంఘటనలు ఆగడం లేదు. బంగ్లాదేశ్లో ఉంటున్న హిందువుల క్షేమం కోసం ఇస్కాన్ భక్తులు ప్రార్థించాలి' అని రాధారమణ్ కోరారు. ఇదిలా ఉండగా బంగ్లాదేశ్లోని హిందువుల భద్రత కోసం డిసెంబరు 1న ప్రపంచవ్యాప్తంగా ప్రార్థనలు చేయనున్నట్లు అంతర్జాతీయ శ్రీకృష్ణ సమాజం (ఇస్కాన్) వెల్లడించింది.

**ఆర్ఎస్ఎస్ ఆందోళన :** బంగ్లాదేశ్లో హిందువులు, మైనారిటీలపై జరుగుతోన్న దాడులపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆందోళన వ్యక్తం చేసింది. వారికి భద్రత కల్పించాల్సిన మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తోందని ఆరోపించింది. హిందూ ఆధ్యాత్మికవేత్త చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు అన్యాయమని, వెంటనే ఆయన్ను విడుదల చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. హిందువులపై కొనసాగుతున్న దాడులను కట్టడి చేయాలని, భారత ప్రభుత్వం కూడా ఆ దిశగా అంతర్జాతీయ మద్దతు కూడగట్టేలా చర్యలు తీసుకోవాలని ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబాలే ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

**ఆ దాడులు వ్యవస్థీకృతమైనవి కాదు :** తమ దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దాడులు వ్యవస్థీకృతమైనవి కాదని, చెదురుమదురు ఘటనలు మాత్రమేనని ఐక్యరాజ్యసమితికి చెందిన మైనారిటీల వ్యవహారాల విభాగానికి బంగ్లాదేశ్ తెలిపింది. హిందూ ఆధ్యాత్మిక నేత చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టును వక్రీకరిస్తున్నారని, అతనిపై నిర్దిష్టమైన అభియోగాలు నమోదయ్యాయని ఐరాసలో ఢాకా రాయబారి, శాశ్వత ప్రతినిధి తారిక్ మహ్మద్ అరిఫుల్ ఇస్లాం వివరించారు. చట్టబద్ధంగానే కోర్టులో విచారణ జరుగుతోందన్నారు. జెనీవాలో నవంబరు 28, 29 తేదీల్లో నిర్వహించిన ఐరాస మైనారిటీ వ్యవహారాల విభాగ 17వ సెషన్లో ఈ మేరకు ఆయన ప్రకటన చేశారు. అంతకుముందు బంగ్లాదేశ్కు చెందిన కొన్ని స్వచ్ఛంద సంస్థలు, ఇంటర్నేషనల్ ఫోరమ్ ఫర్ సెక్యులర్ బంగ్లాదేశ్(ఐఎఫ్ఎస్బీ) ప్రతినిధులు ఆ దేశంలోని ఉద్రిక్త పరిస్థితులను సమావేశంలో వివరించారు.

# సిరియాలో రెచ్చిపోతున్న రెబల్స్



- ఓడించి తీరుతామని అసద్ వార్నింగ్
- సిరియాలో తీవ్రంగా మారుతున్న అంతర్యుద్ధం
- తిరుగుబాటుదారులు అధీనంలోకి అధిక భూభాగం
- ఉత్తర హామా ప్రావిన్స్ రోడ్లు, వంతెనలపై పట్టు

అలెప్పో : సిరియా అతిపెద్ద నగరమైన అలెప్పోలో ఎక్కువ భూభాగాన్ని తమ అధీనంలోకి తీసుకున్న వేలాదిమంది తిరుగుబాటుదారులు, మరింత లోతుగా చొచ్చుకుపోతున్నారు. నగరంలోని అసద్ పోస్టర్లను చించిపారవేస్తున్నారు. అలెప్పో సరిహద్దు ప్రావిన్సపైనా రెబల్స్ దాడులకు సిద్ధమయ్యారు. అలెప్పో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా అధీనంలోకి తీసుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ నేతృత్వంలోని సిరియన్ సైన్యం నుంచి హయత్ తహ్రీర్ అల్ షాం- హెచ్టిఎస్ రెబల్స్కు పెద్దగా ప్రతిఘటన ఎదురవడం లేదు. ఉత్తర హామా ప్రావిన్స్లోని పట్టణాలు, గ్రామాల్లో వేగంగా రెబల్స్ విస్తరిస్తున్నారు.

**ఓడించి తీరుతామని అసద్ హెచ్చరిక**

అసద్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే రష్యా, ఇరాన్, హెజ్బొల్లా ప్రస్తుతం సహకరించే పరిస్థితిలో లేనందున హెచ్టిఎస్ రెబల్స్ బలంగా మారారు. దాడులు తీవ్రమైన వేళ ప్రభుత్వ సైనికులు అలెప్పో సిటీ నుంచి యుద్ధం చేయకుండానే చిత్తగిస్తున్నారు. అయితే అలెప్పోపై భారీ వైమానిక దాడులను మాత్రం ప్రారంభించారు. త్వరలోనే బలగాలను మోహరించి ఎదురుదాడులు చేస్తామని అసద్ సైన్యం ప్రకటించింది. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులు ఎంతటి భారీ దాడులు చేసినా చివరకు వారిని ఓడించి తీరుతామని అసద్ హెచ్చరించారు. సిరియా ప్రాదేశిక సమగ్రత, స్థిరత్వాన్ని కాపాడతానని ప్రతిజ్ఞ చేశారు. బుధవారం నుంచి జరుగుతున్న సిరియా అంతర్యుద్ధంలో 300 మంది రెబల్స్, ప్రభుత్వ సైనికులు సహా 20 మంది పౌరులు చనిపోయారు.

**దూర ప్రాంతాలకు పౌరులు**

అంతర్యుద్ధం ఇప్పుడప్పుడే సమసిపోయే అవకాశాలు కనిపించకపోవడం వల్ల అలెప్పో, ఇడ్లిప్ నగరాలు నుంచి పౌరులు దూర ప్రాంతాలకు, సమీప శరణార్థి శిబిరాలకు చేరుకుంటున్నారు. డ్రోన్లు, రాకెట్లు, యుద్ధవిమానాల నుంచి ఎప్పుడు బాంబులు పడ్తాయో తెలియని పరిస్థితుల్లో ఇప్పటికే దాదావుగా 10వేల కుటుంబాలు ఆయా నగరాల నుంచి పారిపోయాయి. గత ఆరేళ్లలో సిరియాలో ఇదే అతిపెద్ద పౌర వలసలుగా అధికారులు చెబుతున్నారు.
2011లో అధ్యక్షుడు బషర్ అల్- అసద్కు వ్యతిరేకంగా ప్రజలు వీధుల్లోకి వచ్చారు. ఆ ఉద్యమాన్ని అసద్ అణచివేయడానికి ప్రయత్నించడంతో అంతర్యుద్ధం ప్రారంభమైంది. ప్రభుత్వదళాలు తిరుగుబాటుదారుల మధ్య జరిగిన పోరులో 6 లక్షల మందికి పైగా పౌరులు చనిపోయారు. నగరాలకు నగరాలే ధ్వంసమయ్యాయి. 23 లక్షల జనాభా ఉన్న అలెప్పో 2012లో రెబల్స్ వశమైంది. కానీ 2016లో రష్యా, ఇరాన్ అండతో సిరియాపై అసద్ పట్టుసాధించారు. తర్వాత అంతర్యుద్ధ తీవ్రత తగ్గింది. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్తో యుద్ధంలో ఇరాన్, హెజ్బొల్లా ఇజ్రాయెల్ వ్యవహారంలో చిక్కుకుపోయాయి. ఇదే సరైన సమయమని భావించిన తుర్కియే మద్దతున్న ఫైటర్లు సహా రెబల్స్ మళ్లీ అలెప్పోపై దాడులు చేసి అధీనంలోకి తెచ్చుకున్నారు. అసద్ నేతృత్వంలోని బలగాలు బలహీనపడుతూ పోతే రాజధాని డమాస్కస్ దిశగా తిరుగుబాటుదారులు కదులుతారని సమాచారం.

## సోనియాగాంధీ కోసం గంటపాటు

# ఫోన్ కాల్లో వేచిచూశా

- ప్రముఖ రాజకీయ నాయకురాలు నజ్మా హెప్తుల్లా
- తాజాగా విడుదలైన జీవిత చరిత్ర పుస్తకంలో వెల్లడి



ఢిల్లీ: రాజ్యసభ మాజీ డిప్యూటీ ఛైర్పర్సన్, ప్రముఖ రాజకీయ నాయకురాలు నజ్మా హెప్తుల్లా స్వీయ జీవితచరిత్ర ఇన్ పర్స్యూట్ ఆఫ్ డెమోక్రసీ: బియాండ్ పార్టీ లైన్స్ అనే పుస్తకం తాజాగా విడుదలైంది. ఇందులో ఆమె కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ కి, తనకు మధ్య జరిగిన ఓ సంఘటన గురించి పంచుకున్న విషయాలు బయటకు వచ్చాయి. అదేంటంటే..
1999లో తాను ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపీయూ) అధ్యక్షురాలిగా ఎన్నికయ్యానని ఆ విషయం తెలియజేయడానికి అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి ఫోన్ చేశానని నజ్మా హెప్తుల్లా పేర్కొన్నారు. అయితే ఆమె సిబ్బంది ఒకరు తనతో మాట్లాడి మేడం బిజీగా ఉన్నారు..లైన్లో ఉండండి అని చెప్పారని, తాను గంటపాటు ఫోన్ లైన్లో ఉన్నా సోనియా గాంధీ తనతో మాట్లాడలేదని తెలిపారు. ఈ ఘటనతో తాను తీవ్ర నిరాశకు గురయ్యానని..మళ్లీ ఆ విషయం గురించి సోనియాతో ప్రస్తావించలేదని పేర్కొన్నారు. అయితే అంతకు ముందు ఐపీయూ ప్రెసిడెంట్ పదవికి తన పేరును సిఫార్సు చేసే ముందు ఆమె తనను అభినందనలు తెలిపారని గుర్తు చేసుకున్నారు. అదే సమయంలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయికి ఫోన్ చేయగా ఆ విషయం విని ఆయన సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. భారత దేశానికి గౌరవం తెచ్చావని మెచ్చుకున్నారని తెలిపారు. 2000 సంవత్సరంలోనూ న్యూయార్క్లో జరిగిన మిలీనియం కాన్ఫరెన్స్ ఆఫ్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా సోనియా గాంధీని ఆహ్వానించగా..తాను రాలేకపోతున్నానని చివరి నిమిషంలో కబురు చేశారని అన్నారు.
కాంగ్రెస్ కోసం ఎంతో కృషి చేసిన తనలాంటి వారికి ఆ పార్టీ సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని..దాని వల్ల అగ్రనేతలు, పార్టీ శ్రేణుల మధ్య అభిప్రాయభేదాలు వచ్చాయన్నారు. పార్టీ పెద్దల సలహాలు, సూచనలను పట్టించుకునే వారు కాదని.. అందువల్లే ఎందరో రాజకీయ అనుభవజ్ఞులు కాంగ్రెస్ను వీడాల్సి వచ్చిందని రాసుకొచ్చారు. కానీ ఇందిరాగాంధీ హయాంలో పార్టీలోని ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రాధాన్యం ఉండేదని..ఆమే స్వయంగా ప్రజల్లోకి, పార్టీ నేతల్లోకి వచ్చి పరిస్థితులను తెలుసుకునేవారని గుర్తు చేసుకున్నారు.
భారత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నజ్మా హెప్తుల్లా ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ మనవరాలు. మొదట కాంగ్రెస్ నేతగా రాజకీయ జీవితం ప్రారంభించిన ఆమె 1980, 2016 మధ్య ఆరుసార్లు రాజ్యసభ సభ్యురాలిగా పని చేశారు. సోనియా గాంధీతో విభేదాలు రావడంతో 2004లో కాంగ్రెస్ను వీడి, భాజపాలో చేరారు. 2012లో భారతీయ జనతా పార్టీ (భాజపా) ఉపాధ్యక్షురాలిగా నామినేట్ అయ్యారు. 2014-2016 మధ్య కేంద్ర మంత్రిగా పనిచేసారు. మణిపుర్ గవర్నర్గా ఉన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, మహిళల హక్కులు మొదలైన విషయాల గురించి పలు పుస్తకాలు రచించారు.

# జపాన్‌కు కార్మికులు కావలెను

- తగ్గుతున్న జనాభా కారణంగా కార్మికుల కొరత
- ప్రతి ఏటా 2.88 లక్షల మంది విదేశీ కార్మికులు అవసరం
- భారతీయులు వెళ్లేందుకు వీసా నిబంధనలు సులభతరం



టోక్యో: ప్రపంచంలోని ఐదు ఆర్థిక అగ్రరాజ్యాల్లో నాలుగో అగ్రరాజ్యమైన జర్మనీకి సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త వెలుగులోకి వచ్చింది. జర్మనీ నైపుణ్యం కలిగిన కార్మికుల కొరతను ఎదుర్కొంటోంది. దీని కారణంగా, ఇమ్మిగ్రేషన్ విషయంలో చాలా దూకుడు విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉంది. దీని అర్థం జర్మనీ ప్రతి సంవత్సరం మిలియన్ల మంది వలస పౌరులకు వసతి కల్పించవలసి ఉంటుంది. భారతదేశం నుండి పెద్ద సంఖ్యలో పౌరులు జర్మనీకి వెళుతున్నందున ఈ వార్త భారతదేశానికి ఉపశమనం కలిగిస్తుంది. తాజాగా జర్మనీ కూడా వీసా నిబంధనలను సడలించడంతో భారతీయులు అక్కడికి వెళ్లేందుకు ప్రయాణం సులువుగా మారింది.
ఓ నివేదిక ప్రకారం, జర్మనీకి ప్రతి సంవత్సరం మొత్తం 2.88 లక్షల మంది కార్మికులు అవసరమవుతారు. అది బయటి నుండి అంటే వలస పౌరుల రూపంలో పొందవలసి ఉంటుంది. ఈ దేశంలో స్థిరమైన శ్రామిక శక్తి అవసరాలను తీర్చడానికి, ఇటీవలి సంవత్సరాలలో కాకుండా 2024 వరకు ప్రతి సంవత్సరం 2.88 లక్షల మంది వలస పౌరులకు వసతి కల్పించాల్సిన అవసరం ఉంది. ఇది కాకుండా, ఒక ముఖ్యమైన సంఖ్య ఏమిటంటే, కార్మికుల సంఖ్య, ముఖ్యంగా మహిళలు మరియు వృద్ధ కార్మికుల సంఖ్యలో మంచి పెరుగుదల లేకుంటే, ఈ సంఖ్య జర్మనీలో 3 లక్షల 68 వేల మంది వలసదారులకు చేరుకుంటుంది. బెర్టెల్స్మాన్ స్టిఫ్టుంగ్ నివేదిక ప్రకారం.. జర్మనీ తన శ్రామిక శక్తిపై వృద్ధాప్య జనాభా ప్రభావాన్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. దీని కోసం, ఈ దేశం ప్రతి సంవత్సరం వందలాది మంది వలసదారులను ఇక్కడికి తీసుకురావాలి, తద్వారా దేశంలో పనిచేసే సంస్థలు, కార్యాలయాలు మొదలైనవి సజావుగా నడపాలి. జర్మనీలో వలస నిబంధనలపై పెరుగుతున్న రాజకీయ చర్చ వచ్చే ఏడాది ఇక్కడ జరగనున్న సాధారణ ఎన్నికలపై పెను ప్రభావం చూపుతుందని బెర్టెల్స్మన్ స్టిఫ్టుంగ్ నివేదిక పేర్కొంది. దేశంలో ఇటీవల శరణార్థుల సంఖ్య పెరిగిపోవడంతో అక్కడి రాజకీయ పార్టీలు కఠినమైన ఇమ్మిగ్రేషన్ నిబంధనలను విధించాలని డిమాండ్ చేస్తున్నాయి.

**జనాభా మార్పు కారణంగా మారిన పరిస్థితి**

జర్మనీలో శ్రామిక శక్తి కొరత 2000 సంవత్సరం ప్రారంభంలో మొదలైంది. 2000లలో దాదాపు 6 లక్షల మంది వలసదారులు జర్మనీలోకి ప్రవేశించినప్పటికీ, ఇప్పుడు ఈ సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. జనాభా మార్పుల కారణంగా, దేశంలో జనాభాకు పెరుగుతున్న సవాళ్ల కారణంగా, రాబోయే కాలంలో వలసదారుల అవసరం ఏర్పడబోతోంది.

# ఎఫ్‌బీఐ చీఫ్‌గా కాష్ పటేల్..

**ప్రో-ఇండియా లీడర్లతో నింపేస్తున్న ట్రంప్..**



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నియామకాన్ని ప్రకటించారు. భారత మూలాలు ఉన్న కాష్ పటేల్ని ఎఫ్బీఐ డైరెక్టర్గా నియమించారు. కాష్ పటేల్ ట్రంప్కి సన్నిహిత మిత్రుడు, మాజీ జాతీయ భద్రతా సహాయకుడు. ప్రస్తుతం చీఫ్ క్రిస్టోఫర్ వ్రే స్థానంలో కాష్ పటేల్ ఎఫ్బీఐ చీఫ్ కానున్నారు. పటేల్ ఒక తెలివైన న్యాయవాది, పరిశోధకుడు మరియు అమెరికా ఫస్ట్ పోరాట యోధుడు, అవినీతిని బహిర్గతం చేయడం, న్యాయాన్ని రక్షించడం మరియు అమెరికన్ ప్రజలను రక్షించడం కోసం తన కెరీర్ను గడిపాడు అని ట్రంప్ ప్రశంసించారు. 44 ఏళ్ల కాష్ పటేల్ జాతీయ భద్రతా మండలిలో ట్రంప్కి ఉగ్రవాద నిరోధక సలహాదారుగా, తన చివరి పదవీ కాలంలో తాత్కాలిక రక్షణ కార్యదర్శికి చీఫ్ ఆఫ్ స్టాఫ్గా పనిచేశారు. డిఫెన్స్ అటార్నీగా, ఫెడరల్ ప్రాసిక్యూటర్గా, నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్గా విధులు నిర్వహించారు. కాష్ పటేల్ పూర్వీకులు తూర్పు ఆఫ్రికా నుంచి కెనడాకు అక్కడ నుంచి యూఎస్ఏకి వలస వచ్చారు. గుజరాతీ భారతీయ దంపతులకు 1980లో న్యూయార్క్ గార్డెన్ సిటీలో కాష్ పటేల్ జన్మించారు. పటేల్ తండ్రి ఏవియేషన్ కంపెనీలో ఫైనాన్షియల్ ఆఫీసర్గా పనిచేశారు. పేస్ యూనివర్సిటీ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత, పటేల్ ప్రతిష్టాత్మక లా సంస్థలో జాబ్ సంపాదించాలనుకుని విఫలమయ్యాడు. బదులుగా అతను పబ్లిక్ డిఫెండర్గా మారారు. న్యాయశాఖలో చేరడానికి ముందు మయామిలోని లోకల్ అండ్ ఫెడరరల్ కోర్టుల్లో 9 ఏళ్లు పనిచేశారు. ఆ తర్వాత ట్రంప్ సన్నిహితుడైన రెప్.డెవిడ్ నూన్స్ నేతృత్వంలోని ఇంటెలిజెన్స్ కమిటీలో సిబ్బందిగా నియమించబడ్డాడు. కాష్ పటేల్ న్యూన్స్ మోమో అని పిలిచే రచయితకు సాయం చేశాడు. ఇది ట్రంప్ ప్రచార వాలంటీర్లపై నిఘా పెట్టడానికి వారెంట్ పొందడంలో యూఎస్ జస్టిస్ డిపార్ట్మెంట్ తప్పు చేసిందని వివరించినట్లు ఫస్ట్ పోస్ట్ నివేదించింది. మోమో విడుదలపై న్యాయ శాఖ నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఈ పరిణామాలు కాష్ పటేల్ ట్రంప్ దృష్టిలో పడేలా చేశాయి. తర్వాత పటేల్ జాతీయ భద్రతా మండలిలో పనిచేయడానికి నియమించబడ్డాడు. ప్రస్తుతం ట్రంప్ గెలిస్తే, కాష్ పటేల్ కీలకమైన పొజీషన్లో ఉంటాడని తెలుస్తోంది.
ప్రస్తుతం ట్రంప్ కేబినెట్లో భారతీయ మద్దతుదారులుగా చెప్పబడుతున్న అమెరికన్లు అధికంగా ఉన్నారు. ట్రంప్ జాతీయ భద్రత సలహాదారుగా మైకెల్ వాల్జ, విదేశాంగ మంత్రిగా మార్కో రూబియో, ఆ దేశ ఇంటెలిజెన్స్ చీఫ్గా తులసీ గబ్బార్డ్ని నియమించారు. వీరంతా కూడా భారత మద్దతుదారులుగా ఉన్నారు. తాజాగా కాష్ పటేల్ కూడా ప్రో-ఇండియా వ్యక్తిగా చెప్పబడుతున్నాడు.

# నకిలీ బెయిల్‌తో పోలీసులకు బురిడీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నేరాలకు పాల్పడితే జైలుకు వెళ్లడం ఖాయమే. ఈ విషయం తెలిసీ ఎంతో మంది తప్పించుకోవచ్చనే అతి నమ్మకంతో నేరాలకు పాల్పడుతుంటారు. పోలీసులు తమదైన శైలిలో విచారించి నిందితులను కటకటాలవెనక్కి పంపిస్తుంటారు. కాగా, తాజాగా ఓ రిమాండ్ ఖైదీ ఊహించని పథకంతో జైలు నుంచి విడుదలయ్యాడు. ఆలస్యంగా తేరుకున్న అధికారులు సహనిందితుడి సహకారంతోనే బయటపడ్డట్లు తెలిసి ఆశ్చర్యపోయారు. సీసీ కెమెరాల భద్రత మధ్య గట్టి బందోబస్తు కలిగిన చంచల్‌గూడ సెంట్రల్? జైలు నుంచి ఓ ఖైదీ తెలివిగా తప్పించుకున్నాడు. నకిలీ బెయిల్ పత్రాలతో జైలు అధికారులను, పోలీసులను నమ్మించి విడుదలై వెళ్లిపోయాడు. ఈ విషయంపై డబీర్‌పురా ఠాణా సీఐ నానునాయక్ ఏమన్నారంటే.. సంతోశ్?నగర్‌కు చెందిన సుజాత్ అలీ ఖాన్ అనే యువకుడిపై నార్సింగి పోలీస్ స్టేషన్?లో నవంబర్ 2న ఓ కేసు నమోదైంది. అదే రోజు అతడిని అరెస్ట్ చేసి చంచల్‌గూడ జైలుకు తరలించగా అతడిపై మరుసటిరోజే మరో కేసు కూడా పెట్టారు. కాగా, సుజాత్ అలీ ఖాన్‌కు మొదటి కేసులో రాజేంద్రనగర్ కోర్టు నుంచి బెయిల్ ఉత్తర్వులు వచ్చినట్లు జైలు అధికారులకు ఇచ్చారు. అతడిపై మరో కేసు ఉండటంతో విడుదల చేయడం సాధ్యం కాలేదు. ఈ నేపథ్యంలో నవంబర్ 26న రెండో కేసులోనూ బెయిల్ మంజూరైనట్లుగా జైలు అధికారులకు పత్రాలు అందజేశారు. అయితే ఆన్‌లైన్‌లో రావాల్సిన బెయిల్ ఉత్తర్వులు రాకపోవడంతో వారంట్లు తనిఖీ చేయగా, రెండో బెయిల్ ఉత్తర్వులు నకిలీవని తేలింది. జైలులోని మరో నిందితుడి సహాయంతో నకిలీ బెయిల్ వ్యవహారం నడిపించినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విచారణ ఖైదీలకు ఎలాంటి బాధ్యతలను ఇవ్వకూడదని జైళ్ల శాఖ నిబంధనలు ఉన్నా దానిని అతిక్రమించినట్లు తెలుస్తోంది. అండర్ ట్రయల్ ఖైదీలకు జైళ్ల కర్మాగారాల్లోనూ ఎలాంటి పనులు అప్పగించకూడదు. ఓ విచారణ ఖైదీకి కీలకమైన బెయిల్ విభాగంలో బాధ్యతలను అప్పగించడం, అతడి సహకారంతోనే సుజాత్ అలీ ఖాన్ బయటపడినట్లు సమాచారం. నకిలీ బెయిల్ ఉత్తర్వులతో ఖైదీ విడుదల కావడంపై డబీర్??పురా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




కేసుకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# లగచర్లలో భూ సేకరణ

- నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం
- ఫార్మా విలేజ్ స్థానంలో మల్టిపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌కు సర్కార్ ప్రణాళిక

తెలంగాణ బ్యూరోప్రతినిధి: లగచర్ల లో భూ సేకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం మరో నోటిఫికేషన్ విడుదల చేసింది. లగచర్లలో మల్టిపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణపై రేవంత్ రెడ్డి సర్కార్ దృష్టి సారించింది. లగచర్లలో మొత్తం 497 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం బహిరంగ ప్రకటనను వికారాబాద్ జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. లఘచర్లలో 110.32 ఎకరాలు, పోలేపల్లి గ్రామంలో 71.89 ఎకరాల భూ సేకరణకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేశారు. తాజాగా దూద్యాల మండలంలో మరో 497 ఎకరాల భూసేకరణకు ఆదివారం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. లగచర్ల, పోలేపల్లిలో ఫార్మా విలేజ్ భూ సేకరణ కోసం గత ఆగస్టులో ఇచ్చిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం వాపస్ తీసుకుంది. ఆ స్థానంలో మల్టి పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సర్కార్ నిర్ణయం తీసుకుంది. కాగా వికారాబాద్ జిల్లా లగుచర్ల, పోలేపల్లి, హకీంపేట పరిధిలో ఫార్మా విలేజ్ స్థానంలో మల్టిపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌కు సర్కార్ ప్రణాళికను రూపొందిస్తోంది. ఈ మేరకు మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు కోసం భూమిని సమీకరించనున్నట్లు నోటిఫికేషన్‌లో తెలియజేసింది. వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలం లగచర్లలో 110.32 ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్ విడుదలైంది. జిల్లాలో భూసేకరణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన కొత్త నోటిఫికేషన్‌లో పలు జాగ్రత్తలు తీసుకుంది. భూములు ఇచ్చేందుకు ఆసక్తిగా ఉన్న రైతుల నుంచి మొదట భూసేకరణ చేస్తామని తెలిపారు. సర్వే నెంబర్, రైతు పేరుతో సహా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. బలవంతంగా భూములు లాక్కోబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం రద్దు చేసింది. ఆ స్థానంలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కుకు ప్లాన్ చేస్తోంది. ప్రజల అంగీకారంతోనే భూసేకరణ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. వికారాబాద్ జిల్లా లగుచర్ల, పోలేపల్లి, హకీంపేట పరిధిలో ఫార్మా విలేజ్ స్థానంలో మల్టిపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌కు సర్కార్ ప్రణాళికను రూపొందిస్తోంది. ఈ మేరకు మల్టిపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు కోసం భూమిని సేకరించనున్నట్లు నోటిఫికేషన్‌లో తెలియజేసింది. వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలం లగచర్లలో 110.32 ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్ విడుదలైంది. అలాగే పోలేపల్లి గ్రామంలో 71.89 ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. భూసేకరణ చట్టం 2013 సెక్షన్ 11 ప్రకారం నోటిఫికేషన్‌ను వికారాబాద్ జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఆ మేరకు బహిరంగ ప్రకటన విడుదలైంది. భూములు ఇచ్చేందుకు ఆసక్తిగా ఉన్న రైతుల నుంచి మొదట భూసేకరణ చేయనుంది. సర్వే నంబర్, రైతు పేరుతో సహా భూ సేకరణ నోటిఫికేషన్ విడుదల చేసింది. లగచర్ల, పోలేపల్లిలో ఫార్మా విలేజ్ భూసేకరణ కోసం గత ఆగస్టులో ఇచ్చిన ఇచ్చిన నోటిఫికేషన్ ప్రభుత్వం వాపస్ తీసుకున్న విషయం తెలిసిందే. ఆ స్థానంలో మల్టి పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌కు ప్లాన్‌ను సిద్ధం చేసింది. ప్రజల అంగీకారంతోనే భూ సేకరణ చేస్తామని.. బలవంతంగా భూములు లాక్కోమని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా.. లగచర్ల, పోలేపల్లిలో ఫార్మా విలేజ్ భూసేకరణ కోసం గత ఆగస్టులో ఇచ్చిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు శుక్రవారం వికారాబాద్ కలెక్టర్ ప్రకటనను విడుదల చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం వచ్చిన జిల్లా కలెక్టర్‌పై గ్రామస్థులు దాడి చేయడం ఎంతటి చర్చకు దారి తీసిందో అందరికీ తెలిసిందే. ఈ దాడికి సంబంధించి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహా 28 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే పోలీసుల చర్యలపై గ్రామస్థులు ఢిల్లీకి వెళ్లి మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కమిషన్ బృందాలు రాష్ట్రానికి వచ్చి విచారణ జరిపింది. ఈ క్రమంలో ఫార్మా విలేజ్ నిర్ణయంపై సర్కార్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. దాని స్థానంలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్‌ను రిలీజ్ చేసింది




# బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే

- కాంగ్రెస్ గ్యారంటీల గారడీ
- 6 అబద్ధాలు 66 మోసాల పేరుతో బీజేపీ ఛార్జ్‌షీట్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ గ్యారంటీల గారడీ.. 6 అబద్ధాలు 66 మోసాల పేరుతో భాజపా ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. "కాంగ్రెస్ పార్టీ అలవికానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఈ ఏడాదిలో నెరవేర్చలేదు. వందరోజుల్లో నెరవేరుస్తామన్న హామీలు ఏడాది గడిచినా పూర్తి చేయలేదు. ప్రజా సమస్యలు పరిష్కరించని ఈ ప్రభుత్వం విజయోత్సవాలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలను చూసి ప్రజలు నివ్వెరపోతున్నారు. గతేడాది డిసెంబర్ 9న అందరికీ రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. ఏడాది గడిచినా రుణమాఫీ అందరికీ పూర్తి కాలేదు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఈ ప్రభుత్వం ఒక్కసారి కూడా రైతుభరోసా ఇవ్వలేదు. ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైంది. పదేళ్లపాటు నియంతృత్వపాలన, కుటుంబపాలన, అవినీతి పాలన సాగించింది. నిరంకుశ, అవినీతి పాలనను పదేళ్ల తర్వాత ప్రజలు గద్దె దించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడా లేదు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## కాంగ్రెస్ పాలనలో అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్లు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ పాలనలో అరెస్టులు, ఆంక్షలు, బూటకపు ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్లు అశాంతి రేపుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది విజయోత్సవాలను నిర్వహిస్తుంటే ఈ పద్ధతి ఏంటని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. అన్ని వర్గాలను మోసగించి 6 గ్యారంటీలను అటకెక్కించారనని మండిపడ్డారు. ఏడో గ్యారంటీ ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొట్టి.. దానికీ తూట్లు పొడిచారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

## పాలమూరు ప్రజలు మళ్లీ వలస పోయే పరిస్థితి తేవొద్దు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పరిశ్రమల కోసం లగచర్లలో ఎప్పుడో భూములు గుర్తించామని బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు కొత్తగా భూములు తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు పచ్చగానే ఉందని.. ఇప్పుడు వలసలు లేవని పేర్కొన్నారు. ప్రజలు మళ్లీ వలస పోయే పరిస్థితి తేవొద్దన్నారు. "రూ.7,500 కోట్ల రైతుబంధు ఇవ్వలేక చేతులెత్తేశారు.. వారికి రూ.30 వేల కోట్ల బోనస్ ఎలా ఇస్తారు? రైతుబంధు ఎగవేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఎంత మందికి బోనస్ ఇచ్చారు? కేసీఆర్ హయాంలో ఎన్‌కౌంటర్లు అనేవే లేవు. వాటిని మళ్లీ ఎందుకు పునరుద్ధరించారు?" అని నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం

నిరసన వ్యక్తం చేసిన మాలమహానాడు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా ఆందోళన ప్రదర్శన నిర్వహించిన మాలమహానాడు కార్యకర్తలు. ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమం లో సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్. వి. ఎల్. రాజు. తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు జె. ఎన్. రావు లు మాట్లాడుతూ.. వర్గీకరణ కు వ్యతిరేకంగా జరుగుతున్న మాలల ఉద్యమం ను పక్కదారి పట్టించడానికి కాంగ్రెస్ మాల మ్మెల్యే లు ద్వారా సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు చేసారని ఆరోపణలు చేసారు. వర్గీకరణ. క్రిమిలేయర్ అమలు చేయడం ద్వారా మాలలను అణిచివేయడానికి కాంగ్రెస్. బీజేపీ సర్కార్ లు పూ నుకున్నాయని ఆరోపణలు చేసారు.తెలంగాణ లోని 22 మాల. మాల ఉపకులాలకు అన్ని రంగాల్లో విద్యా. ఉపాధి. ఉద్యోగ. ఆర్థిక. రాజకీయ. జీవన సామాజిక రంగాల్లో తీవ్రంగా అన్యాయం జరిగిందన్నారు. ఇప్పుడు వర్గీకరణ తో మాలల బౌషత్ ను దెబ్బతీయడానికి మనువాద పాలకులు చేస్తున్న చర్యలు కుట్రలు పైన పెద్ద ఎత్తున పోరాటం చేయకపోతే మాలలకు బానిసత్వం తప్పదన్నారు. ఈ కార్యక్రమం లో మాలమహానాడు మహిళా జాతీయ అధ్యక్షురాలు రోజాలీలా.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అర్ల రమేష్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవేందరరావు. మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్. పద్మ. గ్రేటర్ అధ్యక్షురాలు భూపల్లి హేమలత.తదితరులు పాల్గొన్నారు.


## జ్యుడీషియల్ ఆఫీసర్ల పదవీ విరమణ వయసు పెంపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని న్యాయశాఖ జ్యూడిషియల్ ఆఫీసర్ల( న్యాయాధికారులు ) పదవీ విరమణ వయసును పెంపు చేస్తూ ప్రభుత్వ జీవో ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ తెలిపారు. ఇప్పటివరకు పదవి విరమణ వయసు 60 సంవత్సరాలు కాగా, ఒక సంవత్సరం పెంచి పదవీ విరమణ వయసును 61 గా జీవో జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఉత్తర్వులు 1-11-2024 నుండి అమల్లోకి వస్తాయని తెలిపారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవం నిధుల సేకరణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :సాయి దాబ్ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకొని నిధుల సేకరణకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కుమార్ విశ్వజిత్ తెలియజేశారు. ఏపీ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్, విజయవాడ ప్రత్యేక ఆదేశాల ప్రకారం అన్ని శాఖల అధిపతులు జిల్లా కలెక్టర్లు తమ శాఖలకు చెందిన వాహనాలు, కిరాయి వాహనాలను విజయవాడలోని సైనిక్ వెల్ఫేర్ కార్యాలయం వద్ద ఉంచాలని ఆయన కోరారు. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సైనిక వెల్ఫేర్ డైరెక్టర్ 2024 సంవత్సరానికి సాయుధ దళాల పతాక దినోత్సవం డిసెంబర్ 7 వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన టోకెన్ స్టిక్కర్లు కార్ ఫ్లాగ్లు అందించేందుకు వీలైనన్ని ఎక్కువ వాహనాలను ఉంచడానికి సంబంధిత అధికారులు అందరికీ తగిన సూచనలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. విజయవాడలోని ఏపీ సైనిక్ వెల్ఫేర్ సంబంధిత జిల్లాల జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారులు డిసెంబర్ 7న జెండా దినోత్సవం రోజున ఫ్లాగ్ డే కలెక్షన్ల పెంపు కొరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు.

## బీసీసీఐ అవార్డుకు ఎంపికైన ఓరుగంటి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:హైదరాబాద్‌లో ప్రసిద్ధి చెందిన ఉత్తమ సాఫ్ట్‌వేర్ శిక్షణ నైపుణ్యాభివృద్ధి కేంద్రం, లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ బీసీసీఐ (బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) ద2024 సంవత్సరానికి గాను ఉత్తమ సలహాదారుగా ఎంపిక య్యారు. బీసీసీఐ, టి-హబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపి ఈటెల రాజేందర్ ఈ అవార్డును అందజేశారు. బిసిసిఐ అత్యుత్తమ పనితీరు కనబరిచిన వ్యవస్థాపకులను గుర్తించి, వెనుకబడిన తరగతుల్లో వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి మరియు యువకులు, మహిళలు మరియు రాబోయే పారిశ్రామికవేత్తలకు మద్దతుగా వార్షిక అవార్డులను అందజేస్తోంది. ఈ వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీ మధుసూధనాచారి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు డాక్టర్ డి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఐఏఎస్ అధికారులు నరహరి, రిటైర్డ్ అయ్యే అధికారి చిరంజీవులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. గత 9 సంవత్సరాలలో లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ భారతదేశం అంతటా 30,000 మందికి పైగా విద్యార్థులను మార్గదర్శకత్వం చేయడంలో రూపొందించడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించారు. భారతదేశం మరియు విదేశాలలో వివిధ పరిశ్రమలలో వారి ఉద్యోగాలను పొందడానికి అవసరమైన ఉపాధి నైపుణ్యాలను అందించడం జరిగింది. 2024 సంవత్సరానికి గాను బెస్ట్ మెంటర్ అవార్డుకు ఎంపిక చేసినందుకు బి ఐ సి సి ఐ జ్యూరీకి మరియు కమిటీకి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు హైదరాబాద్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేషన్ సెంటర్ టి-హబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను అందించినందుకు ఈటెల రాజేందర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. విద్య ఉద్యోగావకాశాలలో మార్గనిర్దేశనం కోసం ఎవరైనా విద్యార్థులు ఉద్యోగ ఆశావాదులు కొంపల్లి లోని లాస్య ఇన్ఫోటెక్ ను సంప్రదించగలరు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు 9849577637 / 7330666881 సంప్రదించాలని కోరారు.

# తెలంగాణ ఇరిగేషన్ ఏఈఈ నిఖేష్ కుమార్‌కు 14 రోజుల రిమాండ్

ఆయన నివాసాల్లో జరిపిన సోదాల్లో భారీగా అక్రమాస్తుల గుర్తింపు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గండిపేట మండలం పీరంచెరువు పెబెల్‌సిటీ గేటెడ్ కమ్యూనిటీలోని నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నిఖేశ్ కుమార్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిశాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నిఖేష్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. ఈ రోజు ఉదయం 6 గంటలకు న్యాయమూర్తి నివాసంలో హాజరుపర్చారు. ఈ క్రమంలో నిఖేశ్ కూమార్‌కు జడ్జి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించారు. అనంతరం ఏసీబీ అధికారులు ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఏసీబీ అధికారుల సోదాల్లో నమ్మలేని నిజాలు బయటపడ్డాయి. నిఖేష్ కుమార్ ఇంటితో పాటు బంధువులు, సన్నిహితుల ఇళ్లు మొత్తం 20 వేర్వేరు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.దాదాపు రూ. 200 కోట్లకు పైగా విలువగల ఆస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. నిఖేశ్ కుమార్‌కు కొల్లూరులో 15 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. మొయినాబాద్‌లో మూడు ఫాంహౌజ్‌లు, మూడు విలాసవంతమైన విల్లాలు ఉన్నాయి. తన ఎస్బీఐ అకౌంట్ ద్వారా నిఖేష్ కుమార్ కోట్ల రూపాయల లావాదేవీలు జరిపాడు. అనేక మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులతో నిఖేష్ కుమార్‌కు మంచి సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. ఆరు నెలల క్రితం లంచం తీసుకుంటూ నిఖేష్ కుమార్ పట్టుబడ్డాడు. అతని వద్ద ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఏసీబీ రైడ్ చేసింది. ఆ సమయంలో రూ. 100 కోట్లకు పైగా విలువ చేసే అక్రమాస్తులు బయటపడ్డాయి. అప్పుడు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు అధికారులు. 2 నెలల తర్వాత బెయిల్‌పై జైలు నుంచి బయటికొచ్చాడు. అప్పటి కేసులో మళ్లీ తాజాగా తీగ లాగారు. దీంతో కళ్లు తేరేసే రీతిలో అక్రమాస్తులు బయటపడ్డాయి. తాజాగా మరోసారి ఆయన్ను అరెస్ట్ చేసి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. గండిపేట చెరువు అక్రమ నిర్మాణాలలో నిఖేష్ పాత్ర ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అలాగే.. బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చాడు. నిఖేష్ కుమార్ గండిపేట ఇరిగేషన్ ఏఈఈగా పనిచేశాడు. ఈ క్రమంలో ఉస్మాన్ సాగర్ (గండిపేట) చెరువును కాపాడాల్సిన నిఖేష్.. నిర్మాణాలకు అనుమతి ఇచ్చాడు. చెరువు, ఎఫ్టీఎల్ బఫర్‌లను కబ్జా చేస్తుంటే చూసి చూడనట్టు వదిలిపెట్టాడు. కోకాపేట, గండిపేట, నార్సింగ్, మంచి రేవుల అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇచ్చాడు. ఈ ప్రాంతంలో బుల్కాపూర్ నాళా, మూసి పరిధిలో అపార్ట్మెంట్, విల్లాలు అనుమతి ఇచ్చాడు. నిఖేష్ ప్రముఖ కంపెనీలకు అనుమతి ఇచ్చి షేర్లు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు..

# ఎయిడ్స్ మహమ్మారిపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలి


- ఏపీ శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్. ఏ. సిరి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :ప్రపంచ వ్యాప్తంగా 2030 నాటికి హెచ్ఐవీని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఏపీ శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్. ఏ. సిరి తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్. ఏ. సిరి మాట్లాడుతూ రాష్ట్రంలో హెచ్ఐవీ వైరస్ బారిన పడే వారిలో యువత ఎక్కువగా ఉంటున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. ఎయిడ్స్ మహమ్మారిపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. "టేక్ ది రైట్స్ పాత్" అనే నినాదంతో ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో దాదాపు 3 లక్షల 25 వేల మందికి హెచ్ఐవీ ఉన్నట్లు అంచనాలు ఉన్నాయన్నారు. ఇందులో 2 లక్షల 75 వేల మంది మాత్రమే చికిత్స తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో యువతకు 50 కి.మీ. కన్నా తక్కువ దూరంలో లింక్ ఏఆర్‌టీ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల వీడియోలు ద్వారా చిన్న చిన్న నాటికల ద్వారా, రైల్వే స్టేషన్లో బస్టాండ్ లో ఉన్న టెలివిజన్లో మరియు రేడియో జంగిల్ ద్వారా కళా జాతర ప్రోగ్రామ్స్ ద్వారా ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతున్నామన్నారు. హెచ్ఐవి బారిన పడినవారు సక్రమమైన పద్ధతిలో మందులు వాడుతూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవలసిందిగా కోరడం జరిగింది.. ఏపీ శాక్స్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సరస్వతి మాట్లాడుతూ హెచ్ఐవి నిర్మూలన మన అందరి బాధ్యత అని, అది అవగాహనతోనే సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల్లో మనోధైర్యం వస్తుందన్నారు. సమాజం వీరిని అక్కున చేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హెచ్ఐవీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.కార్యక్రమంలో జేడీలు డాక్టర్. టి. మంజుల, డాక్టర్. కామేశ్వర్ ప్రసాద్, డాక్టర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ డా. చక్రవర్తి, అడిషనల్ డీఎం అండ్ హెచ్వో డా. జే. ఉషారాణి, కోఆర్డినేటర్ డా.రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. పద్మావతి, డాక్టర్. సమరం తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ గ్రౌండ్ నుంచి తుమ్మల పల్లి కళా క్షేత్రం వరకు ఎయిడ్స్ అవగాహనపై అనేక నినాదాలు ఇస్తూ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఏపీ శాక్స్ ఆధ్వర్యంలో విభిన్న విభాగాలలో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభను కనపరిచిన వారిని అభినందిస్తూ సర్టిఫికేట్, మెమొంటోలను అందించడం జరిగింది. తదుపరి వినూత్న రీతిలో సోషల్ మీడియా లో ఫ్లాస్మాబ్స్ ద్వారా అవగాహన కల్పించడానికి యువత ముందుకు రావడంతో వారిని అభినందిస్తూ మెమొంటోలు, సర్టిఫికెట్లు అందించారు.



# రాజమన్నార్ స్వామి అలంకారంలో సిరులతల్లి దర్శనం




తిరుపతిః తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన ఆదివారం (డిసెంబర్ 1న) ఉదయం కల్పవృక్ష వాహనంపై శ్రీ రాజగోపాల స్వామివారి అలంకారంలో చంద్రకోలు, దండం ధరించి అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు.కల్పవృక్ష వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల గోష్టితో అమ్మవారిని కీర్తించారు. మంగళ వాయిద్యాల నడుమ, చిరుజల్లుల మధ్య పద్మావతి అమ్మవారి కల్పవృక్ష వాహనసేవ కోలాహలంగా జరిగింది.పాల కడలిని అమృతం కోసం మథించిన సమయంలో లక్ష్మీదేవికి తోబుట్టువైంది కల్పవృక్షం. ఆకలిదప్పుల్ని తొలగించి, పూర్వ జన్మస్మరణను ప్రసాదించనుంది ఉదార దేవతావృక్షం కల్పవృక్షం అన్ని కోరికలనూ తీరుస్తుంది. ఆ అమ్మవారి పాదాలు కల్పతరువు చిగురును తలపిస్తున్నాయని తెలుగు వాగ్గేయ కారుడు అన్నమయ్య కీర్తించాడు. కోరిన కోర్కెలను తీర్చే కల్పవృక్షంపై విహరిస్తున్న అలమేలుమంగ ఆశ్రిత భక్తులకు లేముల్ని తొలగించే పరిపూర్ణశక్తిగా దర్శన మిచ్చారు. అమ్మవారి కల్పవృక్షం వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామల రావు, జేఈవో వీరబ్రహ్మం, ఆల య డెప్యూటీ ఈవో గోవింద రాజన్, అర్చకు లు బాబుస్వామి, ఇతర అధికారులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ పద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలు మూడో రోజు శనివారం సాయంత్రం సింహ వాహ నంపై దర్శనమిచ్చారు. సేవ విశిష్టతను తెలుసుకుందాం. శీఘ్ర గమనానికి, సింహం పరాక్రమానికి, వాహన శక్తికి ప్రతీకగా అమ్మ వారు సింహ వాహనంపై ఊరేగుతూ భక్తుల ను కనికరించారు.కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ స్వామి అలంకారంలో సిరులతల్లి చంద్రకోలు, దండం ధరించి భక్తు లకు అభయమిచ్చారు. అమ్మవారి కల్పవృక్ష వాహనసేవలో పలు రాష్ట్రల నుంచి విచ్చేసిన కళాబృందాలు అద్భుత ప్రదర్శనలు ఇచ్చాయి. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 10 కళాబృందాలు, 238 మంది కళాకారులు పాల్గొని తమ సంగీత నృత్య ప్రదర్శనలతో అలరించారు.

## ఎయిడ్స్ నిర్మూలన పోరాటాన్ని

# ముందుకు తీసుకెళ్దాం

- ఏపీలో 3.25 లక్షల మంది హెచ్ఐవీ బాధితులు
- సోషల్ మీడియా లో ఏపీ సీఎం చంద్రబాబు స్పందన



అమరావతిః డిసెంబరు 1 వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు.' 'ఆనాడు నిశ్శబ్దాన్ని ఛేదిద్దాం అని మొదలుపెట్టిన ప్రస్థానాన్ని.2030 నాటికి ఎయిడ్స్ మ హమ్మారిని అంతం చేద్దాం అనే సంకల్పం వరకు ముందుకు తీసుకెళ్లాలి. ఏపీలో 3.25 లక్షల మంది హెచ్ఐవీ బాధితులు ఉన్నారని అం చ నా . య ు వ త లో అత్యధిక కేసులు నమోదవుతున్నాయి. ప్రజల్లో చైత న్యం,అందుబాటులో చికిత్స,50కి.మీ పరిధిలోని ఏఆర్టీ కేంద్రాలతో అనుసంధా నం.ఎయిడ్స్ నియం త్ర ణలో ఇవి కీలక అంశాలు. కళంకం లేని ప్రపంచం దిశగా మన సంకల్పాన్ని పునరుద్ధరించుకుం దా ం.ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం,హుందాతనం అందించేందుకు కృషి చేద్దాం"అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# బెజవాడ దుర్గగుడి మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష

- 'ప్రసాద్' పథకం నిధుల సాధనే లక్ష్యం
- దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి



విజయవాడ: కనకదుర్గమ్మ ఆలయ అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం నుంచి తీర్థయాత్ర స్థలాల పునరుజ్జీవనం-ఆధ్యాత్మిక వృద్ధి లక్ష్యంగా నిర్దేశించిన 'ప్రసాద్ పథకం' కింద నిధులు ఏ విధంగా పొందాలనే అంశంపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి సమీక్ష నిర్వహించారు. స్థానిక ఎంపీ కేశినేని చిన్ని, దేవాదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, దేవస్థానం ఈవో కేఎస్ రామారావు ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.సనాతన ధర్మాన్ని పాటిస్తూ, ఆగమ శాస్త్రాలు, వైదిక ఆచారాల ఆధారంగా మాస్టర్‌ప్లాన్‌లోని అంశాలపై చర్చించారు. ప్రసాద్ పథకం నియమ నిబంధనలు మారుతున్నాయని, అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు, ప్రతిపాదనలు తయారీపై తగిన సూచనలు చేశారు. దేవాదాయ, పర్యాటక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రణాళికలు రూపొందించినప్పుడే కేంద్రం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం ఉంటుందని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. గతంలో పాలకులు వైదిక సంప్రదాయాలు, ఆగమ శాస్త్ర విధానాలను పాటించలేదని, తమ ప్రభుత్వం ఆ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ఖచ్చితంగా పాటిస్తుందని మంత్రి ఆనం చెప్పారు. భక్తులు ఎక్కువ సమయం క్యూ లైన్లో నిల్చునే పరిస్థితులు లేకుండా నిరీక్షణ గదులు నిర్మించాలని సూచించారు. వచ్చే వందేళ్లకు భక్తుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలని పేర్కొన్నారు.

# జార్ఖండ్ పీఠంపై మళ్లీ

# గిరిపుత్రుడు

## ఆరోపణలెన్నొచ్చినా... జైలుకెళ్లినా...
## హేమంత్ సొరేన్‌నే నమ్మిన జనం



'కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు.. బండ్లు ఓడలు.. ఓడలు బండ్లుగా మారుతాయి' అనే సామెత జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ విషయంలో అక్షర సత్యమైంది. ఏడాది క్రితం మనీ లాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్ జైలు పాలయ్యారు. ఐదు నెలల అనంతరం జైలు నుంచి విడుదలయిన ఆయన, మళ్లీ సీఎం పగ్గాలు చేపట్టారు  తాజాగా జరిగిన జార్ఖండ్ ఎన్నికల ఫలితాల్లో హేమంత్ సోరెన్ పార్టీ జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) అత్యధిక స్థానాల్ని కైవసం చేసుకోవటంతో హేమంత్ సోరెన్ సీఎంగా నాలుగాసారి బాధ్యతలు చేపట్టారు . ఝార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత, హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణం చేయించారు.  హేమంత్ సోరెన్ గురించి మరికొన్ని వివరాలలోకి వెళితే

సోరెన్ బీహార్ రంగర్హ్ జిల్లాలోని నెమారా గ్రామంలో రూపీ, శిబు సోరెన్ ఆదివాసీ దంపతులకు  జన్మించాడు. ఇతని తండ్రి శిబు సోరెన్ జార్ఖండ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశాడు. ఇతనికి ఇద్దరు సోదరులు దుర్గా సోరెన్, బసంత్ సోరెన్ ఒక సోదరి అంజలి సోరెన్ ఉన్నారు. సోరెన్బీహార్లోని పాట్నా హై స్కూల్ నుండి ఇంటర్మీడియట్ చదువు పూర్తి చేసాడు. ఎన్నికలు కమిషన్ కు సమర్పించిన అఫిడవిట్ ప్రకారం సోరెన్ మెకానికల్ ఇంజినీరింగ్ చదువు అసంపూర్ణంగా వదిలేసాడు  2009 జూన్ 4 నుండి 2010 జనవరి వరకు సోరెన్ రాజ్యసభ సభ్యునిగా ఉన్నాడు. ఆ తరువాత 2013లో జార్ఖండ్ ఉప ముఖ్యమంత్రిగా పనిచేసాడు

**నాలుగోసారి సీఎంగా హేమంత్ ప్రమాణం :** హేమంత్ సోరెన్ను జార్ఖండ్ ముఖ్యమంత్రిగా మొదటిసారి 2013 జులై 13 నుండి 2014 డిసెంబరు 28 వరకు పనిచేసారు. రెండవసారి ముఖ్యమంత్రిగా 2019 డిసెంబరు 29 నుండి పనిచేసే కాలంలో మనీ లాండరింగ్ ఆరోపణలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు  అరెస్టు చేసిన తర్వాత 2024 జనవరి 31న ఝార్ఖండ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసారు. తిరిగి హేమంత్ సోరెన్ 2024 జూన్ 28న బెయిలుపై బయటికి వచ్చి తిరిగి 2024 జులై 4న మూడవసారి జార్ఖండ్ ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు స్వీకరించారు. . ఈ ఏడాది ప్రారంభంలో భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అధికారులు హేమంత్ సోరెన్ను అరెస్టు చేశారు. ఆ తర్వాత సీఎం పదవికి రాజీనామా చేశారు హేమంత్.  హేమంత్ సోరెన్–  తాజాగా నాలుగో సారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు

## ఏడాది క్రితం జైలు పాలైన సోరెన్



ఈ ఏడాది జనవరిలో భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్ను ఈడీ అరెస్ట్ చేసింది. ఆయన స్థానంలో తొలుత  సోరెన్ భార్య కల్పనా సోరెన్ను ముఖ్యమంత్రిని చేస్తారని ఊహాగానాలొచ్చాయి. దీనిపై సోరెన్ కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. సోరెన్ సతీమణి కల్పనా సోరెన్ను ముఖ్యమంత్రిని చేసేందుకు తాను వ్యతిరేకమంటూ సోరెన్ తోటికోడలు సీతా సోరెన్తో పాటు ఇతర కుటుంబసభ్యులు విభేధించారు. బీజేపీలో చేరారు. దీంతో  ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) సీనియర్ నేత, రవాణాశాఖ మంత్రి చంపై సోరెన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత తన భర్తను అన్యాయంగా అరెస్ట్ చేశారంటూ ప్రతిపక్షాలతో కలిసి  హేమంత్ సోరెన్ కల్పనా సోరెన్ కేంద్రంపై తిరుగుబాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను చేపట్టారు.



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం పార్టీ భారీ విజయం సాధించింది. రాష్ట్రంలో 81 స్థానాలుండగా, జేఎంఎం 34 చోట్ల విజయం సాధించింది. భారతీయ జనతా పార్టీ 21 సీట్లు, కాంగ్రెస్ 16 సీట్లు, ఆర్జేడీ 4 సీట్లు సొంతం చేసుకున్నాయి. సీపీఐ (ఎంఎల్) రెండు, ఏజేఎస్యూపీ, లోక్ జనశక్తిపార్టీ (రాం విలాస్), జేఎల్కేఎం, జేడీయూ చెరో ఒక స్థానం చొప్పున గెలుచుకున్నాయి. దాంతో జేఎంఎం నేతృత్వంలోని కూటమి రాష్ట్రంలో తాజాగా కొలువుదీరింది.

**ఇండియా కూటమి నేతలు :** హాజరుహేమంత్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, బంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సమాజ్వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ సహా తదితర ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు




**జైలు నుంచి విడుదలై :** హేమంత్ సోరెన్ అరెస్ట్ అయిన  ఐదు నెలల తర్వాత ఈ ఏడాది జూన్లో జార్ఖండ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రాథమికంగా విచారణలో నిర్ధోషిగా పరిగణించింది. ఇలాంటి నేరానికి పాల్పడే అవకాశం లేదని కోర్టు పేర్కొంది. దీంతో దాదాపు 5 నెలల అనంతరం జైలు నుంచి బయటకు వచ్చారు.  తనను తప్పుడుగా ఇరికించారని.. రాజకీయ నేతలు, సామాజిక కార్యకర్తల గొంతు నొక్కుతున్నారని.. జైలు నుంచి విడుదలైన అనంతరం హేమంత్ ఆరోపించారు.

**సవాళ్లు ఎదురైనా :** భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో హేమంత్ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసిన తర్వాత పార్టీ ఐక్యత దెబ్బతింది. హేమంత్ సోరెన్ రాకతో చంపై సోరెన్ సీఎం పదవికి రాజీనామా చేశారు. హేమంత్ సోరెన్ మరో మారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. దీన్ని జీర్ణించుకోలేని చంపై సోరెన్ జేఎంఎంకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు.  హేమంత్ సోరెన్ కాంగ్రెస్తో పాటు మిత్రపక్షాలతో కలిసి కూటమిగా ఏర్పడ్డారు. కల్పనా సోరెన్ ఒక్కరే 200పై చీలూకు ఎన్నికల ప్రచారాలతో హోరెత్తించారు. ఇన్ని సవాళ్లు  ఎదురైనప్పటికీ కల్పన పార్టీని ఐక్యంగా ఉంచడంలో విజయం సాధించారు. ఈ ప్రభావం వల్ల ఆ పార్టీకి గతంలో కంటే అధికంగా సీట్లు వచ్చాయి.

## 'హెలికాప్టర్ మేడమ్'

గండేయ అసెంబ్లీ స్థానం నుంచి కల్పన విజయం సాధించారు. ఎన్నికల ప్రచారంలో కల్పనను బయటి వ్యక్తిగా చిత్రీకరించడానికి 'హెలికాప్టర్ మేడమ్' అంటూ కల్పనా సోరెన్ను బీజేపీ విమర్శించింది. అయితే దీనివలన ప్రతిపక్షం ఏమీ ప్రయోజనం పొందకపోగా కల్పనకు జనం మద్దతు లభించింది. జేఎంఎం తిరిగి అధికారంలోకి రావడంలో గిరిజనులు కీలకపాత్ర పోషించారు. హేమంత్ సోరెన్ అరెస్టును భావోద్వేగ సమస్యగా మార్చి, గిరిజన సమాజాన్ని తనవైపు తిప్పుకోవడంలో జేఎంఎం విజయం సాధించింది..





## సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ సూపర్ 300.. సింధు, లక్ష్యసేన్, గాయత్రీ - ట్రీసాకు టైటిల్స్

లఖ్నవూ: సయ్యద్ మోదీ అంతర్జాతీయ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో మహిళల డబుల్స్లో గాయత్రి గోపీచంద్- ట్రీసా జాలీ జోడీ అదరగొట్టింది. ఫైనల్లో 21-18, 21-11 తేడాతో బావో లి జింగ్, లీ కియాన్ (చైనా) ద్వయంపై వరుస గేమ్ల విజయం సాధించి టైటిల్ను కైవసం చేసుకుంది. గాయత్రి-ట్రీసా జోడీకిది తొలి సూపర్ 300 టైటిల్ కావడం విశేషం. ఈ టోర్నీలో టైటిల్ను గెలిచిన తొలి భారత మహిళల డబుల్స్ జోడీగా రికార్డు సృష్టించింది. ఈ జోడీ 2022 ఎడిషన్లో రన్నరప్గా నిలిచింది.

సింగిల్స్ టైటిల్స్ మనవే..

మహిళల సింగిల్స్ పీవీ సింధు ఘన విజయం సాధించింది. చైనాకు చెందిన వు లు యుపై 21-14, 21-16తో గెలుపొందింది. 2017, 2022 తర్వాత సింధు మూడోసారి ఈ టైటిల్ గెలుపొందడం విశేషం. మరోవైపు పురుషుల సింగిల్స్లో లక్ష్యసేన్ కూడా ఫైనల్లో గెలుపొందాడు. సింగపూర్కు చెందిన జియా హెంగ్ జేసన్ తేపై 21-6, 21-7తో విజయం సాధించాడు.

**మిక్స్ డబుల్స్, పురుషుల డబుల్స్లో నిరాశ :** మిక్స్ డబుల్స్, పురుషుల డబుల్స్లో మాత్రం భారత్కు నిరాశే మిగిలింది. మిక్స్ డబుల్స్ ఫైనల్లో అయిదో సీడ్ తనీషా- ధ్రువ్ 21-18, 14-21, 8-21తో డెచాపోల్, డెచాపోల్ (థాయ్లాండ్) చేతిలో పరాజయం పాలయ్యారు. పురుషుల డబుల్స్ ఫైనల్లో పృథ్వీ- ప్రతీక్ జోడీ పోరాడింది. 71 నిమిషాలపాటు సాగిన టైటిల్ పోరులో 14-21, 21-19, 17-21తో హువాంగ్ డి, లియు యాంగ్ (చైనా) ద్వయం భారత జోడీపై విజయం సాధించింది.

# తెలుగోడి విధ్వంసం.. టీమిండియా ఘన విజయం!



ఆస్ట్రేలియాతో పింక్ బాల్ టెస్టు ముందు ప్రెసిడెంట్ ఎలెవన్తో జరిగిన సన్నాహక మ్యాచ్లో టీమిండియా విజయం సాధించింది. శుభ్మన్ గిల్(62 బంతుల్లో 7 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించగా.. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి(32 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్తో 42), వాషింగ్టన్ సుందర్(36 బంతుల్లో 5 ఫోర్లతో 42 నాటౌట్), యశస్వి జైస్వాల్(59 బంతుల్లో 9 ఫోర్లతో 45) విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగారు. దాంతో ఈ సన్నాహక మ్యాచ్లో భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.
రెండు రోజుల ఈ వామప్ మ్యాచ్లో తొలి రోజు వర్షంతో తుడిచిపెట్టుకుపోయిన విషయం తెలిసిందే. కాన్బెరాలో శనివారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో టాస్ వేయడానికి కూడా కుదరలేదు. దాంతో అంపైర్లు తొలి రోజును ఆటను రద్దు చేశారు. రెండో రోజు అయిన ఆదివారం వర్షం లేకపోవడంతో 50 ఓవర్ల చొప్పున మ్యాచ్ ఆడేందుకు ఇరు జట్లు అంగీకరించాయి.
ఈ మ్యాచ్లో టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన ప్రధాని ఎలెవన్ 43.2 ఓవర్లలో 240 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ సామ్ కోన్స్టాస్(97 బంతుల్లో 14 ఫోర్లు, సిక్స్తో 107) సెంచరీతో రాణించగా.. టేయిలెండర్ హన్నో జకోబ్స్(60 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 61) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు.
భారత బౌలర్లలో హర్షిత్ రాణాతో పాటు ఆకాశ్ దీప్(2/58) రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి ఒక్క వికెట్ దక్కలేదు. ఈ సన్నాహక మ్యాచ్లో టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ చేయలేదు.
అనంతరం భారత్ 46 ఓవర్లలో 5 వికెట్లకు 257 పరుగులు చేసి గెలుపొందింది. కేఎల్ రాహుల్(27), రవీంద్ర జడేజా(27) పర్వాలేదనిపించగా.. మిడిలార్డర్లో బ్యాటింగ్ చేసిన రోహిత్ శర్మ(3) తీవ్రంగా నిరాశపరిచాడు.
సర్ఫరాజ్ ఖాన్(1) కూడా వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోయాడు. ఈ సన్నాహక మ్యాచ్లో విరాట్ కోహ్లి, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్ బ్యాటింగ్ చేయలేదు.
ఐదు టెస్ట్ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా శుక్రవారం నుంచి అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో పింక్ బాల్ టెస్ట్ జరగనుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టో టీమిండియా 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి ఐదు టెస్ట సిరీస్లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది.

# ఐసీసీ చైర్మన్గా జై షా..!



● ప్రపంచ క్రికెట్ను శాసించబోతున్న జై షా ● అతి పిన్న వయస్కుడైన ఐసీసీ చైర్మన్ ● ఐసీసీ చైర్మెన్గా 5వ భారతీయుడు

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) ఛైర్మన్గా భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) మాజీ సెక్రటరీ జై షా బాధ్యతలు స్వీకరించారు. భారత్ నుంచి ఈ పదవి చేపట్టిన ఐదో వ్యక్తిగా జై షా నిలిచాడు. వచ్చే రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు.
ఐసీసీ ఛైర్మన్గా ఎన్నికైన అతిపిన్న వయస్కుడిగా జై షా ఇప్పటికే రికార్డ్ సాధించారు. ప్రస్తుతం జై షాకు 36 ఏళ్లు. చివరగా భారత్ నుంచి శశాంక్ మనోహర్ 2015-20 మధ్య ఐసీసీ ఛైర్మన్గా వ్యవహరించారు. 2019లో బీసీసీఐ సెక్రటరీగా నియమితులైన జై షా.. ఐసీసీ ఛైర్మన్గా బాధ్యతలు చేపట్టేవరకు ఈ పదవిలో కొనసాగారు.
ఇక ఐసీసీ ఛైర్మన్గా జై షా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. జై షా ఛైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన విషయాన్ని ఐసీసీ ప్రకటించింది. ఈ పదవిని చేపట్టడం గర్వంగా భావిస్తున్నట్లు జై షా తెలిపారు. లాస్ ఏంజెలిస్ 2028 ఒలింపిక్ గేమ్స్లో క్రికెట్ను చేర్చడంపై ఫోకస్ పెడుతానని, మహిళల క్రికెట్ను మరింత అభివృద్ధి చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తానని జై షా తెలిపారు.
ఐసీసీ ఛైర్మన్గా జై షా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బీసీసీఐకి తిరుగుండదు. ఇప్పటికే క్రికెట్ పెద్దన్న చలామణి అవుతున్న బీసీసీఐకి మరింత పవర్ దక్కనుంది. ఇప్పటికే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలో తమ వాదనను గెలింపించుకున్న భారత్.. భవిష్యత్తులో ప్రపంచ క్రికెట్ను ఒంటి చేత్తో ఏలనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని హైబ్రిడ్ మోడల్లో నిర్వహించేందుకు ససేమిరా అన్న పీసీబీ.. చివరకు అంగీకరించింది. కానీ ఓ షరతు పెట్టింది.
భవిష్యత్తులో భారత్లో జరిగే టోర్నీల కోసం తాము కూడా ఆ దేశంలో పర్యటించమని, తమ మ్యాచ్లను తటస్థ వేదికగా నిర్వహించాలని కోరింది. అయితే ఈ ప్రతిపాదనకు ఐసీసీ అంగీకరించే అవకాశం లేదు. పాకిస్థాన్ లేకుండా టోర్నీ నిర్వహించేందుకు ఐసీసీ ముందడుగు వేయవచ్చు. కానీ భారత్ లేకుండా ఆ సాహసం చేయలేదు.

# దోనీ కోసమే చెన్నైకి ఆడాలనుకున్నా..



మహేంద్ర సింగ్ ధోనీ కోసమే చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వెళ్లాలనుకున్నానని టీమిండియా స్టార్ పేసర్ దీపక్ చాహర్ తెలిపాడు. తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ ఎంపికైనప్పుడు తనకు ధోనీ అండగా నిలిచాడని, అందుకే ఆ జట్టులోకి వెళ్లాలనుకున్నాని చెప్పాడు.
ఐపీఎల్ 2025 మెగా వేలంలో దీపక్ చాహర్ను ముంబై ఇండియన్స్ రూ. 9.25 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. దీపక్ చాహర్ కోసం రూ. 9 కోట్ల వరకు బిడ్ వేసిన సీఎస్కే ఆ తర్వాత వెనకడుగు వేసింది. 6 ఏళ్ల పాటు చెన్నై సూపర్ కింగ్స్కు ఆడిన దీపక్ చాహర్.. మొత్తం 76 మ్యాచ్లో 76 వికెట్లు పడగొట్టాడు.

అందుకే సీఎస్కే తీసుకోలేదు..

ముఖ్యంగా పవర్ ప్లేలో నిలకడగా వికెట్లు తీస్తూ ఆ జట్టుకు శుభారంభాలు అందించాడు. ఈ క్రమంలోనే దీపక్ చాహర్ను తిరిగి కొనుగోలు చేసేందుకు చెన్నై ప్రయత్నించింది. తాజాగా ఈ వ్యవహారంపై ఓ యూట్యూబ్ చానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన దీపక్ చాహర్.. సీఎస్కే తనను కొనుగోలు చేయకపోవడానికి గల కారణాన్ని వెల్లడించాడు.
మెగా వేలంలో రెండో రోజు తన పేరు రావడం, అప్పటికే చెన్నై పర్స్ వాల్యూ తగ్గడంతోనే కొనుగోలు చేయలేకపోయిందన్నాడు. చెన్నైని వీడటం బాధగా ఉందని చెప్పాడు.

ధోనీ భాయ్ కోసం..

'చెన్నైకి ఎంపికైన ఆరంభంలో మహీ భాయ్ అండగా నిలిచాడు. అందుకే ఆ జట్టుకు ఆడాలనుకున్నా. కానీ మెగా వేలంలో నా పేరు రెండో రోజు వచ్చింది. దాంతో సీఎస్కే నన్ను కొనుగోలు చేయడం కష్టమని భావించా. అయినా ఆ జట్టు నా కోసం ప్రయత్నించింది. రూ. 13 కోట్ల పర్స్ వాల్యూలో రూ. 9 కోట్ల వరకు బిడ్ వేసింది. 2025: చరిత్ర సృష్టించిన జితేశ్ శర్మ.. పంత్, శ్రేయస్కు సాధ్యం కాని రికార్డ్! 2025: చరిత్ర సృష్టించిన జితేశ్ శర్మ.. పంత్, శ్రేయస్కు సాధ్యం కాని రికార్డ్! గతేడాది నా పేరు ముందు రోజే రావడంతో సీఎస్కే సునాయసంగా కొనుగోలు చేయగలిగింది.'అని దీపక్ చాహర్ చెప్పుకొచ్చాడు. రూ. 2 కోట్ల కనీస ధరతో ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి వచ్చిన దీపక్ చాహర్ కోసం ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ తీవ్రంగా పోటీ పడ్డాయి. పంజాబ్ కింగ్స్ రూ. 7.5 కోట్ల వరకు బిడ్ వేసి వెనక్కి తగ్గగా.. చెన్నై 9 కోట్ల వరకు రేసులో నిలిచింది. చివరకు ముంబై ఇండియన్స్ అతన్ని రూ. 9.25 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ 2022 మెగా వేలంలో సీఎస్కే.. దీపక్ చాహర్ను రూ. 14 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయగా.. అతను సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అయినా తదుపరి సీజన్లో అతనిపై సీఎస్కే నమ్మకం ఉంచి కొనసాగించింది.




# చరిత్ర సృష్టించిన బుడ్డోడు..

## 21 ఏళ్ల రికార్డ్ బద్దలు!

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. అండర్ 19 ఆసియాకప్లో భాగంగా పాకిస్థాన్తో శనివారం జరిగిన మ్యాచ్లో బరిలోకి దిగిన ఈ 13 ఏళ్ల బుడ్డోడు.. 21 ఏళ్ల రికార్డును అందుకోవడంతో పాటు పలు ఘనతలను తన పేరిట లిఖించుకున్నాడు. భారత్ అండర్ 19 జట్టుకు ఆడిన అతి పిన్నవయస్కుడిగా సూర్యవంశీ చరిత్రకెక్కాడు. 13 ఏళ్ల 249 రోజుల వయసులో సూర్యవంశీ భారత అండర్ 19 జట్టుకు ప్రాతినిథ్యం వహించి.. వెటరన్ స్పిన్నర్ పియూష్ చావ్లా పేరిట ఉన్న రికార్డ్ను అధిగమించాడు.
**21 ఏళ్ల రికార్డ్ :** పియూష్ చావ్లా 14 ఏళ్ల 311 రోజుల వయసులో భారత్ అండర్ 19 జట్టు ప్రాతినిథ్యం వహించాడు. 2003లో పియూష్ చావ్లా ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో కుమార్ కుశాగ్ర మూడో స్థానంలో ఉన్నాడు. ఈ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ 15 ఏళ్ల 30 రోజుల వయసులో భారత అండర్ 19 జట్టుకు ఆడాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో కుమార్ కుశాగ్రను గుజరాత్ టైటాన్స్ కొనుగోలు చేసింది.
**ఐపీఎల్ చరిత్రలోనే.. :** ఇప్పటికే భారత అండర్ 19 జట్టు తరఫున ఆస్ట్రేలియాతో యూత్ టెస్ట్ మ్యాచ్ ఆడిన వైభవ్ సూర్యవంశీ.. ఈ ఫీట్ సాధించిన యంగెస్ట్ ప్లేయర్గా నిలిచాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో సూర్యవంశీని రాజస్థాన్ రాయల్స్ రూ. 1.10 కోట్లకు తీసుకున్న విషయం తెలిసిందే.దాంతో ఐపీఎల్ చరిత్రలోనే మెగా వేలంలో అమ్ముడైన అతిపిన్నవయస్కుడిగా ఈ జూనియర్ సూరీడు నిలిచాడు.
**నిరాశపర్చిన సూరీడు.. :** పాకిస్థాన్తో శనివారం జరిగిన మ్యాచ్లో వైభవ్ సూర్యవంశీ తీవ్రంగా నిరాశపరిచాడు. తన వన్డే అరంగేట్రాన్ని ఘనంగా చాటుకోలేకపోయాడు.ఐపీఎల్ 2025 మెగా వేలం తెచ్చిన ఒత్తిడో లేక దాయదీ పాకిస్థాన్ మ్యాచ్ అనో.. తెలియదు కానీ.. 9 బంతుల్లో ఒక్క పరుగు మాత్రమే చేసి వెనుదిరిగాడు. దాంతో ఈ మ్యాచ్లో భారత్ 43 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది.
**భారత్ ఓటమి.. :** ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ అండర్19 టీమ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 281 పరుగులు చేసింది. షెహ్జెబ్ ఖాన్(147 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సలతో 159) సెంచరీతో చెలరేగగా.. ఉస్మాన్ ఖాన్(94 బంతుల్లో 6 ఫోర్లతో 60) హాఫ్ సెంచరీతో రాణించాడు.భారత అండర్ 19 బౌలర్లలో సమర్థ్ నాగ్రాజ్(3/45) మూడు వికెట్లు తీయగా.. ఆయుష్ మాత్రే(2/30) రెండు వికెట్లు పడగొట్టాడు.
అనంతరం భారత అండర్ 19 జట్టు 47.1 ఓవర్లలో 238 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయం చవిచూసింది. భారత బ్యాటర్లలో నిఖిల్ కుమార్(77 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సలతో 67) ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. పాక్ బౌలర్లలో అలీ రాజా(3/36), అబ్దుల్ సుబాన్(2/46), ఫహమ్ ఉల్ హక్(2/41) రెండేసి వికెట్లతో భారత్ పతనాన్ని శాసించారు. భారత్ తమ తదుపరి మ్యాచ్ను జపాన్తో సోమవారం ఆడనుంది.

## బుమ్రా వేలంలోకి వస్తే రూ. 520 కోట్లు కూడా సరిపోవు



టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాపై మాజీ క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా ప్రశంసల జల్లు కురిపించాడు. ఒకవేళ బుమ్రా ఐపీఎల్ మెగావేలంలోకి వస్తే రూ.520 కోట్ల పర్స్ వాల్యూ కూడా సరిపోదన్నాడు. బుమ్రా కోసం ఖర్చు చేసేందుకు ఫ్రాంచైజీలు వెనుకాడయని తెలిపాడు.
ఇక జస్ప్రీత్ బుమ్రాను ముంబై ఇండియన్స్ రూ. 18 కోట్లకు రిటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. మూడు ఫార్మాట్లలో టీమిండియాకు కీలక బౌలర్గా మారిన బుమ్రా.. తాజాగా సారథిగా కూడా సత్తా చాటాడు. రోహిత్ శర్మ గైర్హాజరీలో ఆస్ట్రేలియా గడ్డపై టీమిండియాకు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు.
ఐదు టెస్ట బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టో బుమ్రా.. భారత జట్టును నడిపించాడు. అసాధారణమైన బౌలింగ్.. అద్భుత కెప్టెన్సీతో భారత జట్టుకు 295 పరుగుల భారీ విజయాన్నందించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఆసీస్ గడ్డపై టీమిండియాకు ఇదే అతిపెద్ద విజయం. ఈ క్రమంలోనే బుమ్రాపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది.
తాజాగా అధికారిక బ్రాడ్కాస్టర్తో మాట్లాడిన ఆశిష్ నెహ్రా.. బుమ్రా గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఓ బౌలర్గా బుమ్రా తన సత్తా ఏంటో లెక్కలేనన్ని సార్లు నిరూపించుకున్నాడు. రోహిత్ శర్మ గైర్హాజరీలో.. ఆసీస్ పర్యటన తొలి మ్యాచ్లో టీమిండియా సారథిగా బాధ్యతలు తీసుకున్న బుమ్రా ఎలాంటి ఒత్తిడి లేకుండా అద్భుతంగా బౌలింగ్ చేశాడు.
అటు కెప్టెన్గా.. ఇటు బౌలర్గా ఒత్తిడిని అద్భుతంగా హ్యాండిల్ చేశాడు. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో వైట్వాష్కు గురైన తర్వాత టీమిండియాను బుమ్రా అద్భుతంగా నడిపించాడు. బుమ్రాను ఎవరూ ఓడించలేరు. బుమ్రా గనుక ఐపీఎల్ వేలంలోకి వస్తే ఐపీఎల్ జట్లకు రూ. 520 కోట్ల పర్స్ మనీ కూడా సరిపోయేది కాదు. ఆల్టైమ్ రికార్డ్స్ అన్నీ బద్దలయ్యేవి. 'అని ఆశిష్ నెహ్రా చెప్పుకొచ్చాడు.

## చెలరేగిన హర్షిత్.. 6 బంతుల్లో 4 వికెట్లు



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నేపథ్యంలో మొదటి మ్యాచ్ లో టీమిండియా ఆస్ట్రేలియాపై భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక తర్వాత మ్యాచ్ డిసెంబర్ 6 నుంచి అడిలైడులో మొదలు కాబోతుంది. ఈ టెస్ట్ మ్యాచ్ డే అండ్ నైట్ మ్యాచ్ పింక్ బాల్ తో జరగబోతోంది. అయితే, మొదటి టెస్ట్ కు రెండు టెస్టుకు మధ్యలో సమయం ఎక్కువగా ఉండడంతో టీమిండియా కాన్బెర్రాలోని మనుకా ఓవల్లో పింక్ బాల్తో ప్రైమ్ మినిస్టర్ 1 టీంతో రెండు రోజుల వామప్ మ్యాచ్ ఆడుతోంది. అయితే ఈ మ్యాచ్ లో భాగంగా మొదటి రోజు వర్షం కారణంగా ఒక్క బాల్ పడకుండానే ముగిసిపోయింది. ఇక నేడు రెండో రోజు ఆటలో భాగంగా రెండు జట్లు బ్యాటింగ్ చేయాలని నిర్ణయించారు. దీంతో బ్యాటింగ్ మొదలుపెట్టిన ప్రైమ్ మినిస్టర్ జట్టు మొదట తన ప్రతాపాన్ని చూపించడానికి ప్రయత్నం చేసింది. అయితే హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ మొదట్లోనే వికెట్ తీసి ఆస్ట్రేలియా జట్టు స్పీడును తగ్గించాడు.
ఇకపోతే ఈ మ్యాచ్లో యువర్ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రానా తన బౌలింగ్ ప్రతాపాన్ని చూపించాడు. ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ముందుగా బౌలింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్ చేయడానికి వచ్చిన ప్రైమ్ మినిస్టర్ 1 జట్టుకు 22 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత మూడో వికెట్ కోసం టీమిండియా బౌలర్లు చాలాసేపు కష్టపడ్డారు. ఈ నేపథ్యంలో బౌలింగ్ అటాక్ లోకి వచ్చిన యువ బౌలర్ హర్షిత్ రాణా సంచనలాన్ని సృష్టించాడు. అతడు వేసిన వరుస ఓవర్లలో కేవలం ఆరు బంతులతో నాలుగు వికెట్లు తీసి టీమిండియాకు పునరాగామాన్ని అందించాడు.

## చరిత్ర సృష్టించిన జో రూట్..

### సచిన్ ఆల్టైమ్ రికార్డ్ బద్దలు!



ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే నాలుగో ఇన్నింగ్స్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గా చరిత్రకెక్కాడు. న్యూజిలాండ్తో మూడు టెస్ట సిరీస్లో భాగంగా క్రిస్టచర్చ్ వేదికగా జరిగిన తొలి టెస్టో జోరూట్ ఈ ఫీట్ సాధించాడు.ఈ మ్యాచ్ నాలుగో ఇన్నింగ్స్లో జోరూట్ 15 బంతుల్లో 23 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇందులో 3 ఫోర్లు, ఒక సిక్స్ ఉండటం గమనార్హం. ఈ ఇన్నింగ్స్లో జో రూట్.. క్రికెట్ గాడ్, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ రికార్డ్ను అధిగమించాడు. 2013లో అంతర్జాతీయ టెస్టకు వీడ్కోలు పలికిన సచిన్ మొత్తం 200 టెస్టో నాలుగో ఇన్నింగ్స్లో 1625 పరుగులు చేశాడు.
**ఆల్ టైమ్ రికార్డ్ బ్రేక్.. :** తాజాగా జోరూట్ 1630 పరుగులతో సచిన్ను అధిగమించాడు. జోరూట్ 149 టెస్టోనే ఈ ఫీట్ సాధించడం విశేషం. ఈ జాబితాలో అలిస్టర్ కుక్, గ్రేమ్ స్మిత్ 1611 పరుగులతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. శివనారయన్ చంద్రపాల్ 1580 పరుగులతో నాలుగో స్థానంలో ఉన్నాడు.గతడేదిగా సూపర్ ఫామ్లో ఉన్న జోరూట్.. సచిన్ పేరిట ఉన్న ఒక్కో ఆల్టైమ్ రికార్డ్ను అధిగమిస్తూ వస్తున్నాడు. అంతేకాకుండా టెస్టో అత్యధిక పరుగుల ఘనతపై కూడా జోరూట్ కన్నేసాడు. ఈ రికార్డ్ సచిన్ పేరిటే ఉంది. మాస్టర్ బ్లాస్టర్ 200 టెస్టో 15,921 పరుగులు చేశాడు. జోరూట్ ప్రస్తుతం 12,574 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. మరో 3-4 ఏళ్లలో సచిన్ రికార్డ్ను అధిగమించే అవకాశం ఉంది.

సూర్య cinema@suryaa.com
హైదరాబాద్
సోమవారం
2 డిసెంబర్ 2024



# సూర్య సినిమా

**టాలీవుడ్‌కు నవంబర్ నెల కలిసిరాదనే ఓ బ్యాడ్ సెటిమెంట్ ఇండస్ట్రీలో చాలా ఏళ్లుగా ఉంది. దసరా హాలిడేస్ లో సినిమాలు చూసేసినీ ఆడియన్స్.. ఆ వెంటనే సినీ వినోదం కోసం ఖర్చు పెట్టడానికి ఆలోచిస్తారని ఫిలిం మేకర్స్ భావిస్తుంటారు. అందుకే ఈ నెలలో పెద్ద సినిమాలు చాలా తక్కువగా రిలీజ్ అవుతుంటాయి. స్టార్ హీరోలంతా క్రిస్మస్, సంక్రాంతి స్లాట్స్ కోసం ప్రయత్నిస్తుంటారు కానీ.. నవంబరులో రావడానికి ఆసక్తి కనబరచరు. గత కొన్నేళ్లుగా ఈ నెలలో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన సినిమాలేవీ లేవు. 12 ఏళ్ళ క్రితం వచ్చిన 'ఢమరుకం' మూవీ ఇప్పటికీ నవంబరులో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా రికార్డుల్లో ఉందంటేనే అర్థం చేసుకోవచ్చు.**

# పేరుకే 24 సినిమాలు.. హిట్టేలేదు?











ఈ ఏడాది కూడా తెలుగు చిత్ర పరిశ్రమకు నవంబర్ అచ్చిరాలేదనే చెప్పాలి. దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ నెలాఖరున రిలీజై బ్లాక్ బస్టర్ విజయాలు సాధించిన 'లక్కీ భాస్కర్', 'క', 'అమరన్' చిత్రాలు.. నవంబర్ మొదటి వారంలోనూ బాక్సాఫీస్ దగ్గర హవా కొనసాగించాయి. నవంబర్ 7, 8 తేదీలలో ఏకంగా 11 సినిమాలు థియేటర్లలోకి వచ్చాయి. వాటిల్లో నిఖిల్ సిద్దార్థ నటించిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' మూవీ కూడా ఉంది. పెద్దగా ప్రచారం లేకుండా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా.. మొదటి రోజే నెగెటివ్ టాక్ తెచ్చుకుంది. దీనికి తగ్గట్టుగానే పూర్ ఓపెనింగ్స్ సాధించింది. మంచు లక్ష్మి 'ఆదిపర్వం', హెబ్బా పటేల్ 'ధూం ధాం' సినిమాలు కూడా ఈ వీక్ లోనే వచ్చాయి. పరాజయం పాలయ్యాయి. ఇక 'జితేందర్ రెడ్డి', 'బ్లడీ బెగ్గర్', 'జాతర', 'ఈసారైనా?!', 'రహస్యం ఇదం జగత్' 'జెవెల్ థీఫ్', 'వంచన' 'ది షార్ట్ కట్' వంటి తెలుగు, డబ్బింగ్ చిత్రాలను జనాలు పెద్దగా పట్టించుకోలేదు. నవంబర్ 14న 'మట్కా', 'కంగువ' లాంటి పాన్ ఇండియా సినిమాలు రిలీజయ్యాయి. డైరెక్టర్ కరుణ కుమార్ తో కలిసి మెగా హీరో వరుణ్ తేజ్ ఈసారి తప్పకుండా హిట్టు కొడతాడని అందరూ భావించారు. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేసారు. కానీ ఇది మినిమమ్ ఓపెనింగ్స్ కూడా రాబట్టలేక, వరుణ్ కెరీర్ లోనే భారీ డిజాస్టర్ గా మారింది. మరోవైపు భారీ అంచనాలతో విడుదలైన 'కంగువ' మూవీ ఘోర పరాజయం చవిచూసింది. సూర్య హీరోగా శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పీరియాడిక్ ఫాంటసీ సినిమాకి తొలి రోజే మిక్స్ టాక్ వచ్చింది. రెండో రోజు నుంచి పికప్ అవుతుందని అనుకున్నారు కానీ, బాక్సాఫీస్ వద్ద డిజప్పాయింట్ చేసింది. తమిళ చిత్ర పరిశ్రమ కల అయిన 1000 కోట్ల క్లబ్ కలగానే మిగిలిపోయింది. ఇదే వారంలో తెలుగులోకి వచ్చిన 'గ్లాడియేటర్ 2' గురించి ఎవరూ మాట్లాడుకోలేదు. నవంబర్ 22న 'మెకానిక్ రాకీ', 'దేవకీ నందన వాసుదేవ', 'జీబ్రా' 'కేసీఆర్' లాంటి సినిమాలు విడుదలయ్యాయి. విశ్వక్ సేన్ నటించిన 'మెకానిక్ రాకీ' మూవీపై ఆడియన్స్ లో ఆసక్తి కలిగింది.








సెకండాఫ్ బాగున్నప్పటికీ, ఫస్టాఫ్ రొటీన్ గా ఉందనే కామెంట్స్ వచ్చాయి. దీంతో విశ్వక్ గత చిత్రాల కంటే చాలా తక్కువ ఓపెనింగ్స్ తెచ్చుకుంది. ప్రశాంత్ వర్మ కథతో, మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా హీరోగా నటించిన 'దేవకీ నందన వాసుదేవ' ప్రేక్షకులను నిరాశ పరిచింది. వీటితో పాటుగా రిలీజైన సత్యదేవ్ 'జీబ్రా' ఉన్నంతలో నిలబడగలిగింది. ఫస్ట్ డే మిక్స్ టాక్ వచ్చినప్పటికీ, రోజు రోజుకూ కలెక్షన్స్ పెంచుకుంటూ ముందుకుసాగుతోంది. ఈ మూవీ మొదటి రోజు కంటే 8వ రోజు ఎక్కువ వసూళ్లు సాధించడం విశేషం. రాకింగ్ రాకేష్ నటించిన 'కేసీఆర్ – కేశవ చంద్ర రమావత్' సినిమా ఓ వర్గం ప్రేక్షకులను అలరించింది. నవంబర్ చివరి వారంలో 'రోటి కపడా రొమాన్స్' అనే చిన్న సినిమా వచ్చింది. దీనికి మంచి టాక్ వచ్చింది. అయితే అప్పటికే 'పుష్ప 2' హడావిడి మొదలవడంతో ఈ మూవీ టాక్ జనాల్లోకి వెళ్ళలేదు. ఇదే నెలలో 'సినిమా పిచ్చోడు' 'కాలమా ఈ కన్నీలెందుకే' 'కనకమహాలక్ష్మి' 'మందిరా', 'తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతి' లాంటి చిన్నా చితకా చిత్రాలు వచ్చాయి కానీ.. అవి వచ్చాయనే సంగతి తెలియకుండానే వెళ్లిపోయాయి. ఇలా ఓవరాల్ గా 24 సినిమాలు రిలీజైనా, ఒక్క పెద్ద హిట్ కూడా లేకుండానే నవంబర్ బాక్సాఫీస్ ముగిసిపోయింది. అక్టోబర్ చివర్లో వచ్చిన సినిమాలకు.. సత్యదేవ్ కు మాత్రమే ఈ నెల కాస్త కలిసొచ్చిందని అనుకోవాలి. మరి డిసెంబర్ నెల టాలీవుడ్ కు ఎలా ఉంటుందో చూడాలి.

# 'శ్రీ సీతా రామజననం'కు 80 వసంతాలు

నటసామ్రాట్, లెజెండరీ అక్కినేని నాగేశ్వరరావు కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం శ్రీ సీతా రామజననం 80 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ చిత్రంతో అత్యంత పిన్న వయస్కుడైన తొలి కథానాయకుడిగా చరిత్ర సృష్టించారు ఎయన్నార్. తొలి చిత్రంతోనే కథానాయకునిగా శ్రీ రాముని పాత్ర ధరించిన ఏకైక నటుడిగా ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని పొందారు. ఘంటసాల బలరామయ్య దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పద్యాలని ఎయన్నార్ సొంతగా పాడారు. 80 ఏళ్ల క్రితం శ్రీ సీతారామజననం చిత్రంతో కథానాయకుడిగా వెండితెరపై ప్రారంభమైన అక్కినేనినాగేశ్వరరావు ప్రయాణం కోట్లాదిమంది హృదయాలను హత్తుకుంటూ, స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.




# ఘంటసాల బయోపిక్ చూడటం తెలుగు ప్రజల కర్తవ్యం





అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవితం మీద తెరకెక్కిన బయోపిక్ 'ఘంటసాల ది గ్రేట్'. కృష్ణ చైతన్య టైటిల్ పాత్ర పోషించారు. ఈ సినిమాలో ఘంటసాల భార్య సావిత్రి పాత్రలో కృష్ణ చైతన్య భార్య మృదుల నటించారు. సిహెచ్ రామారావు దర్శకత్వంలో సిహెచ్ శ్రీమతి ఫణి నిర్మించారు. ఫిబ్రవరి 14న ఈ సినిమాను విడుదల చేయనున్నారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రిలీజ్ డేట్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణమూర్తి, నిర్మాత అశోక్ కుమార్, సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్, నటులు అశోక్ కుమార్, సుబ్బరాయ శర్మ, నటి జయవాణి, నిర్మాత దామోదర ప్రసాద్, దర్శకులు కర్రి బాలాజీ తదితరులు హాజరయ్యారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. నేను సినిమా కార్యక్రమాలకు వెళ్లను. అప్పుడప్పుడూ సినిమాలు చూస్తాను, ముఖ్యంగా పాత సినిమాలు చూస్తాను. ఇప్పుడు కొత్త సినిమాలకు చూసే పరిస్థితి లేదు కనుక ఎక్కువగా చూడను. ఘంటసాల జీవితం గురించి నవ తరానికి, యువ తరానికి, నేటి తరానికి తెలియచెప్పే కార్యక్రమం కనుక వచ్చాను. ఘంటసాల వారి సమగ్ర జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకుని సినిమా తీశామని, అన్ని విషయాలు స్పృశించామని చెప్పడంతో వచ్చాను. ఈతరం ఆయన జీవితం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

# మార్చి నుంచి వరుణ్ తేజ్ రెగ్యులర్ షూటింగ్

మెగాప్రిన్స్ వరుణ్ తేజ్, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ ఓ ఎక్సయిటింగ్ న్యూ ఎంటర్టైనర్ కోసం చేతులు కలిపారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించనుంది. మేర్లపాక గాంధీ, యువి క్రియేషన్స్ తో వరుణ్ తేజ్ కి ఇది ఫస్ట్ వెంచర్. వరుణ్ తేజ్ గతంలో బ్లాక్ బస్టర్ 'కంచె' కోసం ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో జతకట్టారు. ఈ చిత్రం విమర్శకులు, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంది. యువి క్రియేషన్స్‌లో బ్లాక్ బస్టర్ 'ఎక్స్‌ప్రెస్ రాజా'ని అందించిన డైరెక్టర్ మేర్లపాక గాంధీ ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి ఒక యూనిక్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం మార్చి 2025లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. డైరెక్టర్ మేర్లపాక గాంధీ అద్భుతమైన స్క్రిప్ట్ ని రెడీ చేసిన ఈ ప్రాజెక్ట్ లో వరుణ్ తేజ్ ఫ్రెష్ అండ్ యూనిక్ క్యారెక్టర్ లో కనిపించనున్నారు.






# మృణాల్‌లో ఇన్ని షేడ్సా...?

సోషల్ మీడియాలో సెలబ్రిటీల యాక్టివిటీస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. పేరుకు పేరు..డబ్బుకు డబ్బు తెచ్చిపెడుతోన్న మాధ్యమం ఇది. ఇక్కడ రాణించాలంటే? కేవలం సినిమా హీరోయిన్ మాత్రమే అవ్వాల్సిన పనిలేదు. లక్షల మంది ఫాలోవర్లు ఉంటే చాలు సెలబ్రిటీ హోదా దక్కినట్లే. ఇక నిజమైన సెలబ్రిటీల సంగతి వేరేలా ఉంటుందనుకోండి. తాజాగా మృణాల్ ఠాకూర్ అలియాస్ సీతమ్మ తనలో కొత్త యాంగిల్ ని ఒక్కొక్కటిగా బయటకు తీస్తుంది. ఇదిగో ఇక్కడిలా ముఖంపై రకరకాల ఎక్స్ ప్రెషన్ తో ఓ షో రిలీజ్ చేసింది. ఇందులో మృణాల్ ఒకరకంగా కాదు..రకరకాల ఎక్స్ ప్రెషన్ తో అదరగొట్టింది. చెవులకు హెడ్ ఫోన్స్ పెట్టుకుని అక్కడ సిచ్వేషన్ కి తగ్గట్టు అమ్మడు ముఖంలో హావభావాలు మారుస్తుంది. సంతోషం, దుఃఖం, విచారం. సందిగ్ధత ఇలా సన్నివేశానికి తగ్గట్టు ఎక్స్ ప్రెషన్స్ ఇచ్చింది. దానికి సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అభిమానులు తమదైన శైలిలో పోస్టులు పెడుతున్నారు. ఇక సీతమ్మ కెరీర్ ఇప్పుడు జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్, బాలీవుడ్ లో వరుసగా అవకాశాలు అందుకుంటుంది. ఇంకా చెప్పాలంటే టాలీవుడ్ ని మించి బాలీవుడ్ లో రెట్టించిన పారితోషికంతో అవకాశాలు ఒడిసి పట్టుకుంటుంది. ఇప్పటికే 'పూజా మేరీజాన్' షూటింగ్ పూర్తి చేసింది. అలాగే 'హైజవానీ హై తో ఇష్క్ హోనా హై' అనే మరో సినిమా షూటింగ్ లో పాల్గొంటుంది. ఈ సినిమాలతో పాటు కళాత్మక చిత్రాల దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ నిర్మిస్తున్న చిత్రంలోనే మృణాల్ అవకాశం అందుకుంది. ఇందులో సిద్ధాంత్ చతుర్వేది హీరోగా నటిస్తున్నారు. రవి ఉద్యవార్ తెరకెక్కిస్తున్నాడు. ఇదొక రొమాంటిక్ ఎంటర్ టైనర్. 'ఆషీకీ -2' తరహాలో ఉంటుందని ప్రచారం జరుగుతోంది. మ్యూజికల్ లవ్ స్టోరీగా హైలైట్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమాకి 'తుమ్ హీ హో 'అనే టైటిల్ ఖరారు చేసారు.

# 'ఇష్క్' రీ రిలీజ్



టాలీవుడ్ హీరో నితిన్ కథానాయకుడిగా, విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో రూపొందిన రొమాంటిక్ బ్లాక్ బస్టర్ 'ఇష్క్'. 2012లో ఫిబ్రవరి 14న విడుదలైన ఈ రొమాంటిక్ మూవీని తెలుగు ప్రేక్షకులు బ్లాక్ బస్టర్ చేశారు. సున్నితమైన ప్రేమకథను తెరకెక్కించిన తీరుని ఇప్పటికీ ఆడియెన్స్ మరచిపోనంత ఆదరణను దక్కించుకుంది. అలాగే రాహుల్ పాత్రలో నటించిన నితిన్, ప్రియ పాత్రలో నటించిన నిత్యా మీనన్ మధ్య కెమిస్ట్రీ సినిమా సక్సెస్‌లో తన వంతు పాత్రను పోషించింది. ఇప్పుడీ రొమాంటిక్ బ్లాక్ బస్టర్ ఇష్క్‌ను నవంబర్ 30న ఏపీ, తెలంగాణ, బెంగుళూరుల్లో 65కి పైగా థియేటర్స్‌లో రీ రిలీజ్ చేయగా అన్నిచోట్ల హౌస్‌ఫుల్ కావటం.. అలాగే ఈ సినిమాతో పాటు చాలా కొత్త సినిమాలు విడుదలైనప్పటికీ ఈ సినిమాకు ఇలాంటి రెస్పాన్స్ రావటం విశేషం. సినిమాలోని చక్కటి కామెడీ, సునిశితమైన ప్రేమకథను, అనూప్ రూబెన్స్ సూపర్బ్ మ్యూజిక్‌ను ఎంజాయ్ చేయటానికి ఆడియెన్స్ థియేటర్స్‌కు క్యూ కట్టారు. హీరో నితిన్, దర్శకుడు విక్రమ్ కె.కుమార్, నిర్మాత సుధాకర్ రెడ్డి, మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ సుదర్శన్ 35 ఎం.ఎం థియేటర్‌కు వెళ్లి అక్కడ ఆడియెన్స్‌తో కలిసి సినిమాను చూసి ఎంజాయ్ చేయటమే కాకుండా మూవీలోని ఓ పాటకు ఆడియెన్స్‌తో కలిసి డాన్స్ కూడా చేశారు. ఇప్పుడు ఈ సినిమాను చూడటానికి ఆడియెన్స్ థియేటర్స్‌కు వస్తున్నారు. అందుకు కారణం ఈ రొమాంటిక్ బ్లాక్ బస్టర్‌ను మరోసారి బిగ్ స్క్రీన్‌పై చూసి ఆ క్షణాలను ఎంజాయ్ చేయాలనుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో రీ రిలీజ్ అయిన చిత్రాల్లో ఇదే బెస్ట్ రీ రిలీజ్.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**